RNI.No. APTEL/2014/57702 ESTD: 1999 www.voodayam.com



వుదయం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

గుంటూరు | 15-11-2026 ఆదివారం | సంపుటి : 13 | సంచిక : 237 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal Postal Regd. No. GTR/117/2025-27 Follow us on

- నియంతృత్వ శక్తులను ఎదుర్కొనేందుకు ఐక్య పోరాటం
- సంపన్నుల ప్రయోజనాలకే కాదు.. సామాన్యుల సంక్షేమానికీ పాలన

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రపంచవ్యాప్త పోరాటం అవసరం

హైదరాబాద్, నవంబర్ 14 (వుదయం)



ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా ఉద్యమించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వివిధ దేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి ఆశలు, ఆశయాలను అర్థం చేసుకుని వాటి సాధనకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన కోసం ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో రెండు రోజులపాటు నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 ముగింపు కార్యక్రమంలో 'ప్రపంచ న్యాయాన్ని అందించడం' అనే అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం ప్రపంచవ్యాప్తంగా ఒకే భావజాలం, ప్రజాస్వామ్య దృక్పథం కలిగిన నాయకులు, ప్రభావశీల వ్యక్తులను ఒక వేదికపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే శక్తులకు, దాన్ని నిర్వీర్యం చేయాలనే శక్తులకు మధ్య తీవ్ర పోరాటం కొనసాగుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ విలువలు, చట్టబద్ధ పాలనను పరిరక్షించాలని ప్రజాస్వామ్యవాదులు భావిస్తుంటే.. మరోవైపు రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీసి నియంతృత్వ పాలనను స్థాపించాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారని, అయితే నియంతృత్వ ధోరణులు కలిగిన శక్తులు తమకు అనుకూలమైన వర్గాలకే ఆ హక్కును పరిమితం చేయాలని చూస్తున్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని మనమంతా భావిస్తుంటే.. దానికి విరుద్ధంగా పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. పేదలు, మహిళలు, మైనారిటీలు, రైతులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించాలన్నది ప్రజాస్వామ్యవాదుల లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. కానీ, ప్రజల సంక్షేమం కంటే సంపన్న వర్గాలు, తమకు సన్నిహితంగా ఉండే ధనవంతుల ప్రయోజనాలకే కొన్ని శక్తులు ప్రాధాన్యమిస్తున్నాయని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన పాలనా వ్యవస్థలో అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కావాలని చూస్తున్నారని విమర్శించారు.

అభివృద్ధికి అందరం కలిసి పనిచేయాలి

న్యూఢిల్లీ, నవంబర్ 14 (ఎఎంస్) :



బెంగళూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సొంత స్మార్ట్ కార్డుతో మెట్రో టికెట్ కొనుగోలు చేయడమే కాకుండా, తనకు కూడా టికెట్ తీసిచ్చారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సరదాగా వెల్లడించారు. కొత్తగా ప్రారంభించిన గులాబీ మార్గం మెట్రోలో ప్రధానితో కలిసి ప్రయాణించిన సమయంలో తన వద్ద డబ్బులు లేవని, టికెట్ కొనివ్వాలని అడిగానని తెలిపారు. దీంతో మోదీ తన కార్డును ఉపయోగించి ఇద్దరికీ టికెట్లు తీసుకున్నారని చెప్పారు.

నవంబర్ 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బెంగళూరు మెట్రో గులాబీ మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ, భాజపా ఎంపీ తేజస్వి సూర్యతో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రధాని వ్యవహరించిన తీరుపై శివకుమార్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

అభివృద్ధికి రాజకీయాలు అడ్డుకావొద్దు దేశ ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని శివకుమార్ అన్నారు. రాజకీయ విభేదాలు అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, అభివృద్ధి విషయంలో మాత్రం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధికి, రాజకీయాలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండాలని తెలిపారు. ప్రధానమంత్రి కూడా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కర్ణాటక గణనీయమైన సహకారం అందిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశంలో అత్యధిక పన్నులు చెల్లించే రాష్ట్రాల్లో కర్ణాటక రెండో స్థానంలో ఉందని, వస్తు సేవల పన్ను ఆదాయంలోనూ రెండో స్థానంలో నిలుస్తోందని తెలిపారు.

గిరిబాబు మృతి... సినీ ప్రముఖుల కన్నీటి నివాళి

తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు: చిరంజీవి
విభిన్న పాత్రల్లో మెప్పించారు: పవన్‌కళ్యాణ్
ఆయన లేని లోటు పూడ్చలేనిది: బాలకృష్ణ
సన్నిహిత మిత్రుడిని కోల్పోయా: మోహన్‌బాబు



హైదరాబాద్, నవంబర్ 14 (వుదయం)

ప్రముఖ తెలుగు సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత గిరిబాబు మృతి పట్ల మెగాస్టార్ చిరంజీవి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, పద్మశ్రీ డా. మంచు మోహన్‌బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొంటూ, గిరిబాబుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ప్రముఖ నటుడు గిరిబాబు (80) శనివారం (నవంబర్ 14) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్తతో తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు ఆయన మరణం పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు.

చిరంజీవి సంతాపం



గిరిబాబు మృతి వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమంలో సంతాప సందేశాన్ని వెల్లడించారు. విలక్షణమైన నటన, ప్రత్యేకమైన శైలితో ఎన్నో విభిన్న చిత్రాల్లో నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా గిరిబాబు తెలుగు చిత్ర పరిశ్రమకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం పరిశ్రమకు తీరని లోటని అన్నారు. గిరిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విభిన్న పాత్రల్లో మెప్పించారు: పవన్‌కళ్యాణ్



సీనియర్ నటుడు గిరిబాబు మరణం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ప్రతినాయకుడిగా, కథానాయకుడిగా, సహాయ నటుడిగా విభిన్న పాత్రలను పోషించి ప్రేక్షకులను అలరించారని పేర్కొన్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా విజయవంతమైన చిత్రాలను రూపొందించారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. గిరిబాబు కుమారుడు, నటుడు రఘుబాబుతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆయన లేని లోటు పూడ్చలేనిది: బాలకృష్ణ



సీనియర్ నటుడు, దర్శక నిర్మాత గిరిబాబు మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని నందమూరి బాలకృష్ణ అన్నారు. తన సినీ ప్రస్థానం ప్రారంభంలోనే 'అన్నదమ్ముల అనుబంధం' చిత్రంలో గిరిబాబుతో కలిసి నటించిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. తన పలు చిత్రాల్లో గిరిబాబు ప్రాధాన్యమైన పాత్రలు పోషించారని తెలిపారు. ఆయన గొప్ప నటుడే కాకుండా మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. గిరిబాబు లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రఘుబాబు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సన్నిహిత మిత్రుడిని కోల్పోయా: మోహన్‌బాబు



గిరిబాబు మరణం పట్ల డైలాగ్ కింగ్, పద్మశ్రీ డా. మంచు మోహన్ బాబు తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. మద్రాసులో ఉన్న సమయంలో గిరిబాబు, తాను ఒకే గదిలో ఉండేవారమని, ఇద్దరి మధ్య ఎంతో సన్నిహిత అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్నారు. తనకంటే ముందుగానే గిరిబాబు నటుడిగా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించారని తెలిపారు. అనంతరం ఇద్దరూ ఒకరి చిత్రాల్లో మరొకరు నటిస్తూ సినీ ప్రయాణాన్ని కొనసాగించామని చెప్పారు.

గిరిబాబు గొప్ప మనసున్న వ్యక్తి అని, నటుడిగా ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించడంతో పాటు దర్శకుడిగా, నిర్మాతగా కూడా విజయాలు సాధించారని మోహన్‌బాబు కొనియాడారు. అలాంటి వ్యక్తి చిత్ర పరిశ్రమలో ఇక లేరనే విషయం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ''బాధతో నాకు మాటలు రావడం లేదు. గిరిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి మనశ్శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను'' అని తెలిపారు.రాష్ట్రంలో అవినీతికి అడ్డుకట్ట వేయగలిగేది భాజపా మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. తరచూ విదేశాలకు వెళ్లిపోయే నాయకత్వం దేశానికి అవసరం లేదని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పేదలు, రైతులు, యువత సంక్షేమమే భాజపా ప్రధాన ప్రాధాన్యమని తెలిపారు. తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పూర్తి మద్దతు అందించాలని అమిత్‌షా కోరారు.

మిగిలిన చిక్కులు అమెరికా వైపే ఉన్నాయి

న్యూఢిల్లీ: భారత్-అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశముందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందానికి సంబంధించి మెజారిటీ సమస్యలు ఇప్పటికే పరిష్కారమయ్యాయని, మిగిలిన కొద్దిపాటి అంశాలపై ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

తెలంగాణ నీటి హక్కులపై మోదీని నిలదీస్తారా?

హైదరాబాద్ నవంబర్ 14 (వుదయం)



తెలంగాణ నీటి ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలదీయగలరా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. దిల్లీ పర్యటనలో రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కులపై గట్టిగా మాట్లాడతారా.. లేక ప్రధాని ఎదుట తలవంచి తిరిగివస్తారా? అని నిలదీశారు. తెలంగాణకు దక్కాల్సిన 968 టీఎంసీల నీటి వాటాపై ప్రధాని నుంచి స్పష్టమైన హామీ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టును పక్కనపెట్టి పోలవరం ప్రాజెక్టును ప్రారంభిస్తే రాష్ట్ర ప్రజలు సహించబోరని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ నీటి హక్కుల సాధన కోసం భారత రాష్ట్ర సమితి మరో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ వివక్ష కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యవహరిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచే చేపట్టాలని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలకు భంగం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలను ఎలా ఆదుకుంటారు? ఎల్‌నినో ప్రభావంతో ఎండలు తీవ్రంగా ఉంటాయని, తాగునీటి కొరత ఏర్పడటంతో పాటు పశువులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని చెబుతున్న ప్రభుత్వం.. అలాంటి పరిస్థితుల్లో ప్రజలను ఎలా ఆదుకుంటుందో మాత్రం వెల్లడించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. కరువు మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు ఎలాంటి పరిహారం అందిస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో కరోనా మహమ్మారి సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారని గుర్తుచేశారు.


విద్యా వైభవానికి ప్రతీకగా శ్రీ బాబా విద్యానికేతన్ వార్షికోత్సవం.

తిరుపతి , నవంబర్13 (వుదయం ప్రతినిధి)



స్థానిక శ్రీ బాబా విద్యానికేతన్ పాఠశాల 33వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వారి మరో పాఠశాల అయిన ఐ ఫోకస్ స్కూల్ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్, ఏపీపీఎన్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు వి. సుబ్రహ్మణ్యం రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆకాంక్షించారు. పాఠశాల 33 సంవత్సరాలుగా విద్యారంగంలో కొనసాగిస్తున్న ప్రస్థానాన్ని ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ కళా రూపాలు, నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఫోకస్ పాఠశాల మరియు శ్రీ బాబా ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ రమేష్ బాబు, డైరెక్టర్ ఆర్. భువనేశ్వరి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక గ్రామసభలు.

సంక్షేమానికి పెద్దపీట

నవాబుపేట, నవంబర్ 14, వుదయం:
జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవాబుపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక బాలల గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బాలల ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, పాఠశాలల్లో హాజరు, సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలతో పాటు బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, బాలలపై వేధింపులు, హింస, మత్తు పదార్థాల వినియోగ నివారణపై అవగాహన కల్పించారు.
గ్రామీణ ప్రాంతాల్లో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని చర్చించారు. 18 ఏళ్లలోపు బాలబాలికలు గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలను వెల్లడించారు. బాలలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి హక్కులను కాపాడేందుకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించారు.

లోయల అకాడమీ గోల్డెన్ హోంకామెఇంగ్ డే : 2026



ఆల్వాల్ నవంబర్ 14 : వుదయం
ఆల్వాల్ : లోయోలా అకాడమీ గోల్డెన్ జూబ్లీ అలుమ్ని "గోల్డెన్ హోమ్కమింగ్" నేడు లొయోలా అకాడమీ అల్వాల్ వద్ద ఇండిగో హాల్ వద్ద నిర్వహిస్తారు. FR డాక్టర్ బుచి బాబు ప్రిన్సిపాల్, FR డాక్టర్ రెక్స్ ఆంగ్లే కరస్పాండెంట్, FR డాక్టర్ థామస్ సుపీరియర్, మారియా దాస్ అలుమ్ని అధ్యక్షుడు, చింతల మణికాయా రెడ్డి అలుమ్ని జనరల్ సెక్రెటరీ, శ్రీనివాస్ రెడ్డి అలుమ్ని వైస్ ప్రెసిడెంట్, గిల్బర్ట్ పూర్వ విద్యార్థులు సిరిషా, సుధేర్ రెడ్డి, రాజేశ్వరి, జనవరి చీఫ్ గెస్ట్ 198083 బ్యాచ్ యొక్క మిస్టర్ డి మురళీధర్ రెడ్డి మాజీ పూర్వ విద్యార్థులు 198083 బ్యాచ్, అతను అశోక ఇంజనీరింగ్ యొక్క డీన్ మహిళా 'స్కోలెజ్. దాదాపు 1500 పూర్వ విద్యార్థి సభ్యులు కళాశాలలో నిర్వహించిన వివిధ ఈవెంట్లలో పాల్గొన్నారు. ప్రార్థన పాటలు లైటింగ్ ఆఫ్ లాంప్స్ లైటింగ్ ఆఫ్ లైటింగ్ ఆఫ్ చీఫ్ గెస్ట్ ఫాదర్స్ థామస్, రెక్స్ అండ్ బుచి బాబు అలుమ్ని అధ్యక్షుడు దాస్ & అలుమ్ని జనరల్ సెక్రటరీ చింటల మనికి రెడ్డి. మానియా రెడ్డి ప్రసంగం భవిష్యత్తులో భవిష్యత్తులో విశ్వవిద్యాలయంగా ఉండటానికి వివిధ అంశాలలో బలోపేతం మరియు మెరుగుపరచడం గురించి మాట్లాడిన ప్రతి ఒక్కరికీ అభినందించారు. గత 50, సమాసరాలు లో సంస్థ యొక్క ప్రయాణాన్ని అతను తన కృతజ్ఞతకు ప్రశంసించాడు, గత ఫ్రమ్ బాల్యా నుండి ఫ్రూ బుచి బాబును ప్రదర్శించాడు.

కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ తో కుషాయిగూడలో

120 మీటర్ల UGD పనులు ప్రారంభం



కాప్రా (వుదయం ప్రతినిధి)
నవంబర్ 14 మేడ్చల్ జిల్లా చర్లపల్లి డివిజన్ లోకార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ నిధులతో కుషాయిగూడ డివిజన్ లోని రిషికా హాస్టల్ గల్లీలో 120 మీటర్ల UGD పనులను మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలో కాలనీ ప్రజలు చాలా కాలంగా డ్రైనేజీ సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి, దోమలు, దుర్వాసనతో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు బొంతు శ్రీదేవి యాదవ్ గారి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్ నుండి నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ
ఈ UGD పనులు పూర్తయితే ఆ గల్లీలో మురుగునీటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని, కుషాయిగూడ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, UGD పనులు ప్రారంభించినందుకు బొంతు శ్రీదేవి యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నెల రోజులైనా పూడ్చని గుంత..
ప్రజలకు తప్పని ఇబ్బందులు


జిన్నారం నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో తవ్విన గుంత నెల రోజులు గడుస్తున్నా పూడ్చకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని ట్యాంకుకు బోర్డు నుంచి పైపులైన్ ఏర్పాటు చేసేందుకు కౌన్సిలర్ ఆధ్వర్యంలో గుంత తవ్వించారని స్థానికులు తెలిపారు. అయితే పనులు ప్రారంభించి గుంతను అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులు గడిచినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత



కౌన్సిలర్, అధికారులు స్పందించి వెంటనే గుంతను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. లేనిపక్షంలో తామే సొంత ఖర్చులతో గుంతను పూడ్చుకుంటామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

సన్నబియ్యం ఉత్తదే.. అన్నం ముద్దయ్యే!

సంక్షేమ హాస్టళ్ల దుస్థితిపై సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నిప్పులు
విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడితే సహించబోమని హెచ్చరిక
గద్వాలఅ నవంబర్ 14 (వుదయం కరస్పాండెంట్)
పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో సమస్యల నిలయాలుగా మారాయని సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ధ్వజమెత్తారు. నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నా మన్న ప్రభుత్వ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయని, నాసిరకం బియ్యంతో వండిన భోజనం పెడుతూ విద్యార్థుల



ఆరోగ్యాలతో చెలగాటమాడు తున్నారని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం, బీసీ బాలుర వసతి గృహాలను నాయకులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. వంటశాల, భోజన నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
పర్యవేక్షణ శూన్యం.. అర్ధాకలితో విద్యార్థులు: ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు ఎలుకూరు రంగన్న మాట్లాడుతూ..నాసిరకం బియ్యంతో వండటం వల్ల అన్నం తినలేక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు నిర్వహణ లోపంతో ఆహారం భారీగా వృథా అవుతోందని విమర్శించారు. హాస్టళ్లలో కనీస వసతులైన స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రత లోపించడం వల్ల విద్యార్థులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు కనీస సౌకర్యాల కోసం ఇబ్బందులు పడటం దారుణమన్నారు.
ఉద్యమ కార్యాచరణ తప్పదు: హాస్టళ్లకు సరఫరా అవుతున్న బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతపై సంబంధిత అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన పౌష్టికాహారం ప్రతి విద్యార్థికి కడుపునిండా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే ఈ రెండు వసతి గృహాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించకపోతే.. విద్యార్థులను సమీకరించి సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, మల్లికార్జున్, పరమేష్, ఏఐవైఎఫ్ నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతే ప్రాధాన్యం

రైతుల ప్రయోజనాలు, రేషన్ పంపిణీ బలోపేతమే లక్ష్యం: పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా వై. నాగిరెడ్డి, ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్-చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, అలాగే తూనికలు కొలతల శాఖ (Legal Metrology) కంట్రోలర్‌గా శ్రీ వై. నాగిరెడ్డి, ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించారు.
హైదరాబాద్,
బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగడమే తన మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించడం, నిల్వ చేయడంపై దృష్టి పెడతామన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సరైన తూకం, పారదర్శకమైన రికార్డులు నిర్వహించడంతో పాటు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని స్పష్టం చేశారు.
పౌరసరఫరాల శాఖకు రైతులు, రేషన్ కార్డుదారులు, వినియోగదారుల పట్ల ఎంతో బాధ్యత ఉందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, సమయానికి సేవలు అందించడమే ఈ శాఖ ప్రధాన లక్ష్యాలని ఆయన పేర్కొన్నారు.
కస్టమ్ మిల్లింగ్ (మిల్లుల్లో ధాన్యం ఆడించడం) గురించి మాట్లాడుతూ.. రైస్ మిల్లులకు ఇచ్చిన ధాన్యం ప్రభుత్వ ఆస్తి అని, ప్రతి గింజకు లెక్క ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. మిల్లుల వారీగా ఉన్న బకాయిలపై సమీక్ష జరుపుతామన్నారు. నిజమైన సమస్యలు ఉంటే పరిశీలించి



పరిష్కరిస్తామని, అయితే ఉద్దేశపూర్వకంగా ధాన్యం పక్కదారి పట్టించినా, తప్పుడు లెక్కలు చూపినా, పదేపదే తప్పులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నడుచుకునే మిల్లర్లను ప్రోత్సహిస్తామన్నారు.
ప్రజా పంపిణీ వ్యవస్థను (రేషన్ సిస్టమ్) మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి వారికి దక్కాల్సిన రేషన్ గౌరవంగా అందాలన్నారు. రేషన్ కార్డుల్లో తప్పులు సరిదిద్దడం, కొత్త దరఖాస్తులను త్వరగా పరిష్కరించడం, నిత్యావసర సరుకులు పక్కదారి పట్టకుండా చూడటంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు.
సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో ఆర్థిక క్రమశిక్షణ, పనితీరు మెరుగుపడాలని కమిషనర్ నొక్కి చెప్పారు. కొనుగోళ్లు, నిల్వ, రవాణా, రేషన్ పంపిణీ అంతా పక్కాగా జరగాలన్నారు. ట్రాన్స్‌పోర్టర్లు, గోదాముల నిర్వాహకులు, రేషన్ డీలర్లు మరియు ఇతర సిబ్బంది తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాలని సూచించారు.
వినియోగదారుల హక్కుల గురించి మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు, లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని, బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ (LPG) పంపిణీలో కూడా ఎలాంటి అక్రమాలు జరగకుండా చూస్తామన్నారు.

తూనికలు కొలతల శాఖ ద్వారా వినియోగదారులకు వారు చెల్లించిన డబ్బుకు సరిపడా సరుకు అందేలా చూస్తామన్నారు. ముఖ్యంగా పెట్రోల్ బంకుల్లో, ప్యాకింగ్ చేసిన వస్తువుల విషయంలో కచ్చితమైన కొలతలు ఉండేలా చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో నిజాయితీగా వ్యాపారం చేసుకునే వారికి మద్దతుగా ఉంటామని తెలిపారు.అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాస్తవ పరిస్థితులను మాత్రమే రిపోర్ట్ చేయాలని సూచించారు. నిజాయితీగా పనిచేసే అధికారులకు తన పూర్తి మద్దతు ఉంటుందని, అయితే నిర్లక్ష్యంగా వ్యవహరించినా, తప్పుడు రిపోర్టులు ఇచ్చినా, కావాలని పనులు ఆలస్యం చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రస్తుతం ఎలాంటి ఆటంకాలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరగడం, మిల్లుల్లో ధాన్యం నిల్వల లెక్కలు తేల్చడం, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తామని ఆయన చెప్పారు.
ముగింపుగా.. పౌరసరఫరాల శాఖ నిబంధనల పట్ల కచ్చితత్వంతో ఉండటంతో పాటు రైతులు, రేషన్ కార్డుదారులు, వినియోగదారుల సమస్యల పట్ల సున్నితంగా వ్యవహరించాలని శ్రీ వై. నాగిరెడ్డి సూచించారు. నిజాయితీగా లెక్కలు నిర్వహించడం, పారదర్శకమైన వ్యవస్థ, సకాలంలో స్పందించడం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ శాఖ ముఖ్య ఉద్దేశాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ భూమి సూచిక బోర్డు మాయం..

ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను.. బోర్డును తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు
బాలానగర్, నవంబర్ 14, వుదయం
ప్రభుత్వ భూమి పరిరక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని 209 సర్వే నంబర్‌లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమికి సంబంధించిన సూచిక బోర్డు కనిపించకుండా పోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



వివరాల్లోకి వెళితే.. సర్వే నంబర్ 209లో ఎకరం ప్రభుత్వ భూమి ఉంది. గతంలో ఈ భూమిని కొందరు వ్యక్తులు ప్లాట్లుగా విభజించి విక్రయించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కొందరు అక్కడ ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూమిలో ఎలాంటి కట్టడాలు చేపట్టరాదని హెచ్చరిస్తూ ఇటీవల రెవెన్యూ అధికారులు అక్కడ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.అయితే, గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆ సూచిక బోర్డును తొలగించినట్లు సమాచారం. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి, సూచిక బోర్డును తిరిగి ఏర్పాటు చేయడంతో పాటు భూమి అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైవర్‌కు ఒక్కసారిగా ఫిట్స్.. అదుపుతప్పిన స్కూల్ బస్సు

18 మంది విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం.. ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసం
నర్సాపూర్‌లో ఘటన.. పాఠశాల యాజమాన్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం
నర్సాపూర్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో శనివారం ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. డ్రైవర్‌కు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 18 మంది విద్యార్థులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది.





స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ పట్టణంలోని శ్రీ వత్సల్ ప్రైవేట్ గురుకుల పాఠశాలకు చెందిన బస్సులో శనివారం పాఠశాల సమయం ముగిసిన అనంతరం విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు బయలుదేరారు. కొంతదూరం ప్రయాణించిన తర్వాత బస్సు డ్రైవర్ ప్రభాకర్‌కు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది.ఈ క్రమంలో ఓ ద్విచక్ర వాహనం బస్సు చక్రాల కింద పడటంతో బస్సు వేగం తగ్గింది. వెంటనే అప్రమత్తమైన క్లీనర్ బస్సును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో అక్కడికి చేరుకున్న స్థానికులు వారిని సురక్షితంగా కిందకు దించారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడేలా ఆరోగ్య పరిస్థితి సరిగా లేని డ్రైవర్‌ను విధుల్లో ఎలా కొనసాగిస్తారని తల్లిదండ్రులు, స్థానికులు పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించే పాఠశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నేటి బాలలే రేపటి భవిష్యత్తు.. చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

రాజాపూర్, నవంబర్ 14:వుదయం
రంగారెడ్డిగూడెంలో బాలల దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరై చిన్నారులతో కలిసి బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారితో కలిసి పుష్పాలతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. బాలలే దేశానికి నిజమైన సంపదని, నేటి చిన్నారులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే పౌరులని పేర్కొన్నారు. ప్రతి



విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన అవకాశాలు కల్పించాలని అన్నారు. చిన్నతనం నుంచే విద్య, క్రమశిక్షణ, మంచి విలువలు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి తమ కలలను సాకారం చేసుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
నేటి బాలలే రేపటి భవిష్యత్తు.. వారి విజయాలే దేశ చరిత్రకు పునాదులని పేర్కొంటూ చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.



ఎండీఎంఏ డ్రగ్స్‌తో యువకుడి అరెస్ట్..

- **ఓఆర్ఆర్ ఎగ్జిట్–2 వద్ద కొల్లూరు పోలీసుల దాడి.. 5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం**

తెల్లాపూర్ ,వుదయం
కొల్లూరు పోలీసులు 13న ఓఆర్ఆర్ ఎగ్జిట్-2, గద్దర్ సర్కిల్ సమీపంలో దాడులు నిర్వహించి ఎండీఎంఏ మత్తు పదార్థాలను విక్రయించేందుకు వచ్చిన యువకుడిని అరెస్ట్ చేశారు. బెంగళూరుకు చెందిన గొసంగి వెంకట సాయి చరణ్ (27) అనే వ్యక్తి బ్లూ కలర్ బాలెనో కారులో ఉండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 5 గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థం, ఒక మొబైల్ ఫోన్‌తో పాటు నేరానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో బెంగళూరుకు చెందిన ఓ



వ్యక్తి వద్ద రూ.12 వేలతో ఎండీఎంఏ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో ఇద్దరు వ్యక్తులకు విక్రయించేందుకు వచ్చినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.
డ్రగ్స్ సరఫరాదారులు, కొనుగోలుదారులను గుర్తించేందుకు పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రెండు చెరువులను కాపాడిన హైడ్రా
ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు చెక్





హైదరాబాద్, నవంబర్ 14:
చెరువుల ఆక్రమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే హైడ్రా స్పందిస్తోంది. ఇప్పటికే పలు చెరువులకు ఫెన్సింగ్ వేసిన హైడ్రా శనివారం మరో రెండు చెరువులకు రక్షణ కల్పించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి విలేజ్‌లో 3.11 గొల్లవాని కుంటను హైడ్రా కాపాడింది. ఈ చెరువులో మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా.. చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఇదే జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం, దేవేందర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న చింతల చెరువు భూములు ఆక్రమణలకు గురికాకుండా హైడ్రా కాపాడింది. మొత్తం 27 ఎకరాల చెరువుండగా.. సర్వే నంబర్ 329లో గతంలో ఆక్రమణలను కూల్చినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. కొందరు వ్యక్తులు చెరువు భూమిలో తాత్కలిక షెడ్లు వేసి ఆక్రమణలకు పాల్పడినట్టు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చెరువుకు చెందిన 9 ఎకరాల భూమిని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. చెరువు భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.

నవంబర్ 14 వేడుకలకు వేదికైన తమ్మిడికుంట
ఆటపాటలతో సేదదీరిన చిన్నారులు

హైదరాబాద్, నవంబర్ 14:
హైడ్రా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన తమ్మిడికుంట చిన్నారుల దినోత్సవం నవంబర్ 14 వేడుకలకు వేదికయ్యింది. చిన్నారుల కేరింతలకు చిరునామాగా మారింది. ప్రతి రోజూ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు శనివారం నేరుగా తమ్మిడికుంటకు చేరుకుని చిల్డ్రన్స్ డే వేడుకలు చేసుకున్నారు. బాలానగర్‌లోని వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన 270 మంది చిన్నారులు చెరువు ప్లే ఏరియాలో తిరిగారు. ఓపెన్ జిమ్‌లో ఆడుకుని చిన్నారులు కేరింతలు కొట్టారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన పార్కులలో తిరిగారు. చెరువు కట్టపై పాత్‌వేలో నడిచారు. గజబోలో బోన్సాయ్ మొక్క దగ్గర కూర్చొని చెరువు వివరాలను తెలుసుకున్నారు. తమ్మిడికుంట పునరుద్దరణకు ముందు ఎలా ఉండేది.. తర్వాత చెరువును హైడ్రా ఎలా అభివృద్ధి చేసింది.. పనులు జరుగుతున్నప్పుడు ఎలా ఉండేదనే వివరాలతో రూపొందించిన ఫొటో ప్రదర్శనను



చిన్నారులు ఆసక్తిగా తిలకించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు ఈ నెల 11న తమ్మిడికుంటను ప్రారంభించగా.. తర్వాత వచ్చిన అతిథులయ్యారు చిన్నారులు.తమ్మిడికుంట అభివృద్ధికి సంబంధించి డీపీఆర్ రూపొందించిన సంస్థ విమోస్ టెక్నోక్రాట్స్ డైరెక్టర్ యూనస్ పర్వేజ్ చెరువు అభివృద్ధి తీరును వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని.. నీటిని వృథా చేయరాదని చిన్నారులకు సూచించారు.



* తమ్మిడికుంట ఎంతో ఆహ్లాదంగా ఉంది..
ఎండలు బాగున్నా ఇక్కడి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంది. పిల్లలు సేదదీరేందుకు గజబోలున్నాయి. ఆడుకునేందుకు ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్‌లు ఇలా అన్నీఅంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ సమకూర్చారు. చెరువుల పునరుద్ధరణతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు చరిత్రలో నిలిచిపోతారు. చెరువును ఇంతలా అభివృద్ధి చేసిన హైడ్రాకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు అని వాక్సన్ స్కూల్ టీచర్లు తెలిపారు. ఒకప్పుడు ఇక్కడ దుర్గంధంతో ఎవరూ రాలేని పరిస్థితులుండేవని.. నేడు ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై సదాశివపేట పోలీసుల ఉక్కుపాదం!

సదాశివపేట నవంబర్ 14 (వుదయం):
సీఐ వెంకటేష్ ఆదేశాల మేరకు ఎస్ఐ పెంటయ్య ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలుసదాశివపేట: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై సదాశివపేట పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. సీఐ వెంకటేష్ ఆదేశాల మేరకు ఎస్ఐ పెంటయ్య ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. రోడ్డు ప్రమా



దాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా తనిఖీలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.
మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని పోలీసులు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.ఈ వాహన తనిఖీల కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్
గజ్వేల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)
జాతీయ బాలల దినోత్సవం (నవంబర్ 14) సందర్భంగా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బాల స్నేహపూర్వక గ్రామపంచాయతీ' ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి దేశ నిర్మాతలని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించడం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులను అరికట్టాలని, పేదరికం వల్ల ఏ విద్యార్థీ చదువుకు దూరం కాకూడదని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, టెక్నాలజీని మంచి పనులకు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుగుణాకర్, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, వార్డు సభ్యులు కనకరాజు, రాములు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి

- మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక
- రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం: కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లా, వుదయం ప్రతినిధి

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించి వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పంటల దిగుబడిని పెంచుకోవాలని, రైతులకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన (అగ్రిషో)ను నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 120 స్టాళ్లను సందర్శించి వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక పనిముట్లు, యంత్రాలు, నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, రైతులు వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నేలను నమ్ముకొని జీవించే రైతులు భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, చలికాలంలోనూ వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. సంప్రదాయ పద్ధతుల్లోనే పంటలు సాగు చేస్తే పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండకపోవచ్చని హెచ్చరించారు. ఏ నేలలో ఏ పంట పండుతుంది? ప్రస్తుత వాతావరణానికి అనుకూలమైన పంటలు ఏమిటి? అనే అంశాలను ముందుగానే పరిశీలించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. జిల్లాలో ఇప్పటికే సుమారు 14 వేల ఎకరాల్లో నూనెగింజల పంటల సాగు చేపట్టామని, మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలని కోరారు. వ్యక్తిగతంగా సాగు చేయడం సాధ్యం కాని రైతులు రైతు సంఘాలు, గ్రూపులుగా ఏర్పడి సమష్టి సాగు చేపడితే అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. రైతులు పండించిన పంటలను కేవలం ముడి ఉత్పత్తుల రూపంలో విక్రయించకుండా, వాటిని ప్రాసెసింగ్ చేసి మార్కెట్‌లో విక్రయించే దిశగా ఆలోచించాలని కలెక్టర్ సూచించారు.

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణంలో వ్యవసాయ ప్రదర్శన నిర్వహించడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు పండిస్తేనే ప్రజలకు అన్నం లభిస్తుందని, రైతు దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయాలని, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీరు అవసరమయ్యే పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణు కృష్ణ, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుకు సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, మల్లు లక్ష్మి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జూలకంటి రాజేందర్, ప్రమీల, స్టాళ్ల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బైరు సైదులు గౌడ్ నియామకం

ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు కృషి చేయాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లా, వుదయం ప్రతినిధి



నల్గొండ జిల్లా ఆర్టీఐ (సమాచార హక్కు) మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నల్గొండ పట్టణానికి చెందిన బైరు సైదులు గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా బైరు సైదులు గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం-2005 సమర్థవంతంగా అమలయ్యేలా కమిటీ సభ్యుడు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులకు చట్టంపై అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే పౌరులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బైరు సైదులు గౌడ్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పన కోసం చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, ఆర్డీఓ అశోక్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అధికారులకు, సామాన్య ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పారదర్శక పాలన అందేలా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సమాచారాన్ని పొందడంలో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

తన నియామకానికి సహకరించిన సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ, దయాకర్ రావు, మారం గోనారెడ్డి, కోటగిరి దైవాదీనం, గందమళ్ళ జయంత్, గాదె వినోద్ రెడ్డి, యర్రమాద హేమలత, బోగరి రామకృష్ణ, యాళ్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, కర్నాటి యాదగిరి, కార్యదర్శి తుంగతుర్తి రామకృష్ణ, గంటేకంపు గణేష్, బీమనపల్లి నగేష్, అదిమల్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యాలయంలో డీసీఎం ఓనర్లతో సమావేశం

వారి సమస్యలపై చర్చించిన చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట, నవంబర్ 14 : వుదయం ప్రతినిధి



వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో డీసీఎం ఓనర్లతో నిర్వహించిన ముఖ్య సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీఎం ఓనర్లు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కొప్పుల వేణారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రజలు, వ్యాపారులు, మార్కెట్ కు అనుబంధంగా పనిచేసే ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. సమస్యలను విన్న వెంటనే స్పందించి పరిష్కారం చూపిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి డీసీఎం ఓనర్లు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కు వచ్చే రైతులు, వ్యాపారులు, హమాలీలు, రవాణా రంగానికి చెందిన ప్రతి ఒక్కరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పనిచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియొద్దీన్ ముక్రం, అసిస్టెంట్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, గ్రేడ్-2 కార్యదర్శి ఉమామహేశ్వర్, ఖాసీం, డీసీఎం ఓనర్లు ఎస్ఎస్ సాజిద్ ఖాన్, రేణబోతుల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక గ్రామసభ

జగన్నాధపురం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

మునగాల, నవంబర్ 14 (వుదయం):



మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం బాలల ప్రత్యేక గ్రామసభ, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి ఎన్. అనిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు మాట్లాడుతూ.. గ్రామంలోని బాలలందరికీ ఎలాంటి వివక్ష లేకుండా విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, సమగ్ర అభివృద్ధితో పాటు గ్రామస్థాయి నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించడమే బాలల ప్రత్యేక గ్రామసభ ముఖ్య ఉద్దేశమని వివరించారు. బాలబాలికలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ కార్యదర్శి ఎన్. అనిత మాట్లాడుతూ.. బాలల సమస్యలను కేవలం వ్యక్తిగత సమస్యలుగా కాకుండా గ్రామ అభివృద్ధి, స్థానిక సుపరిపాలనలో కీలక అంశాలుగా పరిగణించాలని తెలిపారు. బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంబంధించి సమావేశంలో 16 తీర్మానాలను ఆమోదించారు. అనంతరం బాలలందరితో హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు, వార్డు సభ్యులు వీరబాబు, మైసమ్మ జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డి.వి. శంకరరావు స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని ప్రస్తావించాలి

- మోదీకి భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు ప్రత్యేక సిఫారసు
- 71 ఏళ్ల వయస్సులో పవర్‌లిఫ్టింగ్‌లో అడుగుపెట్టి ప్రపంచస్థాయిలో పతకాల సాధన

భద్రాచలం 14/11/26 ఈ ప్రతినిధి:



వయస్సు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, సాధించాలనే బలమైన సంకల్పం, నిరంతర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే జీవితంలో ఏ దశలోనైనా అద్భుత విజయాలను సొంతం చేసుకోవచ్చని భద్రాచలానికి చెందిన ప్రపంచ మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ పతక విజేత డి.వి. శంకరరావు తన అసాధారణ క్రీడా ప్రస్థానం ద్వారా నిరూపిస్తున్నారు. సాధారణంగా ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని గడపాలని భావించే వయస్సులో, 71 ఏళ్ల వయస్సులో పవర్‌లిఫ్టింగ్ వంటి కఠినమైన క్రీడలోకి అడుగుపెట్టి, జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు పతకాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

ఆయన సాధించిన విజయాలు కేవలం వ్యక్తిగత ప్రతిభకు నిదర్శనం మాత్రమే కాకుండా, వయోవృద్ధుల్లో దాగి ఉన్న అపారమైన సామర్థ్యానికి, ఆరోగ్యంపై అవగాహనకు, పట్టుదలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో డి.వి. శంకరరావు స్ఫూర్తిదాయక క్రీడా ప్రయాణాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకటరావు గారు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ప్రత్యేక సిఫారసు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారం కానున్న ప్రధానమంత్రి గారి ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'మన్ కీ బాత్'లో డి.వి. శంకరరావు సాధించిన విజయాలను, ఆయన జీవిత ప్రయాణాన్ని ప్రస్తావించాలని ఎమ్మెల్యే తన లేఖలో కోరారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

కోదాడ నవంబర్ 14(వుదయం)



కోదాడ పట్టణంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ది చాంప్స్) స్పోర్ట్స్ మీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన అనంతరం నారాయణ స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు శారీరక దృఢత్వం, మానసిక వికాసం, మెదడు చురుకుదనం పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ మహేశ్వరి, ఏఓ వీరారెడ్డి, సెగ్మెంట్ హెడ్స్ రమణయ్య, సలీమా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు

దమ్మపేట, నవంబర్ 14, (వుదయం ప్రతినిధి):



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పాలకవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. జవహర్‌లాల్ నెహ్రూకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14వ తేదీని భారత ప్రభుత్వం బాలల దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం నిర్వహిస్తోందని తెలిపారు. బాలలే దేశ భవిష్యత్తు అని, వారిని వ్యసనాలకు, దురలవాట్లకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా బాలల భవిష్యత్తును నాశనం చేసే మద్యం, గంజాయి తదితర నిషేధిత మత్తు పదార్థాలకు చిన్నారులు, యువత దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాలకవర్గ సభ్యులు పిలుపునిచ్చారు. గ్రామంలో మత్తు పదార్థాల విక్రయాలు, సరఫరా, వినియోగాన్ని అరికట్టేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఇప్పటికే చేసిన తీర్మానాలను కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ విషయంలో ప్రతి పాలకవర్గ సభ్యుడు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, గ్రామంలో ఎక్కడైనా నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు లేదా సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు. బాలలకు మత్తు పదార్థాలు అందుబాటులో లేకుండా చూడటంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు సమష్టిగా అవగాహన కల్పించాలని కోరారు. మత్తు పదార్థాల రహిత గ్రామాన్ని నిర్మించగలిగినప్పుడే ఆరోగ్యకరమైన భావితరాలకు బాటలు వేసినవారమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, సిబ్బంది మహాదేవ సాయి, కుప్పాల విజయ్, భీమా శ్రీనివాసరావు, కాకాని గణేష్, గ్రామస్తులు చిన్నశెట్టి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి ఐక్య పోరాటం అవసరం

- దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం

సూర్యాపేట అక్టోబర్ 14 వుదయం ప్రతినిధి



దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయ సాధన, సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాదులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసురత్నం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోనూ కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, విద్య, ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా దళిత హక్కుల పోరాట సమితి సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యమై సామాజిక న్యాయ ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు. 29, 30 తేదీల్లో జరిగే వార్షికోత్సవాల్లో ప్రజాస్వామికవాదులు, యువత, విద్యార్థులు, కార్మికులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కందుకూరి యాదగిరి, నాయకులు నెమ్మాది గురుస్వామి, ఉరుసు మహేష్, యాతాకుల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మనసును ఆవిష్కరించే చిత్రం 'జయంత్ అండ్ ది జింగో పెన్'



బాలల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు.. సూర్యాపేటలో ప్రత్యేక ప్రదర్శన

సూర్యాపేట, నవంబర్ 14 : వుదయం ప్రతినిధి


పిల్లల మనస్తత్వం, చదువుల ఒత్తిడి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ రూపొందిన హృద్యమైన చిత్రం 'జయంత్ అండ్ ది జింగో పెన్'. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా సూర్యాపేటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రేక్షకులు, జయంత్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. చదువుల్లో భాగంగా గణితం హోంవర్క్ చేయడానికి ఇబ్బంది పడే, కఠినంగా వ్యవహరించే ఉపాధ్యాయుడి నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించే జయంత్ అనే అల్లరి బాలుడి చుట్టూ కథ అల్లుకుంది. ఈ క్రమంలో అతని తాత పరిచయం చేసిన పురాతనమైన మాయా పెన్ 'జింగో పెన్' కథలో ఊహించని మలుపులకు, ఆసక్తికర సన్నివేశాలకు కారణమవుతుంది. నవ్వులు, భావోద్వేగాలు, అద్భుతమైన అనుభవాల మధ్య పిల్లల ఆలోచనలు, వారి ప్రతిభను గుర్తించే ప్రయాణంగా ఈ చిత్రం తెరకెక్కింది. నమో జయం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దివ్య ప్రవీణ్ బొలిశెట్టి నిర్మించిన ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ దేశబోయిన దర్శకత్వం వహించారు. మాస్టర్ జయంత్ బొలిశెట్టి ప్రధాన పాత్రలో అద్భుతంగా నటించగా, ఊహా రెడ్డి, సత్యం రాజేష్, ఆశిష్ గాంధీ, మానస రాధాకృష్ణన్, తనికెళ్ల భరణి, కాశీ విశ్వనాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్, పాఠశాలల కరస్పాండెంట్లు మారం లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పులుసు వెంకటేశ్వర్లు, పగడాల ఉపేందర్‌రెడ్డి, కొండ సంతోష్, ఖమ్మంపాటి భిక్షపతి, పట్టణ పెరిక సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, సీనియర్ నాయకులు బొలిశెట్టి మధు, బాల్తు శ్రీనివాస్, దొంగరి నాగేశ్వరావు, పోతురాజు నర్సయ్య, సంధ్యాల వినోద్, బందు వీరయ్య, సోమిశెట్టి లింగయ్య, బెక్కం వెంకటేశ్వర్లు, పత్తిపాక వెంకటేశ్వర్లు, పత్తిపాక రాధాకృష్ణ, బుస్సా వీరయ్య, నెమ్మని నాగేశ్వరావు, బాసాని వెంకన్న, నెమ్మని వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ఉసేందర్, నట్టె కిరణ్, దేవరగట్ల సతీష్, నట్టె కోటేశ్వరావు, మార్త వెంకటేశ్వర్లు, పత్తిపాక వీరమ్మ, బందు మమత, సౌమ్యలతో పాటు అభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.



తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కల్లూరు, నవంబర్ 14:(వుదయం ప్రతినిధి)

కల్లూరు పట్టణంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్ (ఈ.ఎం.)లో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ప్రిన్సిపల్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు నెహ్రూ జీవిత విశేషాలను, బాలల పట్ల ఆయన కున్న ప్రేమాభిమానాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం అలవర్చాలని అన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దొరకుంటలో 59 మందికి నూతన పింఛన్లు

కోదాడ నవంబర్ 14 (వుదయం)

కోదాడ మండలం దొరకుంట గ్రామంలో నూతనంగా మంజూరైన 59 సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు పత్రాలను సర్పంచ్ పాలకి సురేష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి రాస్తారోకో

యాదాద్రి భువనగిరి జిల్లా. వుదయం ప్రతినిధి, నవంబర్ 14



రైతన్న ఆరుగాలం కష్టించి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ డిమాండ్ చేశారు లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో చిట్యాల భువనగిరి ప్రధాన రహదారిపై పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సొంత మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్లు కట్ చేయడం మాత్రమే చేశారని పాశం భాస్కర్ విమర్శించారు దీంతో పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు మధ్య దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని వివరించారు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కార్యదర్శి కందుల తానేష గౌడ్ ఇతర కార్యవర్గ సభ్యులు బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాదయాత్ర 51వ రోజు మల్లన్న కారును వెనుక నుంచి ఢీకొట్టిన లారీ

- రెండు కార్లు ధ్వంసం.. గాయపడిన దంపతుల పరిస్థితి విషమం
- మరో ఫార్చునర్‌లో లారీ డ్రైవర్ పరారీ

యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి



బీసీ రాజ్యాధికార యాత్ర 51వ రోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌లోని కారును లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం వద్ద శుక్రవారం (నవంబర్ 13) ఈ ఘటన చోటు చేసుకుంది. ఢీకొన్న ధాటికి మల్లన్న వాడే ఫార్చునర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టింది. రెండు కార్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఘటన సమయంలో మల్లన్న కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో ఉండటంతో ఆయనకు గాయాలు కాలేదు. మల్లన్నను లక్ష్యంగా చేసుకునే లారీతో కారును ఢీకొట్టించారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఆరోపించింది.

ఢీకొట్టిన వెంటనే మరో ఫార్చునర్‌లో వెళ్లిపోయాడని ఆరోపణ

గురువారం రాత్రి మోత్కూరులో సభ ముగిసిన అనంతరం శుక్రవారం ఉదయం పాదయాత్ర అనాజిపురం మీదుగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వైపు సాగింది. ఘటనకు కొద్దిసేపటి ముందు పాదయాత్ర బృందానికి, మల్లన్న కారుకు మధ్య ఓ బస్సు వచ్చిందని, అది వెళ్లగానే లారీ వెనుక నుంచి కారును ఢీకొట్టిందని యాత్ర వర్గాలు చెబుతున్నాయి. ఢీకొనడానికి ముందు లారీ డ్రైవర్ బ్రేకులు వేసినట్టు కనిపించలేదని, ఘటన జరిగిన వెంటనే అతడు మరో ఫార్చునర్‌లో అక్కడి నుంచి వెళ్లిపోయాడని అనుమానం వ్యక్తం చేశాయి. యాత్రను అడ్డుకునేందుకు మల్లన్నను లక్ష్యంగా చేసుకున్నారని టీఆర్పీ ఆరోపించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఢీకొట్టడం ఉద్దేశపూర్వకమా, మరో వాహనం అక్కడికి వచ్చిందా అన్న అంశాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

తిరుమలగిరి దంపతుల పరిస్థితి విషమం

ఎదురుగా వచ్చిన కారులో ప్రయాణిస్తున్న తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందన తీవ్రంగా గాయపడ్డారు. వారిని నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. దంపతుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ కారు డ్రైవర్ సురేశ్‌తో పాటు మల్లన్న కారులో ఉన్న బన్నీ, రంగన్న కూడా గాయపడ్డారు.

పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ రవి ఎన్నిక

జిల్లా కార్యవర్గ సభ్యునిగా పొన్నం బ్రహ్మం ఏకగ్రీవ ఎంపిక

మునగాల, నవంబర్ 14 (వుదయం):




నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) సూర్యాపేట జిల్లా 9వ మహాసభలో కొక్కిరేణి గ్రామానికి చెందిన ధరావత్ రవి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పొన్నం బ్రహ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ధరావత్ రవి, పొన్నం బ్రహ్మం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య, వైద్యరంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత ఐక్యంగా పోరాడాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువత సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు.

సీతారామ భూ నిర్వాసితుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను

మంత్రి తుమ్మల హామీ

దమ్మపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):



సీతారామ ఎత్తిపోతల పథకం కోసం భూములు ఇచ్చి నష్టపోయిన నిర్వాసితుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శనివారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులు కలిశారు. మండలంలోని మొండి వర్రె 10వ ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన బాధిత గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను మంత్రికి ఏకరువు పెట్టారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ విలువైన భూములను త్యాగం చేశామని, అయితే భూసేకరణ, పరిహారం, పునరావాస ప్యాకేజీలకు సంబంధించి ఇంకా పలు సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. . మొండి వర్రె 10వ ప్యాకేజీ భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిహార సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడతానని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యలకు ముగింపు పలికేలా కృషి చేస్తానని మంత్రి వారికి స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందనతో భూ నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కాసాని నాగప్రసాద్, దొడ్డ ప్రసాద్ పాల్గొన్నారు.

యర్రబోయినపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం

కల్లూరు నవంబర్ 14(వుదయం ప్రతినిధి):



బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. సాధారణంగా తరగతి గదిలో ఉపాధ్యాయుల నుంచి పాఠాలు నేర్చుకునే విద్యార్థులు.. ఈసారి ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు చెప్పడం, ప్రశ్నలు అడగడం, సమాధానాలు రాబట్టడం వంటి కార్యక్రమాలతో తరగతి గదుల్లో సరికొత్త సందడి నెలకొంది.

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధిస్తున్న తీరును అసలైన ఉపాధ్యాయులు ఆసక్తిగా పరిశీలించారు. చిన్నారుల్లో దాగి ఉన్న బోధనా నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను చూసి అభినందించారు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయుల మాదిరిగా బోర్డుపై పాఠ్యాంశాలను రాస్తూ, తోటి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలల దినోత్సవం అంటే కేవలం ఆటపాటలు, వేడుకలకే పరిమితం కాకుండా.. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసి, వారి ఆలోచనలకు వేదిక కల్పించడమేనని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రతి చిన్నారిలోనూ ఒక ఉపాధ్యాయుడు, నాయకుడు, సృజనశీలి దాగి ఉంటాడనే విషయాన్ని ఈ వినూత్న వేడుకలు మరోసారి నిరూపించాయి.




"దేశంలో ఫోన్ ట్యాపింగ్ వాస్తవమే. కొన్నేళ్ల క్రితం పెగాసస్ వివాదం వెలుగులోకి వచ్చినప్పుడు నా ఫోన్‌పైనా నిఘా ఉండేది. ఫోన్ ట్యాపింగ్ కొంతకాలం నుంచి జరుగుతోంది. దీనిగురించి ప్రజలకు తెలియాలి. పెగాసస్ దృష్టి సారించినవారిలో నా పేరూ ఉన్నట్లు బయటపడ్డాక నా ఫోన్ ట్యాపింగ్ అయిందనేది తెలిసింది. నేను నిత్యం విమర్శించే బీహార్ సిఎం సమ్రాట్ చౌధరితో మర్యాదపూర్వకంగా భేటీ అయినంత మాత్రాన ఏడో తరగతి ఉత్తీర్ణుడు కాలేకపోయిన వ్యక్తిని పి హెచ్ డి చేసిన వ్యక్తిగా పరిగణించినట్లు కాదు."

- ప్రశాంత్ కిశోర్, జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు

వే'మన' పద్యం

చెట్టుపాలు జనులు చేదందు రిలలోన
ఎనుపగొడ్డు పాలదెంత హితవు
పదుగురాడుమాట పాటియై ధరజెల్లు
విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

స్వేచ్ఛా వాణిజ్యంతో రైతులకు ముప్పు

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరించడానికి, దిగుమతి సుంకాలను తగ్గించడానికి ఉద్దేశించినవే. అయితే ఇలాంటి ఒప్పందాలు అన్ని దేశాలకు సమాన ప్రయోజనాలను కల్పిస్తాయని భావించడం సరికాదు. ముఖ్యంగా చిన్న కమతాలు, అధిక సాగు ఖర్చులు, పరిమిత ప్రభుత్వ మద్దతుతో వ్యవసాయం చేస్తున్న భారత రైతులకు ఈ ఒప్పందాలు తీవ్ర పోటీని సృష్టించే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ పేరుతో దేశీయ వ్యవసాయ రంగ ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.భారత వ్యవసాయ రంగం నిర్మాణమే ఈ సవాలును మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. దేశంలో దాదాపు 86 శాతం కమతాలు రెండు హెక్టార్లలోపు విస్తీర్ణం కలిగిన చిన్న, సన్నకారు రైతులవే. వ్యవసాయ రంగం దేశ స్థూల జాతీయోత్పత్తిలో సుమారు 18 శాతం వాటా కలిగి ఉన్నప్పటికీ, దాదాపు 46 శాతం శ్రామికశక్తికి ఉపాధి కల్పిస్తోంది. అంటే దేశంలోని కోట్లాది కుటుంబాల జీవనాధారం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో పోటీపడే స్థాయిలో భారత రైతులకు భూమి, పెట్టుబడి, ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుబాటులో లేవు. ఇలాంటి అసమాన పరిస్థితుల్లో దిగుమతి సుంకాలను తగ్గించి విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్‌ను మరింతగా తెరిస్తే మన రైతుల పరిస్థితి ఏమిటన్నది ఆలోచించాలి. ఈ దేశాల్లో వ్యవసాయానికి భారీ సబ్సిడీలు, పంటల బీమా, పరిశోధన, మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. . ఈ నేపథ్యంలో స్వేచ్ఛా పోటీ పేరుతో అసమాన పోటీని ప్రోత్సహించడం దేశీయ వ్యవసాయ ప్రయోజనాలకు విరుద్ధం.మరోవైపు భారత్ పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల దిశగా ముందుకు సాగుతోంది. బ్రిటన్, న్యూజిలాండ్, ఐరోపా సమాఖ్య, అమెరికా వంటి దేశాలతో కుదిరిన లేదా చర్చల్లో ఉన్న వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయ రంగంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది కీలక ప్రశ్న. కొన్ని సున్నితమైన వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఒప్పందాల్లోని సుంకాల తగ్గింపు, దిగుమతి పరిమితులు, రక్షణ నిబంధనల అమలుపైనే వాటి వాస్తవ ప్రభావం ఆధారపడి ఉంటుంది. . పంటలకు ధరల రక్షణ కల్పించకుండా అంతర్జాతీయ మార్కెట్లకు ద్వారాలు తెరవడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ఇప్పటికీ స్పష్టమైన ఫలితాలు చూపలేకపోతోంది. సాగు ఖర్చులు, అప్పులు, మార్కెట్ అనిశ్చితి నుంచి రైతులకు విముక్తి లభించడం లేదు. మరోవైపు గ్రామీణ ఉపాధి అవకాశాలపై ఒత్తిడి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, గ్రామీణ సంక్షేమ పథకాలకు తగిన నిధుల కొరత వంటి పరిణామాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తున్నాయి. రైతులు, వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వేర్వేరుగా కనిపించినప్పటికీ, వాటి ప్రభావం చివరకు సామాన్య ప్రజల జీవనోపాధిపైనే పడుతోంది.202021లో నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం సాగించిన చారిత్రాత్మక ఉద్యమం ఐక్యపోరాటాల శక్తిని చాటిచెప్పింది. ఏడాదికిపైగా సాగిన ఆ పోరాటం కేంద్ర ప్రభుత్వాన్ని ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసింది. ఆ ఉద్యమం నేర్పిన పాఠం స్పష్టం. రైతుల ప్రయోజనాలను విస్మరించి ఏ విధానాన్నీ బలవంతంగా అమలు చేయలేరు.అయితే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలన్నింటినీ గుడ్డిగా వ్యతిరేకించడం పరిష్కారం కాదు. అంతర్జాతీయ వాణిజ్యం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా చూస్తూనే, దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడే సమతుల్య విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలి. వ్యవసాయ దిగుమతులపై అవసరమైన రక్షణలు, న్యాయమైన వాణిజ్య నిబంధనలు, పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర, వ్యవసాయ రంగానికి తగిన ప్రభుత్వ పెట్టుబడులు కల్పించాలి. ఒప్పందాలపై రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, సంబంధిత వర్గాలతో చర్చించిన తరువాతే తుది నిర్ణయాలు తీసుకోవాలి.దేశ ఆర్థికాభివృద్ధికి విదేశీ వాణిజ్యం అవసరమే. కానీ ఆ అభివృద్ధి కొందరి వ్యాపార ప్రయోజనాలకే పరిమితమై, కోట్లాది రైతుల జీవనాధారాలను దెబ్బతీసే విధంగా ఉండకూడదు. దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్న రైతాంగాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రథమ బాధ్యత. రైతుల ప్రయోజనాలకు భరోసా కల్పించినప్పుడే స్వేచ్ఛా వాణిజ్యం నిజమైన ఆర్థికాభివృద్ధికి మార్గం అవుతుంది.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


గోరా జీవిత సర్వస్వం హేతువా దానికే అంకితం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూల సూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది.

గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతు వాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే , అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవా త్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే.

గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నత కుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళా శాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు,





ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ దానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు.

ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం.

కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు ఆస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి.

గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 07 1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మర ణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్థవంతంగా నడిపారు.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

దేశం దూసుకెళ్తోంది.. సామాన్యుడు ఎక్కడ నిలిచాడు?

ఆర్థిక వృద్ధిలో భారత్ ముందంజ.. కానీ పెరుగుతున్న ధరలు, ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యలకు పరిష్కారం ఎక్కడ?
అధికార–ప్రతిపక్ష రాజకీయ పోరాటాల మధ్య ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయా? అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతున్నాయా?
ప్రపంచ రాజకీయాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు.. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం.. ప్రజాస్వామ్య విలువలకు ఎదురవుతున్న సవాళ్లు!



భారతదేశం ఒక కీలకమైన పరివర్తన దశలో నిలిచింది. ఒకవైపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బలమైన శక్తిగా ఎదుగుతోంది. మరోవైపు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు, పెరుగుతున్న ఖర్చులు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ సంక్షోభం, రాజకీయ విభేదాలు, సామాజిక అసమానతలు దేశ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠ పెరుగుతున్నప్పటికీ, ఆ అభివృద్ధి ప్రయోజనాలు చివరి వ్యక్తికి ఎంతవరకు చేరుతున్నాయన్నది ప్రధాన ప్రశ్నగా మారింది.దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, పారిశ్రామిక పెట్టుబడులు, రహదారులు, రైల్వేలు, రక్షణ రంగం, అంతర్జాతీయ సంబంధాల్లో సాధించిన పురోగతిని అధికార పక్షం ప్రస్తావిస్తోంది. అయితే నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల ఆదాయం, సామాజిక న్యాయం, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. ఈ రెండు వాదనల మధ్య అసలు ప్రజల పరిస్థితి ఏమిటన్నది పరిశీలించాల్సిన అవసరం ఉంది.ఆర్థిక వృద్ధి కనిపిస్తోంది.. కుటుంబాలపై భారం తగ్గుతోందా?భారత ఆర్థిక వ్యవస్థ బలంగా కొనసాగుతున్నట్లు తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాను 6.5 శాతం నుంచి 7 శాతానికి పెంచింది. తయారీ రంగం, పెట్టుబడులు, వినియోగం ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తున్నాయని పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణం, బలహీనమైన రుతుపవనాలు, అధిక వడ్డీ రేట్లు సవాళ్లుగా నిలవవచ్చని హెచ్చరించింది. Reutersఆర్థిక వృద్ధి దేశానికి శుభపరిణామమే. అయితే వృద్ధి రేటు పెరగడం ఒక్కటే ప్రజల సంక్షేమానికి కొలమానం కాదు. ఒక కుటుంబం నెలవారీ ఆదాయంతో విద్య, వైద్యం, ఆహారం, ఇంటి అద్దె, రవాణా ఖర్చులను ఎంత సులభంగా భరించగలుగుతుందన్నది కూడా అభివృద్ధికి ప్రమాణం కావాలి.ధరల మంట.. మధ్యతరగతి కుటుంబాల ఆందోళనదేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ధరల పెరుగుదల ఒకటి. రిజర్వ్ బ్యాంక్ అక్టోబర్ నివేదిక ప్రకారం సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం 5.5 శాతానికి చేరింది. ఆహారం, ఇంధనం, ఇతర వస్తువుల ధరల ఒత్తిడి విస్తరిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. Reserve Bank of Indiaధరలు పెరిగినప్పుడు ధనవంతుల కంటే పేద, మధ్యతరగతి కుటుంబాలపైనే ఎక్కువ ప్రభావం పడుతుంది. ఆదాయంలో పెద్ద భాగాన్ని నిత్యావసరాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది. పొదుపు తగ్గుతుంది. పిల్లల చదువులు, వైద్య అవసరాల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని కేవలం గణాంకాల ఆధారంగా కాకుండా ప్రజల కొనుగోలు శక్తి ఆధారంగా కూడా అంచనా వేయాలి. ధరల నియంత్రణ, సరఫరా వ్యవస్థ మెరుగుదల, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలు, పేద కుటుంబాలకు లక్షిత సహాయం వంటి చర్యలు సమన్వయంతో అమలు కావాలి.యువతకు ఉద్యోగం.. దేశానికి అత్యవసరంభారత దేశానికి యువ జనాభా గొప్ప బలం. కానీ ఆ బలాన్ని ఉత్పాదక శక్తిగా మార్చాలంటే నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, స్థిరమైన ఉపాధి అవసరం.డిగ్రీలు పూర్తిచేసిన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటం, పోటీ పరీక్షలకు సంవత్సరాల తరబడి సిద్ధమవడం, అర్హతకు తగిన అవకాశాలు లభించకపోవడం వంటి సమస్యలు అనేక కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఒక్కటే పరిష్కారం కాదు. ప్రైవేటు రంగంలో నాణ్యమైన ఉద్యోగాలు, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం, గ్రామీణ ఉపాధి, సాంకేతిక శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు పెరగాలి. పెట్టుబడుల ఒప్పందాలను ప్రకటించడమే కాకుండా వాటి ద్వారా ఎన్ని ఉద్యోగాలు ఏర్పడ్డాయి, స్థానిక యువతకు ఎన్ని అవకాశాలు లభించాయి అన్న వివరాలను ప్రభుత్వాలు వెల్లడించాలి. కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి సాంకేతిక పరిణామాలు కొత్త అవకాశాలతో పాటు ఉద్యోగ స్వరూపాన్ని మార్చుతున్నాయి. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దకపోతే యువతకు నైపుణ్యాల కొరత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది.అన్నదాతకు భరోసా లేకపోతే అభివృద్ధికి అర్థమేమిటి?భారతదేశానికి వ్యవసాయం ఆర్థిక రంగం మాత్రమే కాదు. కోట్లాది కుటుంబాల జీవనాధారం. రైతు పండించిన పంట దేశానికి ఆహార భద్రతను అందిస్తుంది. కానీ అదే రైతు పెట్టుబడులు, ప్రకృతి వైపరీత్యాలు, మార్కెట్ ధరల అనిశ్చితి మధ్య పోరాడాల్సి వస్తోంది.ఈ ఏడాది దేశంలోని పలు ప్రాంతాల్లో అసమాన వర్షపాతం వ్యవసాయ రంగానికి సవాళ్లు విసిరింది. వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం, అంతర్జాతీయ ఇంధన ధరల ఒత్తిడి ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చని రిజర్వ్ బ్యాంక్ కూడా హెచ్చరించింది. రైతుకు పంట పండించడం ఒక పరీక్ష అయితే, పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం మరో పరీక్ష. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు పెరిగినప్పుడు రైతు ఆదాయం కూడా అందుకు అనుగుణంగా పెరగాలి. పంట నష్టపోయిన రైతుకు పరిహారం సకాలంలో అందాలి.కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం నిందించుకోవడం కంటే రైతు సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా పనిచేయాలి. సాగునీరు, పంటల బీమా, నిల్వ సదుపాయాలు, మార్కెట్ వ్యవస్థ, కనీస మద్దతు ధర అమలు వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ అవసరం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, జాతీయ భద్రత, అంతర్జాతీయ ప్రతిష్ఠను ప్రధాన అంశాలుగా ముందుకు తీసుకెళ్తోంది. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ఉపాధి, ధరలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ సంస్థల పనితీరుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.పార్లమెంటులో ప్రజలకు సంబంధించిన చట్టాలు, ఆర్థిక విధానాలు, సంక్షేమ కార్యక్రమాలపై లోతైన చర్చలు జరగాలి. అధికార పక్షం ప్రతిపక్ష అభిప్రాయాలను గౌరవించాలి. ప్రతిపక్షం కూడా విమర్శలతో పాటు నిర్మాణాత్మక ప్రత్యామ్నాయాలను ప్రజల ముందుంచాలి. ప్రజాస్వామ్యానికి బలం సంస్థల స్వతంత్రతేభారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది.

శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలను నిర్వర్తించినప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది.ఎన్నికల వ్యవస్థపై నమ్మకం, న్యాయస్థానాల స్వతంత్రత, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికత, పత్రికా స్వేచ్ఛ, పౌరుల ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకం. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం రాజ్యాంగ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. అధికారంలో ఉన్నవారు ప్రశ్నలను స్వీకరించాలి. ప్రతిపక్షాలు కూడా ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతను కాపాడే బాధ్యతతో వ్యవహరించాలి.విమర్శను దేశ వ్యతిరేకతగా చూడకూడదు. అదే సమయంలో ఆధారాలు లేని ఆరోపణలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించకూడదు. ప్రజాస్వామ్యం అంటే కేవలం మెజారిటీ ఆధిపత్యం కాదు. భిన్నాభిప్రాయాలకు గౌరవం ఇవ్వడం కూడా.ప్రపంచ ఉద్రిక్తతల మధ్య భారత్‌కు కొత్త సవాళ్లుఅంతర్జాతీయ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు భారతదేశ ఆర్థిక, విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయి. పశ్చిమాసియాలో ఘర్షణలు, ఇంధన సరఫరా అంతరాయాలు, ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితి వంటి అంశాలు భారతదేశానికి సవాళ్లుగా మారాయి.అయితే ఈ పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థ కొంత స్థిరత్వాన్ని ప్రదర్శించిందని మూడీస్ తాజా అంచనా పేర్కొంది. చమురు, గ్యాస్ సరఫరా వనరులను విస్తరించడం వల్ల అంతర్జాతీయ ఇంధన సంక్షోభ ప్రభావాన్ని కొంతవరకు ఎదుర్కోగలిగిందని వివరించింది. అందువల్ల విదేశాంగ విధానంలో జాతీయ ప్రయోజనాలు, శాంతి, వాణిజ్య భద్రత, వ్యూహాత్మక స్వతంత్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచ శక్తులతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూనే దేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవాలి.ఢిల్లీలో కాలుష్యం.. అభివృద్ధి నమూనాకు హెచ్చరికదేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్రమైన సమస్యగా మారింది. నవంబర్ 12 ఉదయం ఢిల్లీ వాయు నాణ్యత సూచీ 321గా నమోదై అత్యంత పేలవమైన స్థాయిలో కొనసాగింది. దీపావళి అనంతరం కాలుష్యం తీవ్రత పెరగడం, వాహనాల పొగ, నిర్మాణ ధూళి, వ్యవసాయ వ్యర్థాల దహనం వంటి అంశాలు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. అభివృద్ధి పేరుతో పరిశ్రమలు, రహదారులు, భవనాలు నిర్మించడం అవసరమే. అయితే ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకోలేని పరిస్థితి వస్తే ఆ అభివృద్ధి ప్రయోజనాన్ని ప్రశ్నించాల్సిందే.పర్యావరణ పరిరక్షణను రాజకీయ వివాదంగా కాకుండా ప్రజారోగ్య సమస్యగా చూడాలి. నగర ప్రణాళిక, ప్రజా రవాణా, వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణపై ప్రభుత్వాలు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలి.సంక్షేమ పథకాలు అవసరమే.. స్వావలంబన మరింత ముఖ్యంపేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అవసరం. ఆహార భద్రత, వైద్య సహాయం, విద్య, గృహ నిర్మాణం, సామాజిక భద్రత వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచగలవు.అయితే సంక్షేమ పథకాలు ప్రజల అవసరాలను తీర్చడంతో పాటు వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి. ఉచిత సహాయం తాత్కాలిక ఉపశమనం ఇవ్వగలదు. స్థిరమైన ఆదాయం, ఉపాధి, విద్య, నైపుణ్యం మాత్రం దీర్ఘకాలిక భద్రతను అందిస్తాయి.గ్రామీణ భారతాన్ని విస్మరిస్తే దేశాభివృద్ధి అసంపూర్ణమేభారతదేశ అభివృద్ధిని మహానగరాల ఆధారంగా మాత్రమే అంచనా వేయలేం. గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడిన కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన ప్రభుత్వ విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడే ప్రాంతీయ అసమానతలు తగ్గుతాయి.

ప్రజల మధ్య విభేదాలు కాదు.. సామాజిక ఐక్యత అవసరంభారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వం. వివిధ మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన ప్రజలు కలిసి జీవించడం మన దేశ ప్రత్యేకత.రాజకీయ ప్రయోజనాల కోసం మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య అపనమ్మకాలు పెంచే ప్రయత్నాలు సమాజానికి మేలు చేయవు. ప్రజల మధ్య సామరస్యం దెబ్బతింటే దాని ప్రభావం ఆర్థిక కార్యకలాపాల నుంచి సామాజిక సంబంధాల వరకు విస్తరిస్తుంది.సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, చట్టం ముందు అందరికీ సమానత్వం అనే రాజ్యాంగ సూత్రాలను కాపాడాలి. బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తూనే సమాజంలో పరస్పర గౌరవాన్ని పెంపొందించాలి.దేశభక్తి అంటే ఇతరులపై ద్వేషం కాదు. దేశంలోని ప్రతి పౌరుడి గౌరవాన్ని కాపాడటమే నిజమైన దేశభక్తి.మీడియా బాధ్యత.. ప్రజలకు వాస్తవాలు అందించడందేశంలో రాజకీయ, సామాజిక పరిణామాలు వేగంగా మారుతున్న సమయంలో మీడియా బాధ్యత మరింత పెరిగింది. సోషల్ మీడియా ద్వారా సమాచారం క్షణాల్లో వ్యాపిస్తోంది. అదే వేగంతో తప్పుడు సమాచారం కూడా ప్రజలకు చేరే ప్రమాదం ఉంది.ప్రజలకు అవసరమైనది సంచలనాత్మక ఆరోపణలు కాదు. ఆధారాలతో కూడిన వాస్తవ సమాచారం. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం ఎంత అవసరమో, ప్రతిపక్షాల ఆరోపణలను పరిశీలించడం కూడా అంతే అవసరం.పత్రికలు ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. రైతు సమస్య, నిరుద్యోగి ఆవేదన, గ్రామీణ ప్రజల కష్టాలు, ప్రభుత్వ పథకాల అమలు, అవినీతి ఆరోపణలు, ప్రజాధన వినియోగం వంటి అంశాలపై నిరంతరం నిఘా ఉండాలి.ప్రజాస్వామ్యంలో మీడియా అధికారానికి ప్రచార సాధనం కాకూడదు. ప్రజలకు సమాచారాన్ని అందించే స్వతంత్ర వేదికగా నిలవాలి.



ఎం రవీందర్
7901503777


సిరిక్ టవర్‌పై అమెరికా దాడికి ప్రతీకారంగా బహ్రెయిన్‌లో ముందస్తు హెచ్చరిక రాడార్‌ను ధ్వంసం చేశామని ఇరాన్ వెల్లడి



ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ నవంబర్ 13, 2026న బహ్రెయిన్ దీవిలో అమెరికా ముందస్తు హెచ్చరిక రాడార్‌ను ధ్వంసం చేశామని ప్రకటించింది. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ టెలికమ్యూనికేషన్ టవర్‌పై అమెరికా దాడికి ప్రతీకారంగా చర్య తీసుకున్నామని తెలిపింది. గార్డ్స్ ఏరోస్పేస్ దళాలు రాడార్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని ప్రకటనలో పేర్కొంది. ఆ దాడి జరిగిన గంటలోనే చర్య చేపట్టినట్లు గార్డ్స్ వెల్లడించింది. ఇరాన్ గార్డ్స్ దాడిని అమెరికాకు తీవ్రమైన హెచ్చరికగా అభివర్ణించింది. హార్ముజ్ జలసంధిలో వైమానిక చర్యలు, చమురు అక్రమ రవాణా ఆపాలని కోరింది. పునరావృత ఉల్లంఘనలు జరిగితే సరిహద్దులు లేని ఘర్షణకు వైమానిక దళం అప్రమత్తంగా ఉంటుందని హెచ్చరించింది. అమెరికా సైన్యం ఇటీవల దక్షిణ ఇరాన్‌లో పరిమిత వైమానిక దాడులు చేసింది. ఖెష్మ్ దీవి, జలసంధి సమీపంలోని దక్షిణ ఇరాన్ ప్రాంతాలు అమెరికా దాడులకు గురయ్యాయి. ఆ చర్యలు రక్షణాత్మక స్వభావం కలిగినవని అమెరికా సైన్యం తెలిపింది. సముద్ర రవాణాకు ఇరాన్ గార్డ్స్ ముప్పుగా మారిందని అమెరికా పేర్కొంది. గార్డ్స్ ముప్పులను నిర్వీర్యం చేయడమే దాడుల లక్ష్యమని వివరించింది. అక్టోబర్ 1న హార్ముజ్ జలసంధిలో సముద్ర దాడులు రికార్డు స్థాయికి పెరిగాయి. దాదాపు మూడు డజన్ల ట్యాంకర్లు దాడులకు గురయ్యాయి. నవంబర్ తొలి వారంలో కనీసం ఆరు నౌకలపై దాడులు జరిగాయని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ తెలిపింది. జలసంధి మూసివేసినట్లు ఇరాన్ గార్డ్స్ చెబుతోంది. వాణిజ్య నౌకలు రాకపోకలు సాగించేందుకు దక్షిణ మార్గాన్ని తెరిచామని అమెరికా నౌకాదళం ప్రకటించింది. ఇరాన్ నౌకాశ్రయాలపై ఇనుపపట్టు దిగ్బంధనం కొనసాగుతుందని నౌకాదళం తెలిపింది. ఖతార్ మధ్యవర్తిత్వం చేసిన దౌత్య ప్రయత్నాలు పురోగతి సాధించలేదు. ఆ పరిణామాల తరువాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్‌ను ఇరాన్ చర్చల నుంచి తప్పించారు. ట్రంప్ ఇరాన్‌తో ఒప్పందం అమెరికాకు అవసరం లేదని ప్రకటించారు. అంతకుముందు వాల్ స్ట్రీట్ జర్నల్, వాన్స్ ఇరాన్ అగ్ర భద్రతాధికారితో ప్రత్యక్ష చర్చలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. జలసంధి తెరవడానికి దిగ్బంధనం తొలగింపు, ఆస్తుల విడుదల, యుద్ధ నష్టపరిహారం కావాలని ఇరాన్ కోరుతోంది. అణు అంశాన్ని మళ్లీ చర్చల పట్టికపైకి తేవాలని కూడా ఇరాన్ పేర్కొంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరాన్ డిమాండ్లను అవాస్తవికంగా అభివర్ణించారు. నవంబర్ 3 ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘోర పరాజయం తరువాత ట్రంప్ వైఖరిలో మార్పు కనిపించింది. నవంబర్ 10న తక్షణ సైనిక విస్తరణ ఉండదని ట్రంప్ సంకేతమిచ్చారు. అయితే నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతుందని, ప్రస్తుత స్థితిని ఛేదిస్తామని ఇరాన్ తెలిపింది.

ఎన్విడియా వ్యవహారంపై లుట్నిక్ కాంగ్రెస్ ముందు స్వచ్ఛంద సాక్ష్యం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనకు ఎన్విడియా అధిపతి జెన్సెన్ హువాంగ్ వ్యవహారంపై ఏం తెలుసో అమెరికా చట్టసభ్యులు స్పష్టత కోరుతున్నారు



వాషింగ్టన్‌లో నవంబర్ 12న లుట్నిక్ కాంగ్రెస్ ముందు హాజరవుతారు. ఎన్విడియా వివాదంపై వాణిజ్య కార్యదర్శి హోవర్డ్ లుట్నిక్ సాక్ష్యం ఇవ్వనున్నారు. బ్యాంకింగ్ కమిటీ ప్రశ్నలకు ఆయన స్వచ్ఛందంగా సమాధానమిస్తారు. లుట్నిక్ ప్రతినిధి క్రిస్టెన్ ఐకమర్ ఈ విషయాన్ని ఎన్‌బీసీ న్యూస్‌కు తెలిపారు. ఎన్విడియా వ్యవహారంపై అమెరికా చట్టసభ్యులు స్పష్టత కోరుతున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనకు ఏం తెలుసో చట్టసభ్యులు తెలుసుకోవాలనుకుంటున్నారు. ఎన్విడియా అధిపతి జెన్సెన్ హువాంగ్ వ్యక్తిగత సంబంధాలపై ప్రశ్నలు తలెత్తాయి. ఆ సంబంధాల్లో ఒక మహిళ చైనా కోసం గూఢచర్యం చేసిందని అనుమానిస్తున్నారు. లుట్నిక్‌కు సంబంధించిన విచారణలో జాతీయ భద్రత అంశం కీలకంగా మారింది. వాణిజ్య శాఖ కంపెనీల భద్రతా ముప్పులను సమీక్షించాల్సి ఉంది. ఆ సమీక్షకు ముందే ట్రంప్ పరిపాలన ఎన్విడియాకు అనుమతి ఇచ్చింది. చైనాకు అధునాతన చిప్‌ల విక్రయానికి ఆ అనుమతి వర్తించింది. అమెరికా, బీజింగ్ సాంకేతిక ఆధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. అత్యాధునిక సిలికాన్ చిప్‌ల ఎగుమతిని అమెరికా పరిమితం చేస్తోంది. ఈ నేపథ్యంలో లుట్నిక్ పాత్రపై పరిశీలన పెరిగింది. కృత్రిమ మేధ నమూనాల శిక్షణకు ఎన్విడియా చిప్‌లు ఉపయోగపడతాయి. ఆ నమూనాలను నడపడానికి కూడా చిప్‌లు అవసరమవుతాయి. ప్రపంచంలోని అత్యంత విలువైన సంస్థల్లో ఎన్విడియా ఒకటి. కృత్రిమ మేధ విస్తరణలో హువాంగ్ కీలక వ్యక్తిగా ఎదిగారు. రెండు వివాహేతర సంబంధాల వెల్లడికి తరువాత ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. సందేహిత గూఢచారి ఆలిస్ హువాంగ్‌తో ఒక సంబంధం ఉంది. ఆలిస్‌కు జెన్సెన్ హువాంగ్‌తో కుటుంబ సంబంధం లేదని సమాచారం. అమెరికా నిఘా వర్గాలు ఆలిస్‌ను చైనా గూఢచారిగా అనుమానిస్తున్నాయి. హువాంగ్ తన భార్యకు నమ్మకంగా ఉండలేదని అంగీకరించారు. అయితే ఆరోపణలతో కూడిన సంబంధం వివరాలను వెల్లడించలేదు. మరో ఉద్యోగితోనూ హువాంగ్‌కు సంబంధం ఉందని వర్గాలు తెలిపాయి. ఆ ఉద్యోగి కింబర్లీ పావెల్‌గా గుర్తించారు. పావెల్ ఎన్విడియా ఆరోగ్య సంరక్షణ విభాగం ఉపాధ్యక్షురాలు. ఈ రెండు మహిళల పేర్లు ఇప్పటివరకు బహిర్గతమయ్యాయి. వ్యవహారం కారణంగా సంస్థ నాయకత్వంపై ఒత్తిడి పెరిగింది. సెనేట్ బ్యాంకింగ్ కమిటీ అధ్యక్షుడు టిమ్ స్కాట్ లుట్నిక్‌ను కోరారు. జాతీయ భద్రతా ఆందోళనలపై బహిరంగ విచారణకు హాజరుకావాలని కోరారు. హువాంగ్‌ను కూడా కమిటీ ముందు సాక్ష్యం ఇవ్వాలని స్కాట్ అభ్యర్థించారు. లుట్నిక్ హాజరు ద్వారా వాణిజ్య శాఖ పాత్రపై ప్రశ్నలు చర్చకు రానున్నాయి.

డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిపక్షానికి సమాచారం లేదు: ప్రియాంక

ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ప్లాన్ చేస్తోందన్న వార్తలపై ఆమె స్పందన



వాయనాడ్ (కేరళ) కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా శుక్రవారం (నవంబర్ 13, 2026) మాట్లాడారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లును ఆమోదించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం గురించి ప్రతిపక్షాలకు సమాచారం ఇవ్వలేదని ఆమె చెప్పారు. ప్రియాంక తన నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇది బుధవారం (నవంబర్ 11, 2026) ప్రారంభమైన నాలుగు రోజుల పర్యటనలో భాగం. ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ప్లాన్ చేస్తోందన్న వార్తలపై విలేకరుల ప్రశ్నలకు ఆమె స్పందించారు. ఈ చట్టంపై చర్చించేందుకు సమావేశం ఉండవచ్చని వార్తలు సూచించాయి. "వారు మమ్మల్ని సంప్రదించలేదు. ప్లాన్ చేస్తున్నారో లేదో నాకు తెలియదు. ఇప్పటివరకు నాకు ఎలాంటి సమాచారం లేదు," అని ఆమె అన్నారు. ప్రభుత్వ వర్గాలు కేంద్రానికి అవసరమైన దానికంటే కనీసం ఇంకో అదనపు ఓట్లు ఉన్నాయని నమ్మకంగా ఉన్నట్లు చెప్పాయి. ప్రతిపక్షాల నిరసనలపై ప్రశ్నించగా, అభిప్రాయం వ్యక్తం చేసినవారిని అణచివేస్తున్నారని ప్రియాంక ఆరోపించారు. ఆమె మాటల్లో, ఇలాంటి పరిస్థితి గత కొన్ని నెలలుగా కనిపిస్తోందని చెప్పారు. ప్రభుత్వం సమావేశ తేదీలు లేదా వ్యవధిని ఇంకా వెల్లడించలేదని వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై మరిన్ని వివరాలు ఇంకా అందుబాటులో లేవు.

ట్రంప్ ఇరాన్ ఒప్పందాన్ని తిరస్కరించారు

వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో ఒప్పందాన్ని తిరస్కరించారు. అమెరికాకు ఇరాన్‌తో ఎలాంటి ఒప్పందం అవసరం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు కొత్త బాధ్యత అప్పగించినట్లు చెప్పారు. ఇరాన్‌తో చర్చల ప్రయత్నాలను పక్కనపెట్టి దర్యాప్తులపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. డెమోక్రాట్ల పాలనలోని రాష్ట్రాల్లో అవినీతి, నేరాలను పరిశీలించాలని సూచించారు. మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన సమయంలో ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనతో అమెరికా పరిపాలనలో విభిన్న సంకేతాలు కనిపించాయి. ఇరాన్‌తో చర్చలను మళ్లీ ప్రారంభించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో అధ్యక్షుడు ఒప్పందం అవసరం లేదని ప్రకటించారు. ట్రంప్ ఈ విషయాన్ని ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మిన్నెసోటా, కాలిఫోర్నియా, ఇల్లినాయిస్ రాష్ట్రాలను ఆయన ప్రస్తావించారు. ఆ రాష్ట్రాల్లో ఆర్థిక అక్రమాలు, నేరాలపై వాన్స్ దృష్టి పెట్టాలని కోరారు. ఈ రాష్ట్రాల్లో ప్రతి నెలా బిలియన్ల డాలర్ల ప్రభుత్వ నిధులు దొంగిలిస్తున్నారని ట్రంప్ ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలకు మద్దతుగా ఎలాంటి రోస ఆధారాలను ఆయన బహిరంగపరచలేదు. ఇరాన్ అంశంలో అమెరికా చాలా బలమైన స్థితిలో ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌కు చెందిన వందల బిలియన్ల డాలర్ల ఆస్తులు అమెరికా వద్ద ఉన్నాయని చెప్పారు. హార్ముజ్ జలసంధిపై కూడా అమెరికా నియంత్రణ ఉందని ట్రంప్ అన్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక తర్వాత ట్రంప్ తాజా ప్రకటన వెలువడింది. ఇరాన్‌తో కొత్త చర్చల బాధ్యత వాన్స్‌కు అప్పగించారని ఆ నివేదిక పేర్కొంది. వాన్స్ అక్టోబర్‌లో మొహ్సిన్ రెజాయ్‌కు లేఖ రాశారని తెలిపింది. సమావేశం కోరుతూ వాన్స్ ఆ లేఖ పంపినట్లు నివేదిక వివరించింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి రెజాయ్ ఈ విషయాన్ని అందుకున్నారు. అయితే సమావేశానికి తేదీ ఇంకా ఖరారు కాలేదని రెజాయ్ స్పష్టం చేశారు. అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్ పాత్ర పరిమితమైనట్లు వార్తలు వచ్చాయి. జారెడ్ కుష్నర్ పాత్ర కూడా గతంతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం. చర్చల ప్రయత్నాలు, అధ్యక్షుడి బహిరంగ వైఖరి మధ్య వ్యత్యాసం ప్రశ్నలు రేకెత్తించింది. ఇరాన్ బసీజ్ సంస్థ అధిపతి హొసైన్ తాయెబ్ ఏడు షరతులు ప్రకటించారు. ఆ షరతులు అంగీకరిస్తేనే చర్చల రూపురేఖలు నిర్ణయిస్తామని చెప్పారు. చర్చల అజెండాను కూడా అప్పుడే ఖరారు చేస్తామని తాయెబ్ తెలిపారు. అమెరికా రెండు లేదా ఏడు రోజుల గడువు పెట్టినా ప్రభావం ఉండదని తాయెబ్ అన్నారు. ఇరాన్ వ్యూహం మారదని ఆయన స్పష్టం చేశారు. హార్ముజ్ జలసంధిని శక్తి సమతుల్యతకు కీలక ఆయుధంగా తాయెబ్ అభివర్ణించారు. రెండు దేశాల సహనశక్తే ఈ ఘర్షణలో నిర్ణాయకమవుతుందని చెప్పారు. దీర్ఘకాలం పోరాటం కొనసాగించే సామర్థ్యానికి ప్రాధాన్యం ఉంటుందని తాయెబ్ పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిలో నాలుగు చమురు ట్యాంకర్లకు పేలుళ్ల అనంతరం మంటలు అంటుకున్నాయి. నిషేధిత సముద్ర ప్రాంతం నుంచి బయటపడేందుకు నౌకలు ప్రయత్నించాయని ఇరాన్ సైన్యం తెలిపింది. ముందస్తు హెచ్చరికలను అవి పట్టించుకోలేదని సైన్యం ఆరోపించింది. నిషేధిత మార్గంలో ప్రయాణం కొనసాగించడంతో సముద్ర మైన్లు తాకాయని పేర్కొంది. ప్రభావిత నౌకల్లో రెండు సూపర్‌ట్యాంకర్ తరగతికి చెందినవని ఐఆర్‌జీసీ తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి. యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ మాత్రం భిన్న వివరాలు వెల్లడించింది. గుర్తుతెలియని క్షిపణులతో నౌకలపై దాడులు జరిగాయని సంస్థ తెలిపింది. హోర్ముజ్ జలసంధి ప్రపంచ సముద్ర వాణిజ్యానికి కీలక మార్గంగా ఉంది. అక్కడ సైనిక చర్యలు ప్రపంచ చమురు సరఫరాను ప్రభావితం చేయవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని సమాచారం. ఇరాన్‌తో ఘర్షణతోపాటు మెక్సికోపై ట్రంప్ మరో హెచ్చరిక చేశారు. అక్రమ వలసలను అడ్డుకోకపోతే రెట్టింపు సుంకాలు విధించవచ్చని ఆయన అన్నారు. టెక్సాస్‌లో డెమోక్రాట్ల విజయం తర్వాత వేలాది మెక్సికన్లు అమెరికా సరిహద్దుకు చేరారని ట్రంప్ ఆరోపించారు. టెక్సాస్ కొత్త గవర్నర్ గీనా హినోజోసాను ఉదారవాదిగా అభివర్ణించారు. ఆమె విధానాలపై కూడా ట్రంప్ ప్రశ్నలు లేవనెత్తారు. సరిహద్దులో బోర్డర్ పెట్రోల్ మోహరింపును పెంచుతున్నామని చెప్పారు.

ఆటో రిక్షా కార్మికులకు 2,000 ఇళ్లు



అలోంగ్ — ఈ ప్రాంతంలోనే ఆటో రిక్షా కార్మికులకు ప్రత్యేకంగా సరసమైన గృహ పథకాన్ని చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE) పరిధిలోని ఇందిరమ్మ గృహ సముదాయాల తరహాలో ఈ ఫ్లాట్లు నిర్మించనున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల నాలుగు ప్రాంతాల్లో మొత్తం 2,000 ఆర్థికంగా బలహీన వర్గాల (EWS) గృహాల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ప్రతి ప్రాంతంలో 500 ఇళ్లు నిర్మించనున్నారు. నాగోల్‌లోని బండ్లగూడ (ఎల్‌ఐజీ కాలనీ), గండంగూడ, పెట్బషీరాబాద్, జల్‌పల్లి లేదా లక్ష్మీగూడలో ఈ గృహాలు రానున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వు (జీ.ఓ.) ప్రకారం ఈ సొసైటీలకు 'ఆటో నగర్ కాలనీ' అనే పేరు పెట్టనున్నారు. ఈ ఉత్తర్వు శుక్రవారం, నవంబర్ 13, 2026న జారీ అయ్యింది. ఇందిరమ్మ ఇండ్ల మార్గదర్శకాలు, లబ్ధిదారుల అర్హత, ఆర్థిక సహాయం, రిజర్వేషన్లు, ఎంపిక, కేటాయింపు విధానాలను ఈ పథకానికి వర్తింపజేయనున్నారు. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆటో రిక్షా కార్మికులై ఉండాలనే షరతు విధించారు. ఈ పథకానికి సూచిత ప్రాజెక్టు వ్యయం ₹220 కోట్లుగా అంచనా వేశారు. భూమి లభ్యత, స్థల అనుకూలత, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు, ఆర్థిక ప్రతిపాదనలు సమర్పించాలని గృహనిర్మాణ బోర్డును ఆదేశించారు. ఈ నాలుగు గృహ సముదాయాల అంచనా వ్యయం ₹220 కోట్లు. రెవెన్యూ మరియు గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టును తెలంగాణ గృహనిర్మాణ బోర్డు ద్వారా అమలు చేస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాంతాల్లో భూమి లభ్యత, సాంకేతిక అవసరాలు, భౌగోళిక అనుకూలతను పరిశీలించి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని బోర్డును ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అర్హులైన ఆటో రిక్షా కార్మికులకు త్వరగా ఇళ్లు అందేలా ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఇందిరమ్మ గృహ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ₹5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి చెప్పారు. ఇల్లు పేద కుటుంబాలకు గౌరవం, ఆర్థిక భద్రత, భవిష్యత్తుపై నమ్మకాన్ని ఇస్తుందన్నారు. నిర్దిష్ట వృత్తి వర్గాల గృహ అవసరాలను తీర్చేందుకే ఆటో నగర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ పేద కుటుంబానికి ఇల్లు వచ్చే వరకు ప్రయత్నాలు కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు.

ఇరాన్ బెదిరింపులతో బెస్సెంట్ నివాసం మార్పు

మిలన్ ఏదితిఓన్ న్యూస్ డెస్క్



వాషింగ్టన్, డీసీ [అమెరికా], నవంబర్ 13: అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ తనకు ఇరాన్ నుంచి మరణ బెదిరింపులు రావడంతో సీక్రెట్ సర్వీస్ సూచనల మేరకు తన వాషింగ్టన్ నివాసం నుంచి ఒక సైనిక స్థావరానికి మారినట్లు ధృవీకరించారు. ఈ సందర్భంగా ఆయన బెహ్రోన్ నాయకత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తన ఇంటి స్థానాన్ని తెలిపే ఫోటోను ప్రచురించినందుకు వాల్ స్ట్రీట్ జర్నల్‌ను కూడా ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సీఎన్‌బీసీతో ఇంటర్వ్యూలో బెస్సెంట్ మాట్లాడుతూ తనకు, ఇతర కేబినెట్ సభ్యులకు ఇరాన్ మరణ బెదిరింపులు చేసిందని చెప్పారు. ఈ బెదిరింపులు, 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరుతో ఇరాన్‌పై అమలవుతున్న ఆర్థిక ఒత్తిడి ప్రచారం ప్రభావం చూపుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచారం పనిచేస్తోందని, అందుకే ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయని ఆయన వివరించారు. తాము భయపడబోమని బెస్సెంట్ స్పష్టం చేశారు. ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్ పనిచేస్తోందన్న విషయాన్ని ఇది సూచిస్తుందని ఆయన అన్నారు. పర్షియన్ గల్ఫ్‌లో మోహరించిన అమెరికా సైనికులు ఎదుర్కొంటున్న ప్రమాదాలతో బెస్సెంట్ తన పరిస్థితిని పోల్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కూడా నిరంతరం మరణ బెదిరింపులు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. గల్ఫ్‌లో ఉన్న ధైర్యవంతులైన సైనికుల కంటే తాను ఎందుకు భయపడాలని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక ఒంటరితనం పెరుగుతున్న కొద్దీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రమాదకరంగా మారుతోందని బెస్సెంట్ అన్నారు. ఆయన ఒక ప్రమాదకరమైన, మూలకు నెట్టబడిన జంతువులా ప్రవర్తిస్తోందని కూడా పోల్చారు. ఐఆర్‌జీసీ ఇంకా ఎలా స్పందిస్తుందో అనే ఆందోళనలు ఈ వ్యాఖ్యల్లో కనిపించాయి. ఈ పరిస్థితిని ఆయన అమెరికా విధానం ఫలితమని వివరించారు. సైనిక స్థావరంలోకి మారినట్లు ధృవీకరిస్తూనే, జార్జ్‌టౌన్‌లోని తన ఆస్తి ఫోటోను ప్రచురించి తన భద్రతకు ముప్పు కలిగించారని బెస్సెంట్ వాల్ స్ట్రీట్ జర్నల్‌పై ఆరోపణలు చేశారు. ఆయన ఆ ఇంటిని కొనుగోలు చేసిన రోజే ఫోటో ప్రచురించారని ఆయన చెప్పారు. దాని స్థానాన్ని ప్రచురించవద్దని తన బృందం అభ్యర్థించినా ఎడిటర్ పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఇది అత్యంత బాధ్యతారహితమైన, ప్రమాదకరమైన చర్య అని బెస్సెంట్ విమర్శించారు. ఇలాంటి పనులు ఆగిపోవాలని కూడా ఆయన అన్నారు. ఫోటోలో జియోలొకేషన్ సమాచారం ఉండటంతో ఇంటి స్థానం సులభంగా గుర్తించగలిగేలా ఉందని నివేదికలు సూచించాయి. ఇరాన్ నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందన్న ఆరోపణల నేపథ్యంలో బెస్సెంట్ ఈ వారం ప్రారంభంలో వాషింగ్టన్, డీసీలోని తన నివాసం నుంచి అమెరికా సైనిక స్థావరానికి మారినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ఈ వ్యాఖ్యలకు ముందు, గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధికారులను లక్ష్యంగా చేసుకుంటే ఇరాన్‌కు తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బాధ్యులు "ఇక ఉనికిలో ఉండరు" అని ఆయన అన్నారు. ఒక ఫోన్ ఇంటర్వ్యూలో ఇరాన్ ఒక అమెరికా అధికారిని చంపితే వాషింగ్టన్ ఏమి చేస్తుందో అని అడిగినప్పుడు ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. బెస్సెంట్ వంటి అధికారులపై దాడి జరిగితే ఇదే జరుగుతుందని ఆయన సూచించారు. ఇరాన్ ప్రస్తుత నాయకత్వం అధికారంలో కొనసాగితే అది తన ఓటమే అవుతుందని ట్రంప్ చెప్పారు. ఇరాన్ పాలకులను ఆయన "ఐరన్ క్రేజీలు" అని వ్యాఖ్యానించిన సందర్భంలో ఈ ప్రశ్న వచ్చింది. "అవును, అది ఓటమే అవుతుంది" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై మరింత సైనిక చర్య అవసరమైతే వెనుకాడనని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా మిత్రదేశాలను, నౌకలను బెదిరించకుండా ఆపడానికి బలప్రయోగం చేయడానికి తనకు సంకోచం లేదని ఆయన అన్నారు. "అసలు సంకోచం లేదు" అని ఆయన సమాధానమిచ్చారు. ఇరాన్‌పై అమెరికా కార్యకలాపాల్లో పురోగతి ఉందని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ చమురు వెలికితీస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా ప్రస్తుత హార్ముజ్ జలసంధిని నియంత్రిస్తోందని కూడా ఆయన వివరించారు.

మతమార్పిడి చట్టం రద్దుపై కాంగ్రెస్ నేత స్పష్టత, మైనారిటీల ఆందోళన



బెంగళూరులో కెపిసిసి అధ్యక్షుడు బికె హరిప్రసాద్ గురువారం మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వం మతమార్పిడి నిరోధక చట్టాన్ని 2022కు ముందున్న రూపంలోకి తిరిగి తీసుకువస్తుందని చెప్పారు. మునుపటి బీజేపీ ప్రభుత్వం చేసిన సవరణలను వెనక్కి తీసుకుంటామన్న ఎన్నికల హామీని అమలు చేయాలన్న కాంగ్రెస్ ఉద్దేశాన్ని ఇది సూచిస్తోంది. ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది, ఎందుకంటే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా బహిరంగ ప్రకటన చేయలేదు. దళిత, మైనారిటీ సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వం సవరించిన చట్టాన్ని ఉపసంహరించుకుంటామన్న హామీని తప్పిందని ఆరోపించడంపై ఆయన స్పందించారు. "పార్టీ చేసిన కట్టుబాటును మేము నెరవేరుస్తాం. 2022కు ముందున్న మతమార్పిడి నిరోధక చట్టాన్ని తిరిగి తెస్తాం," అని హరిప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ కులం లేదా మతం ఆధారంగా ఏర్పడలేదని ఆయన చెప్పారు. "కాంగ్రెస్ మొత్తం భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహిస్తుంది, మేము అన్ని అభిప్రాయాలను వింటాం," అని ఆయన అన్నారు. బీజేపీని మతతత్వ పార్టీగా పిలుస్తారా అని అడిగినప్పుడు, పార్టీ మొత్తాన్ని మతతత్వంగా పేర్కొనలేమని, అయితే దానిలోని కొందరు సభ్యులు అలా ఉన్నారని అన్నారు. "బీజేపీలా మేము అబద్ధాలు ప్రచారం చేయం, మతతత్వానికి పాల్పడం. మతపరమైన ద్వేషాన్ని పెంచేవారు వారే," అని ఆయన ఆరోపించారు. కర్ణాటక ప్రొటెక్షన్ ఆఫ్ రైట్ టు ఫ్రీడమ్ ఆఫ్ రిలిజియన్ చట్టం ప్రవేశపెట్టినప్పటి నుంచి మైనారిటీ సంఘాల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. బెంగళూరు ఆర్చ్‌బిషప్ పీటర్ మచాడో, పలు వేదికలు దానిని రద్దు చేయాలని కోరాయి. ఇటీవల అక్టోబర్ 30న బెంగళూరు ఆర్చ్‌డయోసిస్, కర్ణాటక రాజ్య ముస్లిం ఓకూట కన్వీనర్ మొహమ్మద్ యాహ్యా దామూడి సంయుక్త ప్రకటన జారీ చేసి, చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయితే విశ్వహిందూ పరిషత్ ఈ డిమాండ్‌ను వ్యతిరేకించి, ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చట్టాన్ని ఉపసంహరించవద్దని కోరింది. గురువారం ముస్లిం, క్రైస్తవ సమాజాల సభ్యులు ఫ్రీడమ్ పార్క్ వద్ద ప్రదర్శన నిర్వహించి, మతమార్పిడి నిరోధక, గోవధ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొదటిది మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తుందని, రెండవది జీవనోపాధి హక్కును ప్రభావితం చేస్తుందని వారు వాదించారు. మచాడో నేతృత్వంలోని 'కర్ణాటకలోని మైనారిటీలు, అణగారిన వర్గాల గళం' బ్యానర్ కింద ఆందోళనకారులు సీఎం కార్యాలయానికి మెమోరాండం సమర్పించారు.

నిబంధనలు పట్టని నిర్లక్ష్యం.. బైక్ పై ఐదుగురు ప్రయాణం

అవగాహన కల్పించి, తల్లిదండ్రులకు హితబోధ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి



సూర్యాపేట, నవంబర్ 14 : వుదయం ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలో ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న విషయాన్ని గుర్తించిన పట్టణ ట్రాఫిక్ పోలీసులు వారిని అడ్డుకుని, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకే ద్విచక్ర వాహనంపై పరిమితికి మించి ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల వాహనదారులతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.మరోసారి ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు.యువత, విద్యార్థులు సరదా కోసం చేసే నిర్లక్ష్యపు ప్రయాణాలు ప్రాణాల మీదకు తెస్తాయని, తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాల ను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా: కలెక్టర్



నల్గొండ:

పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం, విషయ పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పుస్తకం మనకు అమ్మ లాంటిదని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. షార్ట్‌కట్ చదువులకు స్వస్తి పలికి, పుస్తకాలను పూర్తిగా చదవడం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, విశ్లేషణ సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో డిజిటల్ పుస్తకాలు, ఆన్‌లైన్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలనిసూచించారు. జిల్లాలో గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 కేటగిరీల్లో మొత్తం 23 గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ మిషన్ ద్వారా పాఠకులకు మరిన్ని పుస్తకాలు, విజ్ఞాన వనరులను అందుబాటులోకి తీసుకురావచ్చని చెప్పారు. గ్రంథాలయాల్లో పుస్తకాల సంఖ్యను పెంచడంతో పాటు డిజిటల్ సదుపాయాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు. సంప్రదాయ పుస్తకాలతో పాటు డిజిటల్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలని, పుస్తక పఠనం ద్వారా ప్రతి ఒక్కరూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాధ వినోద్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, గ్రంథాలయ అధికారి ఎస్. వేణుగోపాలచార్యులు, ఆర్. కుసుమశ్రీ, రాజేష్, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు అండగా నూతన వసతి గృహాలు

సూర్యాపేటలో బాల సదనం, శిశు గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్



సూర్యాపేట, నవంబర్ 14 : వుదయం ప్రతినిధి

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల సదనం, శిశు గృహాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాల్లో ఏర్పాటు చేసిన శిశు గృహాలు, రెండు బాల సదనాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఇందులో భాగంగా సూర్యాపేటలోని కేంద్రాలను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులన్నారు. అనాథ, నిరాశ్రయ పిల్లలకు మెరుగైన వసతి, విద్య, వైద్యం, సంరక్షణ అందించడంలో బాల సదనాలు, శిశు గృహాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చిన్నారుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ హరి సింగ్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ రమణారావు, సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్, బాల సదనం సూపరింటెండెంట్ అక్షిత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, సఖీ సెంటర్, మిషన్ శక్తి ప్రతినిధులు, చిన్నారులు పాల్గొన్నారు.

బాలలు అందరికీ ఆదర్శంగా ఎదగాలి! : కలెక్టర్

అసుంత నిలయంలో ఘనంగా బాలల దినోత్సవం

బాలికలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహపరిచిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, నవంబర్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :

చిన్నారులు తమకు తామే రోల్ మోడల్‌గా నిలవడమే కాకుండా ఇతరులకు సైతం స్ఫూర్తినిచ్చేలా ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆకాంక్షించారు. శనివారం రోజున సుబేదారిలోని అసుంత నిలయం చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారులు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తనిఖీలకు వచ్చే అధికారులను స్నేహితులుగా భావించి, తమ సమస్యలను నిర్భయంగా వారి దృష్టికి తీసుకురావాలని చెప్పారు. బాల్య వివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. బాలికలతో కలెక్టర్ స్టెప్పులు..వేడుకల సందర్భంగా చిన్నారులు కోరడంతో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ వారితో కలిసి ఉత్సాహంగా నృత్యం చేశారు. కలెక్టర్ తమతో కలిసి స్టెప్పులేయడంతో బాలికలు ఆనందంతో కేరింతలు కొట్టారు.

అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద చిన్నారులతో కలెక్టర్ ఫోటోలు దిగి, నిలయంలోని వసతులను పరిశీలించారు. బాలల హక్కుల వారోత్సవాల ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించడంతో పాటు క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ అనిల్ చందర్ రావు, మాజీ ఛైర్‌పర్సన్లు మండల పరశురాములు, అనితా రెడ్డి, ఇన్‌ఛార్జి డీసీపీఓ ఎస్. ప్రవీణ్ కుమార్, ఫాదర్ కోషి, సిస్టర్ సహాయ, అవంతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి- జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి.ప్రేమలత

పిల్లలకు స్నేహపూర్వక గ్రామాల నిర్మాణమే బాలల సభల ప్రధాన లక్ష్యం

"బాల్య వివాహ రహిత గ్రామంగా" శివపురం పంచాయతీ ప్రకటనజిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత



ములుగు, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు శనివారం చిన్నబోయినపల్లి, శివపురం గ్రామ పంచాయతీలలో గ్రామ బాలల సభలు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలకు జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లలకు స్నేహపూర్వకమైన గ్రామాలను నిర్మించడమే గ్రామ బాలల సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల సంరక్షణ, పోషణ, విద్య, ఆరోగ్యం కోసం గ్రామస్థాయి నుంచే సమిష్టి కృషి అవసరమన్నారు. వివక్ష, హింస, వేధింపులు లేని సురక్షిత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.గత ఏడాది కాలంగా ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాని కారణంగా శివపురం గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామంగా" తీర్మానించి ప్రకటించారు. అనంతరం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ, చిన్నారులు సురక్షిత స్పర్శ (Safe Touch), అసురక్షిత స్పర్శ (Unsafe Touch) మధ్య తేడాను గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఆపద ఎదురైనా భయపడకుండా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు. చిన్న బోయినపల్లి సర్పంచ్ నాగార్జున, శివపురం సర్పంచ్ జబ్బ సరోజన మాట్లాడుతూ బాలల సమగ్ర అభివృద్ధి, విద్య, భద్రతకు గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు. అనంతరం చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల, గోగుపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి పాల్గొని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట నియోజకవర్గంలో 1,187 మందికి చేయూత పించన్ల పంపిణీ



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 14

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు చెందిన మొత్తం 1,187మందికి చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 133 మంది గీత కార్మికులు, 130 మంది ఒంటరి మహిళలు, 638 మంది వితంతువులకు నెలకు రూ.2,016 చొప్పున, 286 మంది దివ్యాంగులకు నెలకు రూ.4,016 చొప్పున పింఛన్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు అండగా నిలవడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. చేయూత పింఛన్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరూ పింఛన్‌కు దూరం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల వారీగా పరిశీలించి అర్హులందరికీ పింఛన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే చేయూత పింఛన్ల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ గంధం నరేందర్, ఆర్డీవో ఉమారాణి, డీఆర్డీవో నాగపద్మజ, తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, సంబంధిత వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వ్యర్థాలతో సేంద్రీయ ఎరువుల తయారీ.. చేపలతో వివిధ రకాల పచ్చళ్ల ఉత్పత్తులు

గొర్రెకుంటలో ప్రదర్శన మేళాను సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి, కలెక్టర్



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 14:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో చేపల వ్యర్థాలతో తయారు చేస్తున్న సేంద్రీయ ఎరువులు, చేపలతో తయారు చేస్తున్న వివిధ రకాల పచ్చళ్ల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన మేళాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, చేపల వ్యర్థాలను ఉపయోగించి సేంద్రీయ ఎరువుల తయారీ విధానం, చేపలతో తయారు చేస్తున్న వివిధ రకాల పచ్చళ్ల ఉత్పత్తుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళా సంఘాల సభ్యులు చేపడుతున్న ఈ వినూత్న ఉత్పత్తుల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విశ్వవ్యాప్త విజ్ఞాన భాండాగారాలు- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి




మహబూబాబాద్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):

విద్యాభివృద్ధికి, విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు విశ్వవ్యాప్త విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేడుకలను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవి, చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సామాజిక స్పృహను పెంపొందించే కేంద్రాలుగా పనిచేస్తున్నాయన్నారు. నేటి డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనంతో లభించే విజ్ఞానంతోనే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు 'మానవ జీవన విధానం (నాడు - నేడు)' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, కౌన్సిలర్లు బొల్లు రాజు, అంబాల శివకుమార్, నాయకులు గుగులోత్ రమేష్, అజ్మీరా సురేష్ నాయక్, చిదిరాల జ్ఞానేశ్వర్, నీరుటి లక్ష్మీనారాయణ, మందుల రఘు, జీలుగుల భాస్కర్ యాదవ్, బల్లెం చంటి, గందు కార్తీక్, సిబ్బంది భూలక్ష్మి, యాదమ్మ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తప్పిదాలను సరిదిద్దుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలి: న్యాయమూర్తులు

బాలల హక్కుల రక్షణ, పునరావాసానికి ప్రాధాన్యతనివ్వాలి

బాలుర పరిశీలన గృహంలో బాలల దినోత్సవ వారోత్సవాలు



వరంగల్ లీగల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) :

బాలల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని వరంగల్‌లోని బాలుర పరిశీలన గృహంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు హనుమకొండ జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఎం.డి. ఫారిహా అహ్మద్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి రాజ్ నిధి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తుకు నేటి బాలలే పునాది అని అన్నారు. పరిశీలన గృహాన్ని కేవలం వసతి కేంద్రంగానే కాకుండా, పిల్లల ప్రవర్తనలో సానుకూల మార్పు తెచ్చి, విద్యాబుద్ధులు, వృత్తి విద్యా నైపుణ్యాలు నేర్పే పునరావాస కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. బాలల న్యాయ చట్టం ప్రకారం ప్రతి బాలుడి గౌరవం, గోప్యతకు భంగం కలగకుండా నాణ్యమైన విద్య, పోషకాహారం, వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పిల్లలతో ఆత్మీయంగా ముచ్చటించి, తెలియని వయసులో చేసిన తప్పిదాలను పునరావృతం చేయబోమని వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు కె. గోపికా రాణి, కె. సుభాష్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఆర్. సురేష్, డీపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును మేలుకొల్పేందుకే పాదయాత్ర

శిలాఫలకల కోసమే హడాహుడిన పనులు మొదలు పెట్టడంలో మంత్రి శ్రద్ధ ఏది?



భూపాలపల్లి: నవంబర్ 14 (వుదయం విలేకరి)

మంత్రి శ్రీధర్ బాబును మేలుకొల్పేందుకే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కేదారి గీత అన్నారు. మహాదేవపూర్ మండలంలోని పలుగుల కుంట్లం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్దులపల్లి క్రాస్ నుండి కుంట్లం వరకు పాదయాత్ర నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంలో కీలక మంత్రి హోదాలో ఉన్న శ్రీధర్ బాబు 13.03.2026 న 22కోట్ల నిధులతో పలుగుల రోడ్డు 7కి.మీ నూతనంగా నిర్మాణ చేయుటకు కాళేశ్వరంలో శంకుస్థాపన చేశారని అన్నారు. 8నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైందని,శిలాఫలకాల కోసం హడాహుడి తప్పా? పనులు మొదలుపెట్టడంలో శ్రద్ధ ఏదని ప్రభుత్వ పాలన తీరును విమర్శించారు మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,స్థానిక ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు ను మేలుకొల్పేందుకే ఈ యాత్ర చేపట్టామని వెంటనే పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలుగుల బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్, మాజీ సర్పంచ్ మానేం లస్మయ్య, అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ సమ్మయ్య, పవన్, నిట్టూరి మహేష్, అడుప సమ్మయ్య, కొట్టే రవి, సుంకే మధు, ఇమ్మడిశెట్టి రాజేందర్, మురుకుట్ల రాజు, కుంట్లం రాజేందర్, వెన్నంపల్లి మహేష్, మెరుగు శేఖర్, చితకుంట్ల సతీష్, రాజశేఖర్, ఇస్తీయాక్, అన్వర్ ఖాన్, దుర్గం విక్రమ్, లింగాల కోటయ్య, ప్రభు కుమార్, కదారి రమేష్, వార్డు సభ్యులు, కొట్టే రాజయ్య, జిల్లాల సంతోష్, రాగం వెంకటమ్మ, నిట్టూరి రమాదేవి రమేష్, నిట్టూరి రమేష్, బిఆర్ఎస్ నాయకులు రాగం రాజేందర్, మచ్చ రాజేష్, కొట్టే మధుకర్, కొట్టే సంపత్, లేతకారి భాస్కర్, మంద బానేష్, నిట్టూరీ సురేష్, నీట్టూరి శంకరయ్య, మంద సమ్మయ్య, పసుల రమేష్, మానేమ్ శ్రీనివాస్, పసుల శ్రీనివాస్, ముత్యాల రాకేష్, నిట్టూరి సంతోష్, నిట్టూరి రాజబాబు, మంద కిట్టు, నిట్టూరు సురేష్, కొడిపె బుచ్చయ్య, పూతల రాజేష్, కోడిపె శ్రీనివాస్, ఆలం మల్లయ్య, ఆలం స్వామి, నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో రైతు మహాప్రదర్శన: కలెక్టర్



నల్గొండ జిల్లా నవంబర్ 14 వుదయం ప్రతినిధి

36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలకు నల్లగొండ నగరం ముస్తాబైంది. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్న మహాసభల ప్రారంభం సందర్భంగా ఆదివారం నగరంలో భారీ రైతు మహాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నారు. వేలాది మంది రైతులు, రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతుతో ప్రదర్శనను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.నగరంలోని 15వ బైపాస్ నుంచి ఎన్‌జీ కళాశాల వరకు రైతు మహాప్రదర్శన కొనసాగనుంది. అనంతరం ఎన్‌జీ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మహిళా సంఘం అఖిల భారత నాయకురాలు, ప్రముఖ సామాజిక కార్యకర్త బృందా కారత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సిరెడ్డితోపాటు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రారంభ సభమహాసభల ప్రధాన కార్యక్రమాలు గుండుగోని మైసయ్య కన్వెన్షన్ హాల్‌లో జరగనున్నాయి. ఈ నెల 16న ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణతో అధికారిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14న భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా లైబ్రరీ చైర్మెన్ సంఘన బట్ల దినేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ విజ్ఞాన సంబంధిత పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేయటం జరిగిందని గతంలో పోటీ పరీక్షలు లైబ్రరీ విద్యార్థుల కోరిక మేరకు భోజనం వసతి కల్పించడం జరిగిందన్నారు. 1కోటి రూపాయలతో లైబ్రరీ భవనం మంజూరు చేసి దాదాపు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందని విద్యతోనే వికాసం అని అన్నారు. గురుకుల పాఠశాలల్లో వసతులు లేక 200కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని జిల్లా కేంద్రంలో లైబ్రరీ ప్రారంభానికి లైబ్రరీ చైర్మెన్ చొరవ చూపాలని సూచించారు.

గ్రంథాలయాల అభివృద్ధి కి నా వంతుగా నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కమిషనర్ సత్య ప్రణవ్ పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు నవీన్ రావు కౌన్సిలర్ మమత రామకృష్ణ రెడ్డి కార్యదర్శి శంకరయ్య టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ సమిండ్ల శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ మాజీ మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షులు రాజేష్ సేవాదళ్ రాష్ట్రసెక్రటరీ ముకేష్ ఖన్నా సీనియర్ నాయకులు బండ భాస్కర్ రాచకొండ శ్రీరాములు రేపల్లె హరి కృష్ణ కౌన్సిలర్ లు చెట్టే గంగాధర్ పిట్ట ధర్మరాజు చెట్టే గంగాధర్ కూతురు రాజేష్ అఫ్రోజ్ జుంబర్తి రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం యూత్ నాయకులు శరత్ భార్గవ్ అంకం సతీష్ వెంకన్న ప్రసాద్ జగన్ ఈశ్వర్ శేఖర్ రాజు రమేష్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనమే విజ్ఞానానికి పునాది: ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 14 :



డిజిటల్ మాధ్యమాలు, కృత్రిమ మేధ (ఏఐ) అందుబాటులోకి వచ్చినప్పటికీ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని, పుస్తకాలు చదవడం ద్వారానే విజ్ఞానంతో పాటు ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మరిన్ని ఏసీలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఇతర మండలాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీపీఓ, డీఎస్సీ పోస్టుల భర్తీ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ చిత్రు మాట్లాడుతూ.. గ్రంథాలయంలో కల్పించిన ఆధునిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ.. పుస్తక పఠనం విజ్ఞానంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తుందని, విద్యార్థులు చదివే అలవాటును పెంచుకోవాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 12 మండల గ్రంథాలయాలను పునరుద్ధరించి ఏసీలు, కూలర్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 12 శాఖా గ్రంథాలయాలు, 13 పౌర పఠన మందిరాల ద్వారా సేవలు అందిస్తున్నామని, మొత్తం 1,36,680 పుస్తకాలు, 16,581 మంది సభ్యులు ఉన్నారని కార్యదర్శి వెల్లడించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కవి సమ్మేళనం, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 20న జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రకాష్, శ్రీకాంత్, భండారి పోచన్న, జోగు రవి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడ నుంచి వైద్య సేవల వెలుగులోకి మాతా శిశు ఆసుపత్రి

ధర్మపురి, నవంబర్14 (వుదయం ప్రతినిధి):

మంత్రి అడ్లూరి ప్రత్యేక చొరవతో ధర్మపురి

మాతశిశు ఆసుపత్రికి మహర్దశ

కాంగ్రెస్ పాలనలో మెరుగుపడుతున్న వైద్య సేవలు

పేద గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్యం



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన ప్రభుత్వ ఆసుపత్రులు సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారితే ప్రజాధనం వృథా కావడమే కాకుండా సా మాన్యులకు వైద్య ఇబ్బందులు తప్పవు.గత ప్రభుత్వ హయాం లో సరైన ప్రణాళిక,అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, నిర్వహణ ఒప్పందాలు లేక ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ప్రతిష్ఠాత్మక మాతా శిశు ఆసుపత్రి ఆశించిన స్థాయిలో సేవలు అందించలేకపోయింది. ప్రారంభోత్సవాల సమయంలో హడావుడి చేసినప్పటికీ, అవసరమైన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆసుపత్రి నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతోఆసుపత్రికి తిరిగి ప్రాధాన్యత పెరిగింది. మంత్రి చొరవతో మారిన పరిస్థితి నియోజకవర్గంలో వైద్య సేవలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో మంత్రి మాతా శిశు ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో ఎదురైనసమస్యలను పరిష్కరించి, అవసరమైన వైద్య సిబ్బంది,మౌలిక వసతులు, నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతోసమన్వయం చేస్తున్నారు. ఒకప్పుడునిరుపయోగంగా ఉన్న ఆసుపత్రిని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దే దిశగా ఆయన చేస్తు న్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రభుత్వ భవనా లు కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా ప్రజలకు నిరంతరం సేవలు అందించా లనే లక్ష్యంతో తీసుకుంటున్న చర్యలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.పేద గర్భి ణులకు ఎంతో ప్రయోజనంసా ధారణంగా అత్యాధునిక మాతా శిశు ఆసుపత్రులు



జిల్లా కేంద్రా ల్లోనే అందుబాటులో ఉంటాయి. అలాంటిది ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోనే మాతా శిశు ఆసుపత్రి ఉండటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరం. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే పేద గర్భిణులు ప్రసవ స మయాల్లో దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గ నుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అయ్యే అధిక ఖర్చుల భారం నుంచి పేద కుటుంబాలకు ఊరట లభించనుంది. గర్భిణులకు వైద్య పరీక్షలు, ప్రసూతి సేవలు, బాలింతల సంరక్షణ, నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు స్థాని కంగానే అందుబాటులో ఉండటం విశేషం.జిల్లా స్థాయి వైద్య సేవలకు అవకాశంమాతా శిశు ఆసుపత్రులు తల్లులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించడం ఎంతో అవసరం. అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండటం తల్లు లు, శిశువుల ఆరోగ్యానికి భరో సానిస్తుంది.ధర్మపురి ఆసుపత్రి లో అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలు, ఇతర మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తే చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంది. గతంలో సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారిన మాతా శిశు ఆసుపత్రికి తిరిగి జీవం పోసేలా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపడం నియోజకవర్గ వైద్య రంగానికి సానుకూల పరి ణామంగా మారింది.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన కృషితో ధర్మపురి మాతాశిశు ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందుతుందని స్థాని కులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్లక్ష్యానికి గు రైన వైద్య భవనం నేడు ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించే కేంద్రంగా మారుతుండటంతో ధర్మపురి ప్రాంత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) :

బలవంతపు వసూళ్లు, శాపనార్థాలకు స్వస్తి పలకాలి

ట్రాన్స్‌జెండర్లకు పోలీసుల స్పష్టమైన హెచ్చరిక..

హక్కుల పరిరక్షణకు భరోసా- డీఎస్పీ శ్రీనివాసులు



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేశారు. భక్తులను భయభ్రాంతులకు గురిచేయడం, శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడటం వంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో పోలీసుల ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వేములవాడకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారని, వారి ఆధ్యాత్మిక పర్యటనకు ఆటంకం కలిగించేలా ఎవరూ వ్యవహరించరాదన్నారు. ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

హక్కుల పరిరక్షణకు పోలీసుల అండ..

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాజంలో వారి గౌరవానికి భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తించినా, వేధించినా, దూషించినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఉపాధి, సంక్షేమం తదితర అంశాల్లో ఎదురయ్యే సమస్యలను ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. ట్రాన్స్‌జెండర్లను వేధించడం, అవమానించడం, వారి హక్కులకు భంగం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) చట్టం-2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదు.. అదే సమయంలో ప్రతి ఒక్కరి హక్కులు, గౌరవాన్ని కాపాడటం పోలీసుల బాధ్యత అని ఈ సమావేశం ద్వారా పోలీసులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విఓ భవన నిర్మాణానికి భూమిపూచేసిన ఎమ్మెల్సీ..



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం సార్సాల గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యవంతమైన వసతులు కల్పించే లక్ష్యంతో నిర్మించనున్న విఓ భవనానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. మహిళా సంఘాలు ఐక్యంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండగోర్ల ప్రకాష్, నాగంపేట సర్పంచ్ లింగయ్య, మాజీ సర్పంచ్ బొమ్మల కిషన్, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రత అందరి బాధ్యత బాలల దినోత్సవ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



కరీంనగర్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చిన్నారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాలకుటీర్ సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు మరో ఐదేళ్లపాటు గుర్తింపు పొడిగింపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సంస్థ నిర్వహణ, పనితీరు, చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బేటీ జన్మోత్సవ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. మ్యాజిక్ షో పిల్లలను విశేషంగా అలరించింది. చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, కమిటీ సభ్యులు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ తిరుపతిరావు, డీసీపీఓ పర్వీన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూనీపూర్ లో భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 14 :

జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేసే సమయంలోనే సమాంతరంగా ప్రభుత్వ భూముల సర్వేను సైతం చేపట్టి హద్దులను నిర్ణయించి పక్కాగా గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫారెస్టు భూముల సర్వే ప్రక్రియను అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా వేగవంతంగా రీ సర్వే జరిపిన సర్వేయర్లను ఎంపిక చేసి నగదు పారితోషికాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ నెలాఖరు లోపు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించిన వారికి మొదటి బహుమతి కింద రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు, నాలుగు, ఐదవ స్థానంలో ఎంపికైన వారికి రూ.2వేలు, వేయి రూపాయల నగదు పారితోషికం అందజేస్తామని అన్నారు. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సెలవు దినాలలో సైతం రీ సర్వే ప్రక్రియను కొనసాగించాలని, తాను కూడా క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ యజమానులు, రైతులు కూడా భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తద్వారా భూ వివాదాలు సమసిపోయి, రైతులకు వారి భూములపై ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజాగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, వర్ని తహసీల్దార్ ప్రశాంత్, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అర్హు లైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వంపై అసెంబ్లీలో గళమెత్తుతా..

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 14 నవంబర్

నిర్మల్ నగరంలోని FSCS ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన

నూతన చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ చేసిన

– బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ నగరంలోని ఎఫ్ఎస్‌సీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పెన్షన్లు అందక ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వృద్ధులకు నూతన పెన్షన్ల మంజూరుతో ఎంతో ఊరట లభించిందని అన్నారు. అయితే ఇంకా అనేకమంది అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందాల్సి ఉందని పేర్కొన్నారు. కేవలం కుటుంబంలో కారు ఉందని, కుమారుడికి ఉద్యోగం ఉందనే కారణాలతో అర్హులైన వృద్ధులకు పెన్షన్లు నిరాకరించడం సరైన విధానం కాదని అన్నారు. కుమారుడికి ఉద్యోగం ఉన్నంత మాత్రాన తల్లిదండ్రులను పోషిస్తున్నాడనిభావించలేమని,అనేక కుటుంబాల్లో వృద్ధ తల్లిదండ్రులు తమ అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యలన్నింటినీ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షన్లు రాని అర్హులైన లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం మరోసారి పరిశీలించి, వారికి న్యాయం చేయాలని కోరుతానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి, మేడిసేమ్మ రాజు, కౌన్సిలర్స్ గంజి రాజు, విట్టల్, సాత్విక్, అర్జున్, ఈశ్వర్, మనీషా శశాంక్, సురేందర్ నాయకులు జమాల్, అనిల్, హరీష్, నగర అధ్యక్షులు సాయి , భరత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

కామారెడ్డి, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):



భారతదేశ తొలి ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, పారిశ్రామికాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి, విద్యా విస్తరణకు ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలంటే నెహ్రూకు ఎంతో ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. చిన్నారులే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన నెహ్రూ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, లౌకిక వాదం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం కోసం నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండ్ల రాజు, రాజాగౌడ్, గోనె శ్రీనివాస్, ఇప్ప శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, భూమని బాలరాజ్, సునావత్ గణేష్, నిట్టు వెంకట్ రావు, సిరాజుద్దీన్, సుధాకర్ రెడ్డి, అన్నాల రామ్, కిరణ్, ఇసుక రాజు, ఖదీర్, అజ్మత్, రవి, పర్వేజ్, అన్వర్, కన్నయ్య, అంజద్, హనుమాన్ రవి, నరస గౌడ్, ప్రవీణ్ రెడ్డి, యూనిస్, వెంకటి, ఖుర్షీద్, జమీల్, మోయిన్, సంతోష్ పాటిల్, సమీర్, రఫిక్, శ్రీను, లద్దూరి శ్రీనివాస్, టేక్రియాల్ రాజేష్, ఎజాస్, సలావుద్దీన్, పురుదొండప్రవీణ్, మర్కంటిస్వామి, సుఫియన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తనిఖీ చేశారు. సిబ్బందితో అక్కడున్న సమస్యలను తెలుసుకొని అదనపు నియామకాలు చేపట్టి వేకెన్సీలు భర్తీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి కంకణం కట్టుకున్నామని, ఇప్పటికే పలు ఆసుపత్రులు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని, పేషంట్ల ఇన్ఫ్లో కూడా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపర్తి జయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డా.సందీప్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, నాయకులు రాపర్తి ధనుంజయ్, నారా వనజ, లగ్గమ దామోదర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



దహెగాం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ రోజు 420 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్లను దహెగాం ఎంపీడీవో ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు గారు మాట్లాడుతూ లబ్ధిదారులు చేయూత పెన్షనను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వికలాంగులు, ఒంటరి మహిళలు మరియు కల్లు గీత కార్మికులకు ఈ పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని, వృద్ధాప్య పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎంపీడీవో నస్రుల్లా, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ రాపర్తి జయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు
ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



మహబూబ్‌నగర్
హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీతెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు మొక్కను అందజేసి ఆహ్వానం పలికారు. అనంతరం పోలీసు శాఖ



ఆధ్వర్యంలో సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అంతకుముందు జస్టిస్ పుల్లా కార్తీక్ మన్యంకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గద్వాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయశాఖ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీఓ హెచ్చరికలు బేఖాతర్

- సాయంత్రం వేళల్లో మూసి ఉన్న వెంచర్‌లో నిర్మాణ పనులు
- రెండు రోజుల్లోనే పంచాయతీ అనుమతులు ఎలా?
- మన్నాన్పల్లి 189 సర్వే నంబర్‌లో అంతుచిక్కని వ్యవహారం!

కొండాపూర్, నవంబర్ 14 (వుదయం):
మన్నాన్పల్లి గ్రామ పరిధిలోని 189 సర్వే నంబర్‌లో నిర్మాణాల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) హెచ్చరించినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో సండే మార్నింగ్ విల్లా వెంచర్ మూసి ఉంచి లోపల నిర్మాణ పనులు కొనసాగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోవైపు రెండు రోజుల వ్యవధిలోనే పంచాయతీ అనుమతులు జారీ అయినట్లు ప్రచారం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.

హెచ్చరికలు గాలికొదిలేశారా?
మన్నాన్పల్లిలో అక్రమ నిర్మాణాలపై ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఎంపీఓ యాదగిరి శుక్రవారం వెంచర్ నిర్వాహకులను హెచ్చరించినట్లు సమాచారం. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే ఆ హెచ్చరికలు చేసిన కొద్ది రోజులకే నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు రేకెత్తి



స్తోంది.

రెండు రోజుల్లోనే అనుమతుల మంజూరా?
సాధారణంగా నిర్మాణ అనుమతుల జారీకి దరఖాస్తుతో పాటు సంబంధిత భూమి రికార్డులు, ఇతర శాఖల అనుమతులు, నిబంధనల పరిశీలన అవసరం. అలాంటిది 189 సర్వే నంబర్‌లో కేవలం రెండు రోజుల్లోనే అనుమతులు ఎలా మంజూరయ్యాయి? దరఖాస్తు ఎప్పుడు అందింది? ఏ పత్రాలను పరిశీలించారు? క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారా? అన్న ప్రశ్నలకు పంచాయతీ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

వివాదాస్పద భూమిలో నిర్మాణాలా?
189 సర్వే నంబర్‌కు సంబంధించి 22ఏ జాబితా, ప్రభుత్వ భూమి, సర్కారు కంచె, ప్రొహిబిటెడ్ జాబితా, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రెవెన్యూ రికార్డులు, భూమి వాస్తవ స్థితిగతులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతుల చట్టబద్ధతపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఎంపీఓ హెచ్చరికలు.. పంచాయతీ అనుమతులు!



ఒకవైపు ఎంపీఓ నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరిస్తుండగా, మరోవైపు పంచాయతీ అనుమతులు జారీ అయినట్లు ప్రచారం జరగడం అధికారుల మధ్య సమన్వయంపై సందేహాలు కలిగిస్తోంది. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అనుమతుల మంజూరులో ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు? ఎంపీఓకు ఈ విషయం తెలుసా? హెచ్చరికల తర్వాత నిర్మాణ పనులను ఎందుకు నిలిపివేయలేకపోయారు? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

జిల్లా అధికారులు విచారణ జరపాలి
మన్నాన్పల్లి 189 సర్వే నంబర్‌లోని భూమి స్వభావం, రెవెన్యూ రికార్డులు, కోర్టు కేసులు, ప్రొహిబిటెడ్ జాబితా, పంచాయతీ అనుమతుల మంజూరు ప్రక్రియపై జిల్లా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు జారీ చేసిన తేదీ, దరఖాస్తు వివరాలు, పరిశీలించిన పత్రాలు, క్షేత్రస్థాయి తనిఖీలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన లేదా అధికారుల నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అర్హులైన పేదలకు
సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
వెల్దండ నవంబర్ 14 (వు దయం)
అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు శనివారం కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన 1774 మంది కి చేయూత పింఛన్ల ప్రొసీడింగులను లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ, అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని తెలిపారు. పేదల సంక్షేమం, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భృంగి రత్నమాల ఆనంద్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఉమామ నీల సంజీవ్ యాదవ్ , సింగిల్ విండో చైర్మన్ భూపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలతో.. బంగారు భవితకు బాటలు!

వసతి గృహ విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం
సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
బీసీ హాస్టల్ విద్యార్థులకు రగ్గులు, ట్రంక్ బాక్సులు పంపిణీ చేసిన ఎంఈఓ రవీందర్ బాబు
ధరూర్ నవంబర్ 14 (వుదయం బ్యూరో)
ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకుం టున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, సకల సౌకర్యాలు కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు



బాటలు వేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రవీందర్ బాబు ఉద్ఘాటించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ, ప్రభుత్వం తరపున విద్యార్థులకు మంజూరైన ఉన్ని రగ్గులు, ట్రంక్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందన్నారు. చలికాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం రగ్గులు, వారి సామగ్రిని భద్రపరుచుకునేందుకు ట్రంక్ బాక్సులు అందజేయడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదు పాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదలతో విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని, తద్వారా కన్నవారికి, సొంత ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి (హెచ్‌డబ్ల్యూవో), ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
– రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

వనపర్తి నవంబర్ 14 వుదయం ప్రతినిధి
ఆత్మకూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 564 మందికి చేయూత పెన్షన్లు మంజూరు కాగా మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి*
*పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా.. ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలిపివేయకుండా ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా



సొంతింటి కలను సాకారం చేసేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు పట్టణం, మండల పరిధిలో ఇప్పటివరకు 650 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు అందజేశామని, రేషన్ కార్డులు పొందిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. డయాలసిస్ రోగులకు పెన్షన్లు కూడా అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే జూరాల వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఆత్మకూరు నుండి మంత్రాలయం వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతతోనే కుటుంబాలు, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి అన్నారు. అందుకే మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిచ్చేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతోందని తెలిపారు. మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల వద్దకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పిల్లలను బాగా చదివించాలని, విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబానికి, సొంత గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావచ్చని మంత్రి సూచించారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బాటలు వేయాలని కోరారు. ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 19వ తేదీన ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులందరికీ చేయూత పెన్షన్ అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే పెన్షన్లు పొందుతున్న వారికి యథావిధిగా పెన్షన్లు కొనసాగుతాయని, కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు కూడా అదే రోజు నుంచి పెన్షన్ నగదు అందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి, వైస్ చైర్మన్, మార్కెట్ యార్డు చైర్మన్ రహమతుల్లా, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్, డీఆర్డీఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బతికున్న వారిని చనిపోయినట్లు చూపించి భూమి కాజేశారా...?

నారాయణపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)
నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో వారసత్వ భూమి వివాదం తెరపైకి వచ్చింది. ముత్తాతల కాలం నుంచి తమ కుటుంబానికి సంక్రమించిన 12 ఎకరాల 40 గుంటల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇతరుల పేర్లపై మార్చుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.
బాధితుల కుటుంబాల సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. మందిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 140లో 8 ఎకరాల 22 గుంటలు, సర్వే నంబర్ 141లో 4 ఎకరాల 22 గుంటల భూమి వారి కుటుంబానికి వారసత్వంగా సంక్రమించింది. ముత్తాత రామయ్య నుంచి ఆయన కుమారుడు ధర్మయ్యకు, ధర్మయ్య కుమారుడు సుంకు రాములుకు ఈ భూమి వారసత్వంగా వచ్చింది. సుంకు రాములుకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె కలిపి ఐదుగురు సంతానం



ఉన్నారు.
అయితే 1998లో భాస్కర్ అనే అధికారి ఎంఆర్‌ఓగా పనిచేస్తున్న సమయంలో కుటుంబ సభ్యులందరూ మరణించినట్లు తప్పుడు నివేదికలు సమర్పించి భూమిని ఇతరుల పేర్లపై మార్చుకున్నారని సుంకు సాయిబాబు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో డీఆర్ నంబర్ 3లో నమోదైన వివరాలను పరిశీలించగా అది తప్పుడు ధ్రువీకరణ పత్రానికి సంబంధించిన నమోదుగా ఉందని బాధిత కుటుంబ సభ్యుడు సుంకు సాయిబాబు వెల్లడించారు. తాము బతికే ఉన్నప్పటికీ చనిపోయినట్లు చూపించి, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భూమి రికార్డులు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 1998 నాటికే తాను మేజర్‌గా ఉన్నప్పటికీ ఈ వ్యవహారంలో తమకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు.
ఈ వ్యవహారంలో సుంకు సాంబయ్య, సుంకు శంకరయ్య, సుంకు మధుసూదన్, సుంకు రమేష్‌లు కీలకంగా వ్యవహరించారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమ కుటుంబంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు ఒక రికార్డులో అనువంశికం అని, మరో రికార్డులో విరాసత్ అని పేర్కొంటూ వేర్వేరు పత్రాల ఆధారంగా భూమిని తమ పేర్లపై మార్చుకుని 1998లోనే పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందారని వాపోతున్నారు.
ఈ విషయంపై ప్రస్తుత రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తే రికార్డుల్లో ఉన్న వివరాలనే ఇస్తామని, తాము ఏమీ చేయలేమని, న్యాయం కావాలంటే కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని చెబుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని పేర్కొంటున్నారు.
తమ కుటుంబ సభ్యులంతా బతికే ఉన్నప్పటికీ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమిని కోల్పోయామని సుంకు సాయిబాబు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో సంబంధిత వ్యక్తులను పిలిపించి విచారణ జరిపించాలని కోరారు.
పాత రెవెన్యూ రికార్డులు, డీఆర్ నంబర్ 3, మరణ ధ్రువీకరణ పత్రాల నమోదు, వారసత్వ వివరాలు, 1998లో జరిగిన భూమి బదలాయింపు ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. అసలైన వారసులను గుర్తించి, చట్టప్రకారం తమ కుటుంబానికి 12 ఎకరాల 40 గుంటల భూమిని తిరిగి ఇప్పించి, అర్హులైన వారి పేరిట పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.



చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

- జగదేవపూర్ ఉపసర్పంచ్ మచ్చ గణేష్

సిద్ధిపేట/జగదేవపూర్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)
బాలల దినోత్సవం సందర్భంగా జగదేవపూర్ పట్టణ ఉపసర్పంచ్ మచ్చ గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, పిల్లలకు పుస్తక విజ్ఞానంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు. మార్కులు, ర్యాంకుల కోసం తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకుండా.. వారి అభిరుచులను గుర్తించి క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్సై సుభాష్, పంచాయతీ కార్యదర్శి వికాస్ రెడ్డి, వార్డు సభ్యులు బత్తిని శ్రీను, మంజుల బాలనర్సయ్య, శ్రీలత రాంచంద్రం, మచ్చ బాబు, దండే వెంకట్, డప్పు సంధ్యసాయి, అనిత శేఖర్, పీహెచ్‌సీ జితేందర్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ తిరుపతి రెడ్డి, నాయకులు బుద్ధా మహేందర్, గాజుల వెంకటేష్, శ్రీను, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

- నవంబర్ 16న మెదక్ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి
- బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు
- అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి):
బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఈ నెల 16న మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 'పిల్లల ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుంచి 20 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నిరుపేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులు, అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేసేందుకు ఈ ప్రత్యేక వేదికను



ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించే జిల్లా ప్రజావాణి ప్రదేశంలో ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి డెస్క్' ఏర్పాటు చేసి పిల్లల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, కార్మిక, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు పాల్గొని బాలల సమస్యలపై స్పందించనున్నట్లు తెలిపారు.బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పోషణ, అభివృద్ధి, బాలలపై హింస, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతామన్నారు.

వైద్య సేవలు అందించాల్సిన కేంద్రం..
ఆకతాయిలకు అడ్డాగా మారిన వైనం!

అసంపూర్తి నిర్మాణంతో నిరుపయోగంగా ఆరోగ్య ఉపకేంద్రం – పట్టించుకోని సంబంధిత అధికారులు
నంగునూరు, నవంబర్ 14 వుదయం
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం అసంపూర్తి పనులతో నిరుపయోగంగా మారింది. నంగునూరు మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో భవనం వినియోగానికి నోచుకోవడం లేదు. వైద్య సేవలు అందించాల్సిన కేంద్రం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో భవనం నిరుపయోగంగా ఉండటమే కాకుండా, పరిసర ప్రాంతాలు ఆకతాయిలకు అనువైన ప్రదేశంగా మారుతున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భవనం ఇలా అసంపూర్తిగా ఉండటంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు, భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన నిర్మాణం నిరుపయోగంగా మారకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గద్వాలలో నూతన కోర్టు సముదాయంపై
హైకోర్టు ప్రత్యేక దృష్టి

- పూడూరులో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన న్యాయమూర్తి పుల్ల కార్తీక్
గద్వాల నవంబర్ 14 (వుదయం బ్యూరో)
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కోర్టు సముదాయ భవనాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమైంది. శనివారం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ క్షేత్రస్థాయిలో పర్యటించి, పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలో కోర్టు భవనాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్తు అవసరాలు, మౌలిక వసతులపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.



అంతకుముందు ఎర్రవల్లి బెటాలియన్ అతిథి గృహం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు వైద్య సాయం..

పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గడుగు నర్సింలు
వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (నవంబర్ 14)
నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో తోడ్పడుతోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కమ్మరి సుజాత, రామచంద్రాపురానికి చెందిన బండి సుజాత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్న బాధితుల మెరుగైన వైద్యం కోసం రూ.5 లక్షల ఎల్‌ఓసీలు అందజేశారు. ఈ నేపథ్యంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ గడుగు నర్సింలు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

గొర్రెల చోరీ ముఠా గుట్టురట్టు.. ఇద్దరు అరెస్ట్

* మద్యానికి బానిసై జల్సాల కోసం గొర్రెల చోరీ
* సంతలో విక్రయించేందుకు తీసుకురాగా పట్టుకున్న పోలీసులు
* ఆటో, మూడు గొర్రెలు, ఒక మేక స్వాధీనం

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 14 వుదయం:
మద్యానికి బానిసై, జల్సాల కోసం గొర్రెలను చోరీ చేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుబ్బాక పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గొర్రెల చోరీ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితులు సంతలో విక్రయించేందుకు తీసుకొచ్చిన సమయంలో పట్టుకోవడంతో చోరీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలను దుబ్బాక ఎస్సై కీర్తిరాజు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం.. ఇటీవల దుబ్బాక మండలంలోని రామక్కపేట, పెద్దచీకోడ్ గ్రామ శివారులో ఉన్న గొర్రెల కొట్టాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఎనిమిది గొర్రెలను చోరీ చేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, శనివారం దుబ్బాకలో నిర్వహించే మూగజీవాల సంతలో గొర్రెలను విక్రయించేందుకు ఇద్దరు వ్యక్తులు ఆటోలో తీసుకొచ్చారు. వారి ప్రవర్తన, అనుమానాస్పద కదలికలను గమనించిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో రామక్కపేట, పెద్దచీకోడ్ ప్రాంతాల్లో గొర్రెల చోరీకి పాల్పడినట్లు వారు అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు. నిందితులను దుబ్బాక పట్టణానికి చెందిన పి.శ్రీనివాస్, వి.నాగరాజుగా గుర్తించారు. వారి వద్ద నుంచి ఒక ఆటో, మూడు గొర్రెలు, ఒక మేకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కీర్తిరాజు వెల్లడించారు.

కాప్రా డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (వుదయం ప్రతినిధి) నవంబర్ 14, హైదరాబాద్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మొత్తం రూ 3 కోట్ల 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పలు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ డ్రైన్ల వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పనులకు శ్రీకారం చుట్టారు.

ప్రారంభించిన అభివృద్ధి పనుల వివరాలు:

1. ప్రదమపురి కాలనీ - రూ.44 లక్షలు (స్టార్మ్ వాటర్ డ్రైన్‌కు రూ.10 లక్షలు)
2. సాధనా విహార్ - రూ.40 లక్షలు
3. సాయిలీల - రూ.50 లక్షలు
4. గ్రీన్ పార్క్ - రూ.24 లక్షలు
5. అశోక్ అవెన్యూ - రూ.20 లక్షలు
6. గౌడపురి - రూ.33 లక్షలు
7. మొహమ్మదీయ కాలనీ - రూ.22 లక్షలు
8. శ్రీరామ్ నగర్ కాలనీ - రూ.37 లక్షలు
9. ఆదిత్య నగర్ - రూ.28 లక్షలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు.నిధులను సద్వినియోగం చేసుకుంటూ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

తమ కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి ఆయా కాలనీల ప్రజలు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ,కాలనీ వాసులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డి జిల్లాలో బెల్ట్ షాపుల బీభత్సం!



సదాశివపేటలో తెల్లవారుజామున 4 గంటల నుంచే మద్యం దందా!

ఒక్కో గ్రామంలో 15 నుంచి 30 బెల్ట్ షాపులున్నాయనే ఆరోపణలు... ఎక్సైజ్ అధికారుల నిఘా ఎక్కడ?

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట: నవంబర్ 14 (వు దయం): సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచే అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు సాగుతున్నాయని, మద్యం దుకాణాలు మూతపడినా బెల్ట్ షాపుల దందా ఆగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వేలల్లో మొదలై లక్షల రూపాయల వ్యాపారమా?

ఒక్కో గ్రామంలో 15 నుంచి 30 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫోన్ చేస్తే ఇంటికే మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు ఉన్న పాన్ డబ్బాల వద్ద కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళలు, పిల్లలపై ప్రభావం... నేరాలపై ఆందోళన!

మద్యం వ్యసనం వల్ల కుటుంబ కలహాలు, మహిళలపై వేధింపులు, పిల్లల చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మద్యం మత్తులో గొడవలు, దాడులు, రోడ్డు ప్రమాదాలు, చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు వంటి నేరాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాలనీలు, గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు ఎప్పుడు?

సదాశివపేటలోని సిద్ధాపూర్, అరిజనవాడ, శివపూర్ కాలనీ, పిట్లలకేరి, అట్కారిపేట, చాపలకేరి, పాతకేరితో పాటు మండలంలోని ఆత్మకూర్, ఆరూర్, నిజాంపూర్, నందికంది, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, కోల్కూర్, కోనాపూర్, బాబిల్‌గావ్, మద్దికుంట, మాచిరెడ్డిపల్లి, ముబారక్‌పూర్, తంగడపల్లి, చందాపూర్, సూరారం, నాగులపల్లి, యెల్లారం, పొట్టిపల్లి, రెజింతల్ తదితర గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తూతూమంత్రపు తనిఖీలు కాదు... కఠిన చర్యలు కావాలి!

పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, మసీదుల పరిసరాల్లో మద్యం విక్రయాలపై వచ్చే ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకూడదు. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ విక్రయాలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ఎక్సైజ్ అధికారుల నిఘా ఎక్కడ? ఒక్కో గ్రామంలో ఇన్ని బెల్ట్ షాపులున్నాయనే ఆరోపణలు వస్తుంటే ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు? ప్రజల ఆరోగ్యం, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బెల్ట్ షాపుల దందాకు అడ్డుకట్ట వేయాలి. అధికారులు వెంటనే స్పందించాలని సదాశివపేట ప్రజలు కోరుతున్నారు.

ఎన్ హెచ్ఎం కమిషనర్ తో ఫలించిన చర్చలు సహకరించిన ప్రతి ఒక్క యూనియన్ నాయకులకు ధన్యవాదాలు



నారాయణపేట నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 33 రోజులుగా నిరంతరంగా చేపట్టిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ఎట్టకేలకు తాత్కాలికంగా ముగిశాయి. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కమిషనర్‌తో నిర్వహించిన చర్చలు ఫలప్రదం కావడంతో ఉద్యోగులు సమ్మెను తాత్కాలికంగా విరమించి తిరిగి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, మూడు నెలల పాటు ఉద్యోగుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఎన్‌హెచ్ఎం కమిషనర్ నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉద్యోగుల్లో కొంతమేర ఆశాభావం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షులు కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం రావడంతో 33 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు ఐదుగురు సభ్యుల కమిటీ మూడు నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరూ తిరిగి విధుల్లో చేరుతున్నట్లు వెల్లడించారు.

ఇందులో భాగంగా శనివారం రెండో శనివారం కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) అందుబాటులో లేకపోవడంతో జిల్లా ప్రోగ్రామ్ అధికారి (డీపీఓ) బిక్షపతికి ఉద్యోగులు తమ జాయినింగ్ లెటర్లను అందజేశారు. తాజాగా కమిషనర్‌తో జరిగిన చర్చలు ఫలించడంతో ఉద్యోగులు విధుల్లోకి తిరిగి చేరేందుకు సిద్ధమయ్యారు. గత 33 రోజులుగా తాము వివిధ రూపాల్లో చేసిన నిరసనలకు మద్దతు తెలిపితమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే విధంగా సహకరించిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేకంగా ప్రింట్ అండ్ మీడియా మిత్రులకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం యూనియన్ నాయకులు రాఘవేందర్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ నర్సింగ్‌రావు, డాక్టర్ మోనేష్ చారి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్వేతాశ్రీ, డాక్టర్ వినోద్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ విజయ్, డాక్టర్ భవాని, ఏఎన్ఎంలు సావిత్రమ్మ, సుజాత, పుష్ప, అంబుబాయి, దీపిక, సుజాతరాణి, రాజేశ్వరి, సుమిత్ర, జీఎన్ఎంలు భానుప్రియ, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు. ఎన్ హెచ్ ఎం కమిషనర్ తో ఫలించిన చర్చలు 33 రోజుల రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక ముగింపు సహకరించిన ప్రతి ఒక్కరికి యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

ఇందిరమ్మ ఇళ్ల నుంచి రైతుల సమస్యల వరకు.. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ

రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతీక్ జైన్ హామీ

సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, అభివృద్ధి పనులపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. అకాల వర్షాలు కురిసినప్పుడు ధాన్యం తడవకుండా గన్నీ బ్యాగులు, అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు సరిపడా గోదాం సదుపాయాలు కల్పించాలని కోరారు.పంటలు వేసిన తర్వాత విద్యుత్ అంతరాయం ఏర్పడినపుడు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని MLA చింత ప్రభాకర్ గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పుల కారణంగా ఈసారి వరి దిగుబడి కూడా తగ్గిందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని త్వరగా విక్రయించి తమ వ్యవసాయ పనులు కొనసాగించుకోవాలనుకుంటున్న తరుణంలో కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని తెలిపారు.

మామిడిపల్లి ఈద్గా స్థల సమస్య పరిష్కరించాలి

మామిడిపల్లి గ్రామంలోని ఈద్గా స్థల సమస్యను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంట పక్కన ఉన్న స్థలానికి సంబంధించి ఇప్పటికే ఫైల్ ప్రక్రియ పూర్తయిందని, తహసీల్దార్ భౌతికంగా పరిశీలించి సర్వే కూడా నిర్వహించారని తెలిపారు. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు మట్టిని రోడ్డు నిర్మాణ పనుల పనుల్లో మట్టిని తరలించడం వల్ల అక్కడ పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరగా, దానికి బదులుగా మరోచోట అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారుసంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు నిర్మిస్తున్న ఆరు వరుసల రహదారి పనుల్లో భాగంగా సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పోతిరెడ్డిపల్లి స్మశానవాటికలో సగానికి పైగా స్థలం రోడ్డు నిర్మాణంలో కలిసిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.స్మశానవాటిక వెనుక భాగంలో ఉన్న నాలాపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భూమిని సమకూర్చి స్మశానవాటికకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అవసరమైన నిర్మాణాలను ఎన్‌హెచ్ఏఐ అధికారుల ద్వారానే చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

అదేవిధంగా సంగారెడ్డి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. చెర్యాల గ్రామంలో కుల భవనాలకు కేటాయించిన స్థలాన్ని కాపాడాలి



చెర్యాల గ్రామ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఆ స్థలానికి పక్కనే ఉన్న భూమిని టీజీఐఐసీ పేరుతో తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కుల భవనాల నిర్మాణానికి ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని మినహాయించి, ఆ సంఘాలు తమ భవనాలను అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇరిగేషన్ కల్వర్టులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి రైతులకు ఉపయోగపడే విధంగా కొండాపూర్ గ్రామ పరిధిలో ఇరిగేషన్ కాల్వపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా నాగాపూర్ గ్రామానికి సంబంధించిన ఇరిగేషన్ కల్వర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు అందజేశారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్లు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందిస్తూ, రెండు మూడు రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్ల మంజూరుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా వెంటనే చేస్తామని తెలిపారు.

ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.



బాలల గ్రామ సభ

నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మతలు

కొడిచెర్ల తండ గ్రామ పంచాయతీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బాల్యవివాహాలు ఫోక్స్ చట్టం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

రంగారెడ్డి జిల్లా/ కొత్తూరు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండల పరిధిలోని కొడిచెర్ల తండ గ్రామ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో తండాలో ప్రభుత్వ ఉన్నంత ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో బాలల దినోత్సవ సందర్భంగా గ్రామ సభ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ మాట్లాడుతూ.. బాలల సంక్షేమ నాణ్యమైన విద్యను ఆరోగ్యం సమగ్ర అభివృద్ధి రంగంలో ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందని తెలియజేశారు విద్యార్థులకు బాల్యవివాహాలు, ఫోక్స్ చట్టం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి రాజు, నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడం



కేశంపేట వుదయం (ప్రతినిధి నవంబర్ 14) భారత్ సమ్మిట్ పేరుతో దేశ వ్యతిరేక శక్తులకు ఆతిథ్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బీజేవైఎం చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వెళుతున్న కార్యకర్తలను అడ్డుకుంటే భయపడబోమని బిజెపి సీనియర్ నాయకులు కరేడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న నిరసనకు బయలుదేరి వెళుతున్న బీజేవైఎం కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషను తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ పేరుతో దేశంపై విషం చిమ్మే దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పించడాన్ని భారతీయ జనతా యువమోర్చా తీవ్రంగా. ఖండిస్తోంది.ఈ సమ్మిట్ కు విచ్చేస్తున్న రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ ఈ రోజు హైటెక్స్ సిటీ వద్ద శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేపట్టాలని తలపెడితే ఆక్రమారిస్తులు ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులకు పాలు పడుతుందని ఆరోపించారు. ముందస్తు అరెస్టులు చేసిన కార్యకర్తలు రావుల రాకేష్,కరెడ్ల నరేందర్ రెడ్డి,రోల్లు రమేష్,వినోద్ నాయక్ లు ఉన్నారు..

కోయిలకొండలో ఘనంగా నూతన పింఛన్లు, సంక్షేమ పథకాల పంపిణీ



అర్హులైన పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం.. కుంభం శివకుమార్ రెడ్డి

కోయిలకొండ: నవంబర్ 14, వుదయం

మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నూతన పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 1,078 నూతన సామాజిక భద్రతా పింఛన్లు, 164 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 17,639 నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులు, నిరుపేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. మన పెద్దలు తమ జీవితకాలమంతా కష్టపడి కుటుంబాలను, సమాజాన్ని నిలబెట్టారని, అలాంటి వారికి ఆత్మగౌరవంతో కూడిన భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 'చేయూత' పథకం ద్వారా సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తోందని తెలిపారు. ఎన్నో రోజులుగా నూతన పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం శుభవార్త అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.50 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేసి, నవంబర్ నెల నుంచే మంజూరు పత్రాలు అందజేయడం సంతోషకరమన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులకు ఈ పథకం ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్, స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్, పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జర్నలిస్ట్ కుటుంబానికి టీజేఏ ఆర్థిక చేయూత

హుస్నాబాద్, వుదయం (నవంబర్ 14) సిద్దిపేట జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) హుస్నాబాద్ డివిజన్ సభ్యులు, ఇటీవల గుండెపోటుతో హఠాత్తుగా మరణించిన జర్నలిస్ట్ కాశవేణి రవీందర్ కుటుంబ సభ్యులను గొల్ల కుంట గ్రామంలోని వారి నివాసం కి వెళ్లి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరఫున మృతుడి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు సొల్లేటి ఆంజనేయులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు వంగ రాజు, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాషవేణి లింగమూర్తి, డివిజన్ సభ్యులు కొయ్యడ అనిల్ కుమార్, బోయిన రమేష్, బండి హరీష్, తౌడు దిలీప్, మార్క రాజు, శీలం శంకర్, సావుల వేణు తదితరులు పాల్గొన్నారు.




ఇకపై బోర్‌వెల్ అనుమతులకు మీసేవా ద్వారానే దరఖాస్తులు

- **ఆఫ్‌లైన్ దరఖాస్తులకు అనుమతి లేదు.. జిల్లా భూగర్భ జల అధికారులకు ఆదేశాలు**

వ్యవసాయ, గృహ అవసరాల కోసం బోర్‌వెల్లు తవ్వించాలనుకునే వారు ఇకపై తప్పనిసరిగా మీసేవా పోర్టల్ ద్వారానే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని భూగర్భ జల శాఖ స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నూతన విధానాన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. బోర్‌వెల్ తవ్వకాలకు అనుమతి కోరే దరఖాస్తులను కేవలం మీసేవా పోర్టల్ ద్వారానే స్వీకరించాలని జిల్లా భూగర్భ జల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆఫ్‌లైన్‌లో లేదా ఇతర మార్గాల్లో సమర్పించే దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను అన్ని జిల్లాల్లో తక్షణమే ఎలాంటి మార్పులు లేకుండా అమలు చేయాలని జిల్లా భూగర్భ జల అధికారులను ఆదేశించింది. అనుమతుల మంజూరుకు సంబంధించిన లాగిన్‌లు, తదుపరి విధివిధానాలను త్వరలో తెలియజేస్తామని శాఖ పేర్కొంది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం





- **మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి**
- **మంత్రి చేతుల మీదుగా వితంతువులకు పెన్షన్ మంజూరు పత్రాల అందజేత**


ఆందోల్ వుదయం, శనివారం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆందోల్ మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ఆందోల్ మండల పరిధిలోని సంగుపేట గ్రామ శివారులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అర్హులైన వితంతువులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి గ్రామంలోని సర్పంచులు తమ గ్రామాల్లో పెన్షన్‌కు అర్హులైన వితంతువులకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా ఆందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు సైతం పెన్షన్ లబ్ధిదారులకు కార్యక్రమ వివరాలను తెలియజేసి, వారు హాజరయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు.

ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



మరికల్ నవంబర్ (14 వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని శనివారం 14న నోబుల్ టాలెంట్ ప్రవేట్ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు జరుపుకున్నారు స్కూల్ కరెస్పాండెంట్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మొదటి భారత ప్రధానమంత్రి చాచా జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థులతో కలిసి 30 చెట్లు పెట్టినారు చాచా నెహ్రూ పిల్లలంటే ఎంతో ప్రేమని మరియు ప్రతి విద్యార్థి ఒక గొప్ప వ్యక్తి కావాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సాదత్ ఫిజిత్ ప్రిన్స్ అనిల్ కుమార్ రెడ్డి సుధా హిందూజా పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ధరూర్ జాతరలో చర్చిని సందర్శించిన మాజీ ఎంపీటీసీ రవీందర్ కుటుంబ సభ్యులు



వుదయం మనూర్ నవంబర్:14 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం, మనూరు మండల మాజీ ఎంపీటీసీ, లా ఫోరం అధ్యక్షుడు రవీందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ ధరూర్ జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి చర్చికి వెళ్లి యేసు ప్రభువును దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


కుటుంబ సమేతంగా చర్చిని సందర్శించిన రవీందర్ మనూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగేష్ మైకోడ్ పెద్దోడి ప్రవీణ్ ఎల్లగొయ్ దానయ్య ఎలాగోయి గతంలో మొక్కుకున్న కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. అదేవిధంగా తమ కుటుంబంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, కుటుంబ సభ్యులందరిపై యేసు ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా స్నేహితులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని తమ కుటుంబ క్షేమం, సంతోషం, అభివృద్ధి కోసం దేవుని ఆశీస్సులు కోరుకున్నారు. దేవునిపై ఉన్న విశ్వాసం, భక్తితో చర్చిని సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవీందర్ నగేష్ పెద్దోడి ప్రవీణ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

చక్కని ఆరోగ్యం

'డబుల్ చిన్' సమస్య.. తగ్గాలంటే!



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. డబుల్ చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

ఎక్కువగా నిల్చొని పనిచేసేవారిలో, ఊబకాయుల్లో వేరికోజ్ వీన్స్– అంటే ఉబ్బిన సిరల సమస్య కనిపిస్తుంటుంది. ఇది వంశపారంపర్యంగానూ రావొచ్చు. అర్ధ హలాసనం ఈ సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. సిరలను ఆరోగ్యంగా ఉంచి రక్తప్రసరణకు సాయపడుతుంది.

అధిక బరువు – అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.

వంశపారంపర్యంగా – డబుల్ చిన్ రావ

చేసే విధానం: ముందుగా నేలపైన వెల్లకిలా పడుకోవాలి. కాళ్లూ, మడమల్ని దగ్గరగా చేర్చాలి. కాలి వేళ్లను కలిపి ఉంచండి. చేతుల్ని శరీరానికి ఇరువైపులా పెట్టి... అరచేతులు నేలకు తాకేలా చూడండి. నెమ్మదిగా కాళ్లను పైకి లేపుతూ నిటారుగా వచ్చేలా చూడండి. ఊపిరి బిగించకుండా సాధారణ స్థాయిలో శ్వాస తీసుకుంటూ ఉండండి. తర్వాత నెమ్మదిగా యథాస్థితికి అంటే, శవాసనానికి వచ్చి విశ్రాంతి పొందండి. ఎంత సమయం చేయాలి? ఆసన స్థితిలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండండి. 20 సెకన్లతో మొదలుపెట్టి నిమిషానికి పెంచేందుకు ప్రయత్నించండి.



దానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. వయసు పైబడడం – వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం.. గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులవడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట.

డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలట. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది దృఢంగా మారే అవకాశం ఉంటుందట. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదేనని చెబుతున్నారు. రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె–నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి.. ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుందట. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుందట. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌నూ క్రమంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి–కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుందట.

అలాగే కొవ్వులు అధికంగా ఉండే ఆహార పదార్థాలకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు.

ఈ కాలంలో ఆరోగ్యంగా..!

వాతావరణం మారినప్పుడు.. అందులోనూ వర్షాకాలంలో వివిధ వ్యాధుల బారిన పడడం మామూలే. అయితే– ఇమ్యూనిటీ తక్కువగా ఉన్న వారిలో ఈ సమస్యలు మరింత అధికం. ఈ క్రమంలో– వానలు కురిసే వేళ దగ్గు, జలుబు, జ్వరాల వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి ఈ పానీయం ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు.

కావాల్సిన పదార్థాలు

గోరువెచ్చని నీరు –2 కప్పులు, నిమ్మకాయలు– ఒకటిన్నర, తాజా అల్లం రసం– ఒకటిన్నర టేబుల్ స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఈ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు కలుపుతుండాలి. దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుందట. ఈ చిట్కాను రెండు వారాలకోసారి పాటించడం వల్ల క్రమంగా చుండ్రు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మందార ఆకులు, పువ్వుల్లో ఉండే గుణాలు జుట్టు సమస్యల్ని తగ్గించడంలో సహకరిస్తాయట. ఇందుకోసం ముందుగా మందార ఆకులు, పువ్వుల్ని ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఈ పొడిని కొద్దిగా తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల హెన్నా పొడితో పాటు ఉసిరి, మెంతుల పొడుల్నీ కొద్దిగా కలపాలి. ఇప్పుడు ఇందులో కొద్దికొద్దిగా పెరుగు వేసుకుంటూ మృదువైన పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు. జుట్టు ఆరోగ్యానికి మెంతులు ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే కొన్ని హెయిర్ ప్యాక్‌లలో కూడా వీటిని ఉపయోగిస్తుంటారు. నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్‌స్పూన్ల పెరుగుతో పాటు ఒక్కో టేబుల్‌స్పూన్ చొప్పున ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, మామిడి అల్లం – టేబుల్ స్పూన్ తేనె– 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు – చిటికెడు దాల్చిన చెక్క– (రుచి కోసం) తయారీ!

ముందుగా ఒక గిన్నె/టీపాట్ లోకి తేనె, నిమ్మరసం, అల్లం రసం, మామిడి అల్లం, దాల్చిన చెక్క, ఉప్పు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి గోరువెచ్చని నీటిని జత చేసి తేనెతో పాటు మిక్స్ చేసిన పదార్థాలన్నీ కరిగిపోయేవరకు బాగా కలపాలి. ఆ తర్వాత దీనిపై మూత పెట్టి 5–6 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆపై ఒక కప్పులోకి వడకట్టుకుని తాగితే ప్రయోజనం ఉంటుందంటున్నారు నిపుణులు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థ పనితీరును క్రమంగా మెరుగుపరుస్తాయట. అల్లంలో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయట. నిమ్మలో సహజంగా ఉండే సి–విటమిన్, పొటాషియం రోగ నిరోధక శక్తి పెరగడానికి సహకరిస్తాయట. ఇక మామిడి అల్లం పోషకాల సమూహం. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి దగ్గు, అజీర్తి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నారు నిపుణులు.

వాతావరణంలో మార్పులు, హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గులు, జుట్టు–కుదుళ్లను సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం.. ఇలాంటివన్నీ చుండ్రు సమస్యకు కారణమవుతుంటాయి. ఫలితంగా జుట్టు నిర్జీవంగా మారిపోయి రాలిపోతుంటుంది. అయితే ఈ సమస్యకు కొన్ని ఇంటి చిట్కాలూ పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు. చుండ్రు సమస్యను తగ్గించడంలో పెరుగు, నిమ్మరసం కీలక పాత్ర పోషిస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఈ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు కలుపుతుండాలి. దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుందట. ఈ చిట్కాను రెండు వారాలకోసారి పాటించడం వల్ల క్రమంగా చుండ్రు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. మందార ఆకులు, పువ్వుల్లో ఉండే గుణాలు జుట్టు సమస్యల్ని తగ్గించడంలో సహకరిస్తాయట. ఇందుకోసం ముందుగా మందార ఆకులు, పువ్వుల్ని ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఈ పొడిని కొద్దిగా తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల హెన్నా పొడితో పాటు ఉసిరి, మెంతుల పొడుల్నీ కొద్దిగా కలపాలి. ఇప్పుడు ఇందులో కొద్దికొద్దిగా పెరుగు వేసుకుంటూ మృదువైన పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు. జుట్టు ఆరోగ్యానికి మెంతులు ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే కొన్ని హెయిర్ ప్యాక్‌లలో కూడా వీటిని ఉపయోగిస్తుంటారు. నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్‌స్పూన్ల పెరుగుతో పాటు ఒక్కో టేబుల్‌స్పూన్ చొప్పున ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, మామిడి అల్లం – టేబుల్ స్పూన్ తేనె– 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు – చిటికెడు దాల్చిన చెక్క– (రుచి కోసం) తయారీ!

ముందుగా ఒక గిన్నె/టీపాట్ లోకి తేనె, నిమ్మరసం, అల్లం రసం, మామిడి అల్లం, దాల్చిన చెక్క, ఉప్పు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి గోరువెచ్చని నీటిని జత చేసి తేనెతో పాటు మిక్స్ చేసిన పదార్థాలన్నీ కరిగిపోయేవరకు బాగా కలపాలి. ఆ తర్వాత దీనిపై మూత పెట్టి 5–6 నిమిషాల పాటు పక్కన పెట్టాలి. ఆపై ఒక కప్పులోకి వడకట్టుకుని తాగితే ప్రయోజనం ఉంటుందంటున్నారు నిపుణులు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థ పనితీరును క్రమంగా మెరుగుపరుస్తాయట. అల్లంలో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయట. నిమ్మలో సహజంగా ఉండే సి–విటమిన్, పొటాషియం రోగ నిరోధక శక్తి పెరగడానికి సహకరిస్తాయట. ఇక మామిడి అల్లం పోషకాల సమూహం. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి దగ్గు, అజీర్తి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నారు నిపుణులు.



చుండ్రుకు చెక్ పెట్టాలంటే..!



ఇలా తరచూ చేయడం వల్ల చుండ్రు సమస్యకు పరిష్కారం లభిస్తుందంటున్నారు నిపుణులు. అయితే ఈ చిట్కాలు సహజసిద్ధమైనవే అయినప్పటికీ.. వ్యక్తిగతంగా ఎవరికి వారు తమ జుట్టు తత్వానికి సరిపడతాయో లేదో పరిశీలించుకోవాలి. అవసరమైతే ఆయా పదార్థాలను వాడే ముందు సంబంధిత నిపుణులను సంప్రదించి, సందేహాలను నివృత్తి చేసుకోవడం మంచిది.

ఆరోగ్యానికి... అర్ధ హలాసనం

ఈ కాలంలో ఆరోగ్యంగా..!

సింగపూర్ భామల బ్యూటీ సీక్రెట్స్!

ప్రస్తుతం అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి ఎన్నెన్నో సౌందర్య పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఎన్నున్నా ప్రకృతిలో లభించే పదార్థాలనే తమ సౌందర్య పరిరక్షణ కోసం ఉపయోగిస్తారట కొంతమంది సింగపూర్ భామలు. వయసు పెరుగుతున్నా వన్నె తరగని తమ సౌందర్య రహస్యం కూడా ఇదేనంటున్నారు. మరి, ఇంతకీ వాళ్ల బ్యూటీ సీక్రెట్స్ ఏంటో మనమూ తెలుసుకుందాం రండి.. చర్మం తాజాగా కనిపించాలన్నా, వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా యవ్వనంగా మెరిసిపోవాలన్నా.. చర్మం తేమగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది. అందుకోసం నీళ్లు ఎక్కువగా తాగడం, చక్కటి పోషకాహారం తీసుకోవడం.. వంటివి కామనే. వీటితో పాటు కొంతమంది సింగపూర్ మగువలు తమ చర్మాన్ని తేమగా ఉంచుకోవడానికి ఒక సహజసిద్ధమైన ఫేస్‌ప్యాక్‌ను కూడా ఉపయోగిస్తారట. బాగా పండిన అవకాడో లేదా బొప్పాయి లేదా రెండూ కలిపి గుజ్జులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించి ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మం తేమను సంతరించుకుంటుందట. ముఖ్యంగా బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ చర్మం పొడిబారిపోయి పొలుసులుగా ఊడిపోయే సమస్యను తగ్గిస్తుందట. తద్వారా చర్మం తాజాగా, ప్రకాశవంతంగా, మృదువుగా మారుతుందట. సాధారణంగా ఫేషియల్ కాస్త సమయంతో కూడుకున్నది. అయితే ఈ సమయాన్నీ వృథా చేయడం ఇష్టం లేని వారి కోసమే ప్రస్తుతం ఫేషియల్ షీట్ మాస్క్‌లు మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించుకునే అమ్మాయిల సంఖ్య కూడా రోజురోజుకీ పెరుగుతోంది. ఈ క్రమంలోనే సింగపూర్ అతివలు సైతం తమ అందాన్ని సంరక్షించుకోవడానికి వివిధ రకాల ఫేషియల్ షీట్ మాస్కుల్ని ఉపయోగిస్తారట. జుట్టు, గోళ్లను సంరక్షించుకోవడానికి సింగపూర్ అతివలు ఆర్గన్ ఆయిల్ వాడుతుంటారు. ఈ నూనెలో విటమిన్ 'ఇ', ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి చర్మానికి లోలోపలి నుంచి తేమనందించి తాజాగా కనిపించేలా చేస్తాయట. ఇందుకోసం ఈ నూనెతో చర్మం, జుట్టు, గోళ్లను కాసేపు మర్దన చేసుకోవాల్సి ఉంటుంది అంటున్నారు నిపుణులు. కొంతమందికి చర్మం, జుట్టు కుదుళ్లు పదే పదే జిడ్డుగా మారతాయి. తద్వారా జుట్టు ఎక్కువగా రాలిపోవడం, గడ్డిలా మారడం, చుండ్రు.. వంటి సమస్యలొస్తాయి. వీటి పరిష్కారానికి కొబ్బరి నూనెను ఉపయోగిస్తారట కొంతమంది సింగపూర్ భామలు. ఈ క్రమంలో పడుకునే ముందు కుదుళ్లకు, జుట్టుకు కొబ్బరి నూనెను పట్టించి.. కాసేపు మర్దన చేయాలి. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుందట.

జాగ్రత్తలు: ఉదర సంబంధిత సర్జరీలైన వాళ్లు, వెన్ను సమస్యలు, హెర్నియా ఉన్నవారు నిపుణుల సమక్షంలో చేయాలి.

ఆహారం: ఆహారంలో ఉప్పు ఎక్కువగా వాడొద్దు. బీట్‌రూట్, అల్లం, పసుపు, ద్రాక్ష, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి.



చినుకుల్లోనూ కళ్లు పొడిబారడం..!



ఎంత జాగ్రత్తగా ఉన్నా.. ఒక్కోసారి వాతావరణాన్ని బట్టి చర్మం పొడిబారడం, నిర్జీవంగా మారడం, పగుళ్లు రావడం.. వంటి సమస్యలు సహజం. అయితే ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో తయారు చేసుకునే ఫేస్ ప్యాక్స్ ద్వారా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.. బాగా పండిన అరటిపండు తీసుకొని మెత్తని గుజ్జుగా చేసుకోవాలి. దానికి చెంచా చొప్పున తేనె, పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మంపై అప్లై చేసుకొని 20 నుంచి 30 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తే ఫలితం ఉంటుంది. పెరుగు, తేనె

ఎండాకాలమే అనుకుంటాం కానీ... చినుకులు పడుతున్నా కొందరిలో కళ్లు పొడిబారడం తగ్గదు. నిజానికి దీనికీ కాలానికీ పెద్దగా సంబంధమే ఉండదు అంటారు నిపుణులు. ఇందుకు కన్నీళ్లు పెద్దగా ఉత్పత్తి కాకపోవడం, అశ్రుపొరకి ఇబ్బంది కలగడం, తేమ త్వరగా ఆవిరవ్వడం... ఇలా కారణాలు చాలానే. దీనివల్ల దురద, మంట, కళ్లు ఎర్రబడటంతో పాటు మసకబారడం, అతిగా నీళ్లు కారడం వంటి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ సమస్య మగవాళ్లతో పోలిస్తే ఆడవాళ్లలో ముఖ్యంగా వయసు పెరిగేకొద్దీ ఎక్కువగా ఉంటుందట. హార్మోన్ల అసమతుల్యత, గర్భధారణ, మెనోపాజ్, గర్భనిరోధక మాత్రలు అతిగా వాడటం, థైరాయిడ్ సమస్యలు... వంటివన్నీ ఈ ఇబ్బందిని పెంచేవే. ఇవి చాలవన్నట్లు స్క్రీన్‌ని అధికంగా చూడటం... ఈ క్రమంలో రెప్పలు కొట్టడం మర్చిపోవడం, ఏసీలో అతిగా గడపడం వంటివీ ప్రభావం చూపుతాయి.

అంతేకాదు, అందం కోసం కాంటాక్ట్ లెన్స్‌లను ఎక్కువ సేపు వాడినా ఐమేకప్ త్వరగా తొలగించకపోయినా పొడిబారడం పెరుగుతుంది. కాబట్టి, కళ్ల ఆరోగ్యాన్ని పట్టించుకోవాలి. ముఖ్యంగా కళ్ల వ్యాయామాలు చేయాలి. స్క్రీన్‌ని చూసేటప్పుడు కళ్లార్పుతున్నామా లేదా అనేది గమనించుకోవాలి. ఐమేకప్‌ని ఎక్కువసేపు ఉంచుకోకూడదు. అలాగే పూర్తిగా శుభ్రపరచుకోవాలి. ఇవన్నీ చేస్తున్నా సమస్య ఇబ్బందిపెడుతోంటే వైద్యుల సాయం తీసుకోవాలి.

మళ్లీ.. చర్మానికి మెరుపు.. ఇలా!

చర్మానికి తేమనందిస్తే, అరటిపండు నిర్జీవంగా మారిన చర్మాన్ని పునరుత్తేజితం చేస్తుంది అంటున్నారు నిపుణులు. బాదంపై ఉండే పొట్టు తొలగించి కొద్దిగా పాలు జత చేస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ముఖానికి, మెడకు ప్యాక్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందట. కొద్దిగా శెనగపిండి తీసుకొని అందులో తగినంత టొమాటో రసం వేసి మెత్తని పేస్ట్‌లా కలుపుకోవాలి. కావాలనుకుంటే ఇందులో కాస్త రోజ్‌వాటర్ కూడా జత చేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా అప్లై చేసుకొని.. 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చక్కని స్క్రబ్‌లా పని చేసి చర్మంపై ఉన్న మృతకణాల్ని తొలగిస్తుందట. అలాగే నిర్జీవమైన చర్మానికి తిరిగి జీవం పోసి తాజాగా కనిపించేలా చేస్తుంది.



సెన్సెక్స్ ▼ 81,592.45

నిఫ్టీ ▼ 25,144.30

గోల్డ్ 1,37,692 (10 గ్రాములు)
సిల్వర్ 1,81,040 (1 కిలో)
చమురు 8,346 (రూ. బ్యారెల్)

యూస్ డాలర్ $ 94.2300
బ్రిటన్ పౌండ్ £ 124.7474
యూరో € 104.1962
జపాన్ యెన్ ¥ 0.5893

ఎస్ బి ఐ రూ. 1,992.90
NTPC రూ. 3,937.70
Bharti Airtel రూ. 2,106.00
Grasim రూ. 3,034.00
Hindalco రూ. 943.60
Tata Motors Passenger Vehicles రూ. 287.40

బిజినెస్



$1.2 బిలియన్ డాలర్ల దోపిడీ

- ట్రేడర్‌ట్రెయిటర్‌పై ఎఫ్‌బీఐ అనుమానం
- చోరీలో $2.7 బిలియన్ డాలర్లు స్తంభించాయి
- బినాన్స్ దర్యాప్తు కొనసాగుతోంది
- ట్రేడర్‌ట్రెయిటర్‌పై ఎఫ్‌బీఐ ఆరోపణ

ఎఫ్‌బిఐ ప్రకారం, బినాన్స్ నుంచి దోచిన క్రిప్టోలో $1.2 బిలియన్ డాలర్లకుపైగా స్వాధీనం చేశారు. అమెరికా అధికారులు కొంత మొత్తాన్ని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. మిగతా మొత్తానికి కోర్టు అనుమతి పొందారు. అక్టోబర్ 29న జరిగిన దాడిలో సుమారు $6.3 బిలియన్ డాలర్ల డిజిటల్ ఆస్తులు దోచుకున్నారు. ట్రేడర్‌ట్రెయిటర్ అనే ఉత్తర కొరియా హ్యాకింగ్ బృందంపై ఎఫ్‌బీఐ అనుమానం వ్యక్తం చేసింది. దోపిడీలో ఎక్కువ భాగం దాదాపు 20 నిమిషాల్లో జరిగిందని బ్లాక్‌చెయిన్ రికార్డులు తెలిపాయి. దొంగిలించిన ఆస్తుల్లో $2.7 బిలియన్ డాలర్లకుపైగా ఇప్పటికే స్తంభింపజేశారు. బినాన్స్ లావాదేవీలకు సంతకాలు చేసే వ్యవస్థను హ్యాకర్లు నియంత్రించి ఉండొచ్చని టీఆర్‌ఎం ల్యాబ్స్ తెలిపింది. బినాన్స్ దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తుదారులను తప్పించేందుకు దొంగలు ఆస్తులను పలు వాలెట్లు, బ్లాక్‌చెయిన్‌లకు తరలించేందుకు ప్రయత్నించారు. చైన్‌అనాలిసిస్ ప్రకారం, వారు $325 మిలియన్ డాలర్ల స్టేబుల్‌కాయిన్లను ఈథీరియంగా మార్చారు. ఈ మార్పిడి దాదాపు 20 నిమిషాల్లో జరిగింది. చైన్‌అనాలిసిస్ ప్రకారం, అక్టోబర్ 29న తూర్పు అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 5:14 గంటలకు స్తంభింపజేతలు మొదలయ్యాయి. తాజా కోర్టు అనుమతి $1.2 బిలియన్ డాలర్లకుపైగా ఆస్తులకు వర్తిస్తుంది.

నవంబర్ 13న బంగారం ధర ₹1310 తగ్గి ₹1.38 లక్షలకు చేరింది

వెండి ₹5000 తగ్గింది

బెంగళూరులో భారత మార్కెట్లో బంగారం ధర వరుసగా ఐదో రోజూ తగ్గింది. నవంబర్ 13న 10 గ్రాముల బంగారం ధర ₹1310 తగ్గింది. 10 గ్రాముల బంగారం ధర ₹1.38 లక్షలకు చేరింది. అదే రోజు వెండి ధర కూడా 5000 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ ధరల పట్టికలో నవంబర్ 13నాటి రేట్లు నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర



₹1310 తగ్గి 13,849గా ఉంది. పది గ్రాముల ధర 1310 తగ్గి 1,38,490గా నమోదైంది. 22 క్యారెట్ల బంగారం గ్రాము ధర 120 తగ్గి 12,695గా నమోదైంది. పది గ్రాముల ధర 1200 తగ్గడంతో మొత్తం ధర 1,26,950కు చేరింది. ఈ రేట్లు నవంబర్ 13నాటి మార్కెట్ వివరాల్లో ఉన్నాయి. 18 క్యారెట్ల బంగారం గ్రాము ధర 98 తగ్గి 10,387గా నమోదైంది. పది గ్రాముల ధర 980 తగ్గడంతో మొత్తం ధర 1,03,870గా ఉంది. బంగారం ధరల పట్టికలో మూడు స్వచ్ఛతల వివరాలు నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం ధరలో గ్రాము, పది గ్రాముల రేట్లు విడిగా నమోదయ్యాయి. 24 క్యారెట్ల గ్రాము ధర తగ్గుదల 131గా ఉంది. పది గ్రాముల ధరలో మార్పు ₹1310గా నమోదైంది. 22 క్యారెట్ల రేట్లలో గ్రాముకు 120, పది గ్రాములకు 1200 తగ్గుదల నమోదైంది. 18 క్యారెట్ల రేట్లలో గ్రాముకు 98, పది గ్రాములకు 980 తగ్గింది. వెండి ధరలలోనూ పతనం కొనసాగింది. వెండి గ్రాము ధర నవంబర్ 13న 10 తగ్గి 195 రూపాయలకు చేరింది. కిలో వెండి ధర 5000 రూపాయలు తగ్గి 1.95 లక్షల రూపాయలకు చేరింది. నవంబర్ 13, 2026 శుక్రవారం రేట్లలో ఈ మార్పులు నమోదయ్యాయి.

అమెరికా మాత్రం అదనపు సరఫరా అందుకోలేదు...



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒప్పందం ప్రకటించిన తర్వాత రష్యా డీజిల్ ఎగుమతులు పెరిగాయి. అక్టోబరులో రోజుకు సుమారు 271,000 బ్యారెళ్ల డీజిల్‌ను రష్యా ఎగుమతి చేసింది. సెప్టెంబరులో ఈ పరిమాణం రోజుకు 135,000 బ్యారెళ్లుగా ఉంది. అయితే అదనపు ఇంధన సరఫరాల్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు అమెరికాకు చేరలేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ కుదుర్చుకున్నట్లు ప్రకటించిన ఒప్పందం ప్రపంచ మార్కెట్లకు ఇంధనం పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అమెరికా కొనుగోలుదారుల కోసం బయలుదేరిన ట్యాంకర్లు మార్గం మార్చుకున్నాయి. బ్రెజిల్, టర్కీ మార్కెట్లకు ఇంధనం చేరింది. ప్రతిపాదిత అమెరికా సరఫరాలపై అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. కనీసం రెండు ట్యాంకర్లు ఇటీవలి వారాల్లో అమెరికా మార్గం మార్చుకున్నాయి. రష్యా డీజిల్‌తో ఉన్న అజియోయి ఫనెండెస్ నౌక అమెరికా తూర్పు తీరంలో కొనుగోలుదారుని ఎదురుచూస్తోంది. నౌక యజమానితో చర్చలు కొనసాగుతున్నాయని వైట్‌హౌస్ తెలిపింది. వాషింగ్టన్ ఒత్తిడి తర్వాత అక్టోబరు 9న ట్రంప్‌పుతిన్ ఒప్పందం ప్రకటించారు. ఉక్రెయిన్ రష్యా చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులు నిలిపివేయాలని అమెరికా ఒత్తిడి చేసింది. ట్రంప్ వెంటనే 300,000 టన్నులకు పైగా డీజిల్ పంపుతామని తెలిపారు. నవంబరులో మరో 500,000 టన్నులు, ఆ తర్వాత ఒక మిలియన్ టన్ను పంపుతామని ట్రంప్ చెప్పారు. అమెరికాలో పెరిగిన డీజిల్ ధరలు వినియోగదారులు, రవాణావ్యవసాయ వ్యాపారాలపై ఒత్తిడి తెచ్చాయి. ప్రతిపాదిత సరఫరాల కోసం అక్టోబరు 9న లైసెన్స్ జారీ అయింది. అమెరికా ట్రెజరీ శాఖకు చెందిన విదేశీ ఆస్తుల నియంత్రణ కార్యాలయం జనరల్ లైసెన్స్ నంబర్ 135ను జారీ చేసింది. ఆ లైసెన్స్ రష్యా డీజిల్ విక్రయం, రవాణా, దిగుమతికి ఆరు నెలలు అనుమతించింది. లావాదేవీల గడువు ఏప్రిల్ 2027 వరకు ఉంది.

విదేశీ పెట్టుబడుల కొనసాగింపు...



ముంబైలో శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి 12 పైసలు పడిపోయి 94.24 వద్ద ముగిసింది. ఉదయం రూపాయి పరిమిత పరిధిలో కదిలింది. ప్రారంభ లావాదేవీల్లో రూపాయి ఏడు పైసలు బలపడి 94.05 వద్దకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ బలపడటం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అయితే విదేశీ మూలధన ప్రవాహం కొనసాగడం రూపాయికి మద్దతిచ్చింది. ముడిచమురు ధరల తగ్గుదల, అనుకూల బాహ్య పరిస్థితులు కూడా సానుకూల సంకేతాలిచ్చాయి. అంతర్‌బ్యాంకు విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో రూపాయి సుమారు 94.07 వద్ద ప్రారంభమైంది. తర్వాత 94.05 వరకు బలపడింది. ఈ స్థాయి గత ముగింపుతో పోలిస్తే ఏడు పైసల లాభాన్ని సూచించింది. గురువారం రూపాయి 41 పైసలు క్షీణించి 94.12 వద్ద ముగిసింది. ఆరు ప్రధాన కరెన్సీలతో డాలర్ విలువను కొలిచే సూచీ 0.02 శాతం తగ్గి 103.15 వద్ద నిలిచింది. ఈ వివరాలను ఈఎంఎస్ నవంబర్ 13, 2026న తెలిపింది.

సీఈఓ కోసం అన్వేషణ మొదలైంది..



జెన్సెన్ హువాంగ్ గురువారం రాజీనామా చేయడంతో, ఎన్విడియా బేగున్లో కొత్త సీఈఓ కోసం అన్వేషణ ప్రారంభించింది. వివాహేతర సంబంధాల ఆరోపణల వివాదం ఈ మార్పుకు కారణమైంది. ఒక ఆరోపణ చైనాకు గూఢచర్యం చేస్తున్నారనే అనుమానమున్న మహిళతో సంబంధించింది. ఎన్విడియా బోర్డు ప్రస్తుత సీఏఫ్ఓ కొలెట్ క్రెస్‌ను తాత్కాలిక సీఈఓగా నియమించింది. శాశ్వత వారసుడు ఎంపికయ్యే వరకు క్రెస్ సీఏఫ్ఓ బాధ్యతలు కొనసాగిస్తారు. సంస్థ అంతర్గత, బాహ్య అభ్యర్థులను పరిశీలిస్తోంది. విశ్లేషకులు సాంకేతిక పరిజ్ఞానం, స్పష్టమైన దృష్టి, ఆర్థిక నైపుణ్యమున్న నాయకుడిని కోరుతున్నారు. కృత్రిమ మేధ అభివృద్ధిలో ఎన్విడియా ప్రధాన పెట్టుబడిదారు, చిప్ తయారీదారు. పెద్ద సంస్థను నడిపిన అనుభవం కూడా కీలకమవుతుందని భావిస్తున్నారు. సంభావ్య అభ్యర్థుల్లో భారతీయ మూలాలున్న ముగ్గురు అధికారులు ఉన్నారు. మైక్రాన్ సీఈఓ సంజయ్ మెహ్రోత్రా ఎన్విడియాతో సన్నిహితంగా పనిచేశారు. మెహ్రోత్రా 2017 నుంచి మైక్రాన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. మెహ్రోత్రా 1988లో సాన్‌డిస్క్‌ను సహవ్యవస్థాపించారు. 2011 వరకు సీఈఓగా పనిచేసి, 2016లో సంస్థ విక్రయానికి ముందు దాన్ని ఫార్చ్యూన్ 500 సెమీకండక్టర్ సంస్థగా తీర్చిదిద్దారు. మైక్రాన్ విలువ కృత్రిమ మేధ మౌలిక వసతుల డిమాండ్‌తో సుమారు $1 ట్రిలియన్‌కు చేరింది. పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సీఈఓ నికేష్ అరోరా, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ కూడా పరిశీలనలో ఉన్నారు.

క్రీడలు

మీరట్ రేస్‌వాకర్ ప్రియాంక గోస్వామికి అర్జున అవార్డు దక్కనుంది



అంతర్జాతీయ రేస్‌వాకర్ ప్రియాంక గోస్వామికి రాష్ట్రపతి భవన్‌లో అర్జున అవార్డు ప్రదానం చేయనున్నారు. 2022 కామన్వెల్త్ క్రీడల్లో ప్రియాంక 10 వేల మీటర్ల నడకలో రజత పతకం గెలిచారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు సహా పలు పోటీల్లో ఆమె భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. అవార్డు కార్యక్రమం కోసం ప్రియాంక తండ్రి మదన్ గోస్వామి, తల్లి అనితా గోస్వామితో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. ప్రారంభ దశ కోచ్ గౌరవ్ త్యాగీని కూడా ఆమె కార్యక్రమానికి ఆహ్వానించారు.

పరుగుల ఓటమికి పిచ్ మార్పు

విల్ యంగ్ 125 పరుగులతో న్యూజిలాండ్ భారీ స్కోరును నిర్మించారు


న్యూజిలాండ్ చేతిలో భారత్ 244 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్డే చరిత్రలో భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమి. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పిచ్ మార్పును ప్రధాన కారణంగా చెప్పారు. బ్యాటింగ్‌లో తప్పిదాలు, జారిన క్యాచ్‌లు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. మ్యాచ్ ఆరంభంలోనే రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ క్యాచ్‌లు వదిలారు. విల్ యంగ్‌కు లభించిన



అవకాశాలు న్యూజిలాండ్‌కు కీలకంగా మారాయి. యంగ్ శతకంతో న్యూజిలాండ్ భారీ స్కోరును సాధించింది. విల్ యంగ్ 125 పరుగులతో న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. న్యూజిలాండ్ మొత్తం 333 పరుగులు చేసింది. భారత జట్టు మాత్రం 89 పరుగులకే ఆలౌటైంది. పోస్ట్‌మ్యాచ్ ప్రజెంటేషన్‌లో శ్రేయస్ అయ్యర్ పిచ్‌పై మాట్లాడారు. తొలి, రెండో ఇన్నింగ్స్‌ల్లో పిచ్ చాలా భిన్నంగా ఉందన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ బాగుందని భారత్ భావించిందని చెప్పారు. మ్యాట్ హెన్రీ సరైన ప్రాంతాల్లో బౌలింగ్ చేశారని శ్రేయస్ అయ్యర్ పేర్కొన్నారు. హెన్రీ ప్రదర్శనకు తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు. కొన్ని క్యాచ్‌లు జారినా, ఆటలో అది జరుగుతూనే ఉంటుందని చెప్పారు. డ్రెస్సింగ్‌రూమ్‌లో భారత్ లక్ష్యాన్ని సులభంగా ఛేదిస్తామని భావించిందని అయ్యర్ తెలిపారు. బంతి లోపలికి, బయటికి సీమ్ అవడంతో పరిస్థితి మారిందన్నారు. భారత బ్యాటర్ల ప్రతి వికెట్ మంచి బంతికే దక్కిందని వివరించారు. శ్రేయస్ అయ్యర్ మ్యాచ్‌ను మరిచి తప్పిదాలను పరిశీలించాల్సి ఉందన్నారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఏం తప్పిందో ఆలోచించాలని సూచించారు. 2000లో శ్రీలంక భారత్‌ను 245 పరుగుల తేడాతో ఓడించింది.

వికెట్లతో భారత బ్యాటింగ్‌ను ఛిద్రం

మౌంట్ మౌంగనూయిలో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో న్యూజిలాండ్ భారత్‌ను ఓడించింది. న్యూజిలాండ్ 333 పరుగులు చేయగా, భారత్ 26.4 ఓవర్లలో 89 పరుగులకే ఆలౌటైంది. 244 పరుగుల ఈ విజయం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్‌ను నిలిపింది. మాట్ హెన్రీ భారత బ్యాటింగ్‌ను ఆరు వికెట్లతో కుప్పకూల్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ పరుగులేమీ చేయకుండానే వెనుదిరిగారు. మాథ్యూ ఫిషర్ మూడు వికెట్లు తీయడంతో భారత్ లక్ష్యఛేదనలో నిలదొక్కుకోలేకపోయింది. విల్ యంగ్ 125,



టిమ్ సీఫర్ట్ 58 పరుగులతో న్యూజిలాండ్‌కు బలమైన ఆరంభం ఇచ్చారు. భారత ఫీల్డర్లు ఆరంభంలో రెండు అవకాశాలు జారవిడిచారు. చివరి పది ఓవర్లలో భారత బౌలర్లు న్యూజిలాండ్‌ను 333 పరుగులకు పరిమితం చేశారు. 89 పరుగులు 2000 తర్వాత భారత్‌ది మూడో అత్యల్ప వన్డే స్కోరు. 244 పరుగుల ఓటమి భారత వన్డే చరిత్రలో రెండో అతిపెద్ద పరాజయం. భారత్ సిరీస్‌లో 21తో ముందున్నా, న్యూజిలాండ్ పోటీలోకి వచ్చింది. చివరి వన్డేలో భారత్ మరింత పదునైన ప్రతిస్పందన ఇవ్వాల్సి ఉంది.

భారత్ ఆశలను నిలిపిన లక్ష్య సేన్

లక్ష్య సేన్ సెమీఫైనల్లో ఇండోనేషియా ఆరో సీడ్ అల్వీ ఫర్హాన్‌ను ఎదుర్కోనున్నాడు

కుమమోటో మాస్టర్స్ జపాన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో లక్ష్య సేన్ సెమీఫైనల్ చేరాడు. భారత్ తరఫున లక్ష్య ముందడుగు వేయగా, కిదాంబి శ్రీకాంత్ శుక్రవారం ఓటమితో నిష్క్రమించాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 13వ స్థానంలో ఉన్న లక్ష్య, యుషి తనాకాను క్వార్టర్‌ఫైనల్లో ఓడించాడు. ఆ పోరు 40 నిమిషాల్లో 2116, 2115 స్కోర్లతో ముగిసింది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్



ర్యాంకింగ్స్‌లో లక్ష్య ప్రస్తుతం పన్నెండో స్థానంలో ఉన్నాడు. చైనాలో జరిగే సీజన్ ముగింపు టోర్నమెంట్‌కు అర్హత సాధించాలంటే లక్ష్య టాప్ ఎనిమిదిలోకి రావాలి. లక్ష్య ఖాతాలో 64,980 పాయింట్లు ఉన్నాయి. ఎనిమిదో సీడ్ లక్ష్య ఇటీవల మైలో ఓపెన్ గెలిచాడు. సెమీఫైనల్లో లక్ష్య ఇండోనేషియాకు చెందిన ఆరో సీడ్ అల్వీ ఫర్హాన్‌తో తలపడనున్నాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో పదో స్థానంలో ఉన్న ఫర్హాన్‌తో లక్ష్య గత రెండు పోరల్లోనూ ఓడిపోయాడు. మరోవైపు, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 31వ స్థానంలో ఉన్న శ్రీకాంత్ స్థిరత్వం కోల్పోయాడు. జపాన్‌కు చెందిన ప్రపంచ 15వ ర్యాంకర్ కోకి వతనాబే చేతిలో శ్రీకాంత్ ఓటమి చవిచూశాడు. శ్రీకాంత్ రెండో గేమ్‌లో 125 అధిక్యంలో ఉన్నాడు. వరుస తప్పిదాలు అతడి అధిక్యాన్ని కరిగించాయి. వతనాబే చివరి 19 పాయింట్లలో 16 గెలిచాడు. దీంతో జపాన్ ఆటగాడు సెమీఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నాడు. లక్ష్యతనాకా తొలి గేమ్‌లో వేగవంతమైన ర్యాలీలు సాగాయి. పొడవైన ర్యాలీ 23 షాట్లకే పరిమితమైంది. లక్ష్య 55 నుంచి పుంజుకుని 117 అధిక్యం సాధించాడు. తనాకా 1213, 13 14 వరకు పోరాడాడు. లక్ష్య ఒత్తిడి పెంచి 1714కు చేరాడు. రెండో గేమ్‌లో స్కోరు 33, తరువాత 99గా సమమైంది. లక్ష్య కీలక రిటర్న్‌లతో 1411కు చేరాడు. ప్రత్యర్థి నెట్‌లో బంతి కొట్టడంతో లక్ష్య ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. గుంటూరుకు చెందిన 33 ఏళ్ల శ్రీకాంత్ గతంలో వతనాబేను రెండుసార్లు ఓడించాడు. అయితే వతనాబే నిర్ణాయక దశలో స్మాష్‌లతో మ్యాచ్‌ను గెలుచుకున్నాడు.

ఫుట్‌బాల్‌తో తన నిబద్ధత మాత్రం మారదని స్పష్టం

- పోచెట్టినో హైతీతో రెండు మ్యాచ్‌లు పర్యవేక్షిస్తారు.
- పోచెట్టినో అమెరికా జట్టును ప్రపంచకప్ చివరి పదహారు దశకు చేర్చారు.
- పోచెట్టినో హైతీ మ్యాచ్‌లను పర్యవేక్షిస్తారు.

మాంచెస్టర్ యునైటెడ్ కొత్త మేనేజర్‌గా నియమితుడైన మౌరిసియో పోచెట్టినో, అమెరికా జట్టుకు వీడ్కోలు పలికారు. అమెరికాలో శుక్రవారం మాట్లాడిన పోచెట్టినో, యునైటెడ్‌లో చేరడం కెరీర్‌లో అత్యంత కఠిన నిర్ణయమన్నారు. మైఖేల్ కారిక్‌ను తొలగించిన గంటలకే నియామకం అధికారికమైంది. 54 ఏళ్ల పోచెట్టినో ఆగస్టులో అమెరికా కోచ్‌గా ఒప్పందాన్ని పొడిగించారు. ఆ ఒప్పందం ప్రకారం 2030 ప్రపంచకప్ వరకు ఆయన పదవిలో కొనసాగాల్సి ఉంది. రెండేళ్ల విజయవంతమైన బాధ్యతకు ముగింపు పలుకుతూ పోచెట్టినో కన్నీళ్లు ఆపుకున్నారు. అమెరికా ఫుట్‌బాల్ నుంచి వీడ్కోలు సమయంలో పోచెట్టినో భావోద్వేగానికి లోనయ్యారు. ఆ దేశం, సిబ్బంది, ఆటగాళ్ల నుంచి ఎంతో నేర్చుకున్నామని ఆయన చెప్పారు. నమ్మిన ప్రాజెక్టును వదిలేయడం నిర్ణయాన్ని మరింత కష్టతరం చేసిందన్నారు. అమెరికా జట్టు తదుపరి రెండు సీఓఎన్సీఏసీఏఎఫ్ నేషన్స్ లీగ్ మ్యాచ్‌లను పోచెట్టినో పర్యవేక్షిస్తారు. హైతీతో మ్యాచ్‌లు శనివారం, వచ్చే మంగళవారం జరగనున్నాయి. ఆ బాధ్యతల అనంతరం ఆయన ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ దిగ్గజంతో పని ప్రారంభిస్తారు. పోచెట్టినో అమెరికా జట్టును ఈ ఏడాది ప్రపంచకప్ చివరి పదహారు జట్ల దశకు నడిపించారు. టోటెన్‌హామ్, చెల్సియా, పారిస్ సెయింట్‌జర్మైన్ మాజీ కోచ్ ఆ అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. సిబ్బంది, ఆటగాళ్ల సహకారం తనను సంతోషపరిచిందన్నారు. మాంచెస్టర్ యునైటెడ్ మార్పు చర్చలు వేగంగా జరిగాయని పోచెట్టినో తెలిపారు. గత శుక్రవారం అమెరికాకు చేరుకున్న తర్వాత ఆదివారం మధ్యాహ్నం పరిస్థితి మొదలైందన్నారు. ఒప్పందం కుదిరిన తర్వాత ఆటగాళ్లకు విషయం చెప్పగా వారు మద్దతిచ్చారు. ఆగస్టులో ఒప్పందం పొడిగించినప్పుడు ప్రీమియర్ లీగ్‌కు తిరిగి వెళ్లాలని అనుకోలేదని పోచెట్టినో చెప్పారు. అయితే మాంచెస్టర్ యునైటెడ్ వంటి జట్టుకు అవకాశం అరుదుగా వస్తుందన్నారు.



'ఇట్లు అర్జున' సక్సెస్ మీట్



వుదయం సినిమా: కింగ్ నాగార్జున సమర్పణలో వచ్చిన లేటెస్ట్ హార్ట్‌బస్టర్ 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయమైన ఈ చిత్రంలో అనస్వర రాజన్ కథానాయికగా నటించింది. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. దర్శకుడు వెంకీ కుడుముల వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్ల లో విడుదలైంది. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్ నిర్వహించింది.సక్సెస్ మీట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది నాకు చాలా నోస్టాల్జిక్ మూమెంట్. ఎందుకంటే 'శివ' సినిమా పూర్తయిన తర్వాత ఫస్ట్ కాపీని ఇక్కడే చూశాం. అందుకే దీనికి శివ థియేటర్ అని కూడా పేరు పెట్టాం. ముందుగా ఇట్లు అర్జున సినిమా టీమ్ అందరికీ అభినందనలు. ఈ సినిమాకు డీఓపీ రాజా కూడా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. ఈ సినిమా చూసే నా 100వ సినిమాకు తనను డీఓపీగా తీసుకున్నా, దర్శకుడు మహేష్ ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. మాటలు రాని హీరోతో ఒక కథ చెప్పడం అంత ఈజీ కాదు. అలాంటి కథను చాలా అద్భుతంగా తీశాడు. యాక్షన్, సౌండ్.. ఇలా ప్రతి అంశాన్ని అద్భుతంగా డిజైన్ చేశారు. మహేష్‌కు చాలా గొప్ప భవిష్యత్తు ఉంటుంది. వెంకీ ప్రొడక్షన్‌ను అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. సినిమా చూసిన తర్వాత అనస్వరకు నేను ఫ్యాన్ అయిపోయాను. తను చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమా చూసిన ఆడియన్స్ అనీష్ గురించి చాలా గొప్పగా చెబుతున్నారు.



నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మాతగా పవర్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనర్



వుదయం సినిమా: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు వరల్డ్ వైడ్‌గా ఉన్న క్రేజ్ గురించి మనం చెప్పనక్కర్లేదు. నవరసాల్లో ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసే ఈ స్టార్ హీరో.. ఇప్పుడు కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ గా పేరున్న డైరెక్టర్ అనిల్ రావిపూడితో ఓ పవర్ ప్యాక్‌డ్ మూవీ చేయటానికి రెడీ అయ్యారు. ఈ ప్రెస్టీజియస్ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై నందమూరి కళ్యాణ్ రామ్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్, అనిల్ రావిపూడి వారి అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. అవి పూర్తి కాగానే ఈ సినిమాను ప్రారంభిస్తారు. దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, అనిల్ రావిపూడి కలిసి ఉన్న ఫొటోను షేర్ చేశారు. త్వరలోనే ఈ క్రేజీ కాంబో మూవీకి సంబంధించిన వివరాలను ప్రకటిస్తామని టీమ్ తెలియజేసింది.

రూ. 36.24 కోట్ల ఎంవోయూ కుదుర్చుకున్న 'నమస్తే వరల్డ్'

వుదయం **సినిమా:** భూమా మౌనికా మంచు, నటుడు, వ్యాపారవేత్త మంచు మనోజ్ సంయుక్తంగా స్థాపించిన హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే స్టోరీటెల్లింగ్, టాయ్ స్టార్టప్ 'నమస్తే వరల్డ్', ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చేనేత, జౌళి రంగంలో కీలక ఒప్పందం (MoU) కుదుర్చుకుంది.



గురువారం విశాఖపట్నంలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా రూ. 36.24 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీని ద్వారా కర్నూలు, విశాఖపట్నంలో సస్టైనబుల్ అపెరల్, చేనేత, బొమ్మల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.చేనేత కార్మికులు నేసిన ఏ ఒక్క వస్త్రం కూడా వృథా కాకుండా ఉండేలా ఒక సమగ్ర, పర్యావరణ హితమైన తయారీ వ్యవస్థగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఇందులో భాగంగా చేనేత వస్త్రాలతో దుస్తులను తయారు చేయడంతో పాటు, మిగిలిన వస్త్రాలతో బొమ్మలు, సాఫ్ట్ టాయ్స్ తయారు చేస్తారు. ఈ రెండు కేంద్రాల ద్వారా సుమారు 950 మందికి ప్రత్యక్షంగా, సప్లై చైన్, లాజిస్టిక్స్, అనుబంధ సేవల విభాగాల్లో మరో 100 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఘనంగా 'స్కాలర్' సినిమా ఫస్ట్ లుక్ ఆవిష్కరణ!

వుదయం **సినిమా:** శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిట బుల్ ట్రస్ట్ & సంతోష్ ఫిలిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలోపొగాకు శిరీష మహేష్ న్యూ జెర్సీ యూఎస్ఏ వారి సౌజన్యంతో కౌశిక్, ప్రతిభా సిన్హా హీరో హీరోయిన్స్ గా, సుధాకర్ గౌడ్, పెంచల్ రెడ్డి ముఖ్య పాత్ర ల్లో నటిస్తున్న చిత్రం 'స్కాలర్'. ఈరోజు నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ వేదికగా శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలిమ్స్ మరియు రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గతంలో ఎన్నో సందేశాత్మక బాలల చిత్రా లను నిర్మించిన డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ కమర్షియల్ సందేశాత్మక చిత్రం 'స్కాలర్' (Scholar) ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ వేదుకలో ఘనంగా విడుదలైంది.ఈ కార్యక్రమానికి బి.జి.ఆర్ మైనింగ్ డైరెక్టర్ శ్రీ బాలకోటి రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేయగా... జూబ్లీహిల్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి రెడ్డి గారు మరియు రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ పెంచల్ రెడ్డి గారు విశిష్ట అతిథులుగా పాల్గొని 'స్కాలర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సంద ర్భంగా దర్శక నిర్మాత డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ... సమాజంలో యువత ను పెడదోవ పట్టిస్తూ నిలువెల్ల ముంచేస్తున్న డ్రగ్స్ మరియు గంజాయి అనే మహమ్మారి బారి న పడకుండా యువతను ఎలా రక్షించాలి, వాటి ప్రభావం నుంచి వారిని ఎలా వెనక్కి తీసుకు



రావాలనే ప్రధానాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఒక కుర్రాడు డ్రగ్స్‌కు బానిసలైన వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఒక డ్రగ్ కనిపెట్టి అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించడం, ఆ డ్రగ్ మాఫియా అతని కుటుంబాన్ని మరియు చెల్లెలిని అంతం చేస్తే... ఆ డ్రగ్ మాఫియాను ఒక స్పిరిచ్యువల్ బ్యాక్‌డ్రాప్‌లో దేశం నివ్వెరపోయే రీతి లో హీరో ఎలా అంతం చేస్తాడనే ఉత్కంఠభరితమైన కథాంశంతో ఈచిత్రం ఉంటుందని వెల్ల డించారు. త్వరలోనే సినిమా షూటింగ్ విశేషాలను తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

20న O.M గ్రాండ్ రిలీజ్..



వుదయం సినిమా: జాతీయ అవార్డులు అందుకున్న వెర్సటైల్ స్టార్ ధనుష్, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రల్లో భారీ అంచనాల మధ్య రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'ఓం: చాప్టర్ 1 – రుధిరం: ది బ్లడ్ వుడ్' సినిమాను తెలుగులో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నవంబర్ 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఇటీవలే 'అమరన్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషనల్ హిట్ కొట్టి అందరి దృష్టిని ఆకర్షించిన టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పెరియసామి ఈ చిత్రానికి కథను అందించి, స్వయంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రేజీ మల్టీస్టారర్‌లో ధనుష్, మమ్ముట్టిలతో పాటు నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, డాన్సింగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సీనియర్ నటుడు నజీరుద్దీన్ షా, మలయాళ విలక్షణ నటుడు ఇంద్రన్స్, టాలీవుడ్ యంగ్ యాక్టర్ చైతు జొన్నలగడ్డ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఉత్కంఠభరితమైన స్టోరీ లైన్, కళ్లు చెదిరే హై–వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అద్భుతమైన నటీనటుల కలయికతో ఈ మూవీ ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వనుందని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది.ఈ క్రమంలోనే ప్రమోషన్స్ వేగవంతం చేసిన చిత్రయూనిట్.. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేసి సినిమాపై ఉన్న క్యూరియాసిటీ రెట్టింపు చేశారు.

తెలుగు చిత్ర పరిశ్రమలో గుత్తాధిపత్యం..

వుదయం **సినిమా:** తెలుగు చిత్ర పరిశ్రమలో గుత్తాధిపత్యం, బంధుప్రీతి, చిన్న నిర్మాతలకు జరుగుతున్న అన్యాయంపై 'ఓ అందాల రాక్షసి' చిత్ర దర్శకుడు, కథానాయకుడు షెరాజ్ మెహదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో తెలుగు సినిమాలతో పాటు హైదరాబాద్ కేంద్రంగా తెరకెక్కుతున్న హైదరాబాదీ సినిమాలకు కూడా ప్రభుత్వ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై గత ఏడాదిన్నరగా పోరాటం చేస్తున్నానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ప్రముఖ మల్టీప్లెక్స్ సంస్థలు, ఫిల్మ్ చాంబర్‌కు కూడా తుది నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు.



తన పోరాటం దాదాపు 90 శాతం పూర్తయిందని ప్రకటించారు.సినిమా నిర్మాణం వెనుక నిర్మాతల ఆలోచనా విధానం గురించి షెరాజ్ మెహదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాతల్లో ప్యాషన్‌తో సినిమాలు తీసేవారు, కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకునేవారు అంటూ రెండు రకాలుంటారని అన్నారు. కేవలం వ్యాపార ధోరణితో సినిమాలు తీసేవారి కారణంగా మంచి కథలు, నాణ్యమైన చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రావడం లేదని అభిప్రాయపడ్డారు. సినిమా అంటే ప్యాషన్ ఉండాలని, కొత్త ఆలోచనలతో చిత్రాలు రూపొందించే చిన్న నిర్మాతలను పరిశ్రమ ప్రోత్సహించాలని సూచించారు.తెలంగాణలో సినిమా నిర్మాణ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమని షెరాజ్ మెహదీ స్పష్టం చేశారు. సినిమా విడుదలైన తర్వాత నష్టాలు ఎదురైతే కనీసం 20 నుంచి 30 శాతం వరకు తిరిగి రికవరీ అయ్యేలా సబ్సిడీ విధానం ఉండాలని కోరారు. చిన్న రాష్ట్రాల్లో సైతం సినిమా రంగానికి వివిధ రూపాల్లో ప్రోత్సాహకాలు అందుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదాయాన్ని ఆర్జిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమలో మాత్రం నిర్మాతలకు సరైన సబ్సిడీ విధానం లేకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. తెలుగు సినిమాలతో పాటు హైదరాబాద్‌లో రూపొందే హైదరాబాదీ చిత్రాలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గుత్తాధిపత్యం, బంధుప్రీతిపై తీవ్ర విమర్శలుతెలుగు చిత్ర పరిశ్రమలో కొందరి ఆధిపత్యం కొనసాగుతోంది.

'ఆకాశంలో ఒక తార'లో ప్రేక్షకులు గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ చేశా..

వుదయం **సినిమా:** వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'.ఆకాశంలో ఒక తార' నవంబర్ 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సాత్విక వీరవల్లి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మీ నేపథ్యం గురించి చెప్పండి? ఈ అవకాశం ఎలా వచ్చింది?

నేను యూఎస్‌లో పుట్టి పెరిగాను. ఇంజనీరింగ్, మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఒక సంస్థలో రెండేళ్లు ఇంజనీర్‌గా పనిచేశాను. క్రియేటివ్ రంగంలోకి వస్తే బాగుంటుందనిపించింది. మొదట 'కాంత' సినిమాకు ఆడిషన్ ఇచ్చాను. కానీ అందులో ఎంపిక కాలేదు. అదే ప్రొడ్యూసర్ మరో తమిళ సినిమా ఉందని చెప్పడంతో అందులో ఆడిషన్ ఇచ్చాను. ఆ సినిమాకు ఎంపిక కావడంతో ఇండియా వచ్చాను. కొన్ని రోజుల తర్వాత 'ఆకాశంలో ఒక తార' అవకాశం వచ్చింది. దీంతో నా ఉద్యోగాన్ని పక్కనపెట్టి నటన వైపు వచ్చాను.

ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?

–ఇందులో నా పాత్ర నాకు చాలా ఇష్టం. చాలా ఇన్నోసెంట్ క్యారెక్టర్. అయితే నా రియల్ లైఫ్ వ్యక్తిత్వం అలా ఉండదు. నాకు ఏదైనా అనిపిస్తే మొహం మీదే చెప్పేస్తాను. సినిమాలో నా పాత్ర చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఎప్పుడూ అంతరిక్షం గురించే ఆలోచిస్తూ ఉంటుంది. నా బాల్యంలో మాత్రం నేను కూడా ఇలాగే అమాయకంగా ఉండేదాన్ని. ఆ జ్ఞాపకాలను ఈ పాత్ర చేయడానికి ఉపయోగించుకున్నాను.

ఈ క్యారెక్టర్ చేయడానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?

–నాకు స్టోన్స్ మీద కొంత అవగాహన ఉంది. అయితే ఇంజనీరింగ్‌కు, ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌కు చాలా వ్యత్యాసం ఉంటుంది. అయినప్పటికీ నాకు ఒక పునాది ఉండటంతో మిగతా విషయాలన్నీ అర్థం చేసుకోగలిగాను. అలాగే స్క్రిప్ట్‌ను కూడా చాలా లోతుగా అర్థం చేసుకున్నాను.

దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించడం ఎలా అనిపించింది?

–దుల్కర్ నాకు చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా మంచి వ్యక్తి. మొదటి రోజు షూటింగ్‌లో నేను చాలా టెన్షన్ పడ్డాను. ఇందులో ఒక జాతర సీన్ ఉంది. అందులో చాలా మంది మధ్యలో నటించాల్సి ఉంటుంది. మొదట్లో చాలా భయపడ్డాను. ఆ సమయంలో దుల్కర్ ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. **శ్రుతి హాసన్, రుహాని శర్మలతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?**

–శ్రుతి హాసన్, రుహాని శర్మ అద్భుత మైన పెర్ఫార్మర్స్. అలాంటి వాళ్లతో కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా అనిపించింది. రుహానీ గారిని తొలిసారి కలిసినప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏదైనా హెల్ప్ కావాలంటే నన్ను అడగమని చెప్పారు. శ్రుతి హాసన్ ఒక పవర్‌హౌస్. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.



నవంబర్ 15, ఆదివారం జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం

మానవత్వమే జీవిత సిద్ధాంతంగా సాగుతున్న చదలవాడ శ్రీనివాసరావు!

కన్నీటిని తుడిచిన మానవత్వం మాత్రమే అతనికి శాశ్వత గౌరవాన్ని సంపాదించి పెడతాయి.సంపాదించడం ఒక కళ అయితే... సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వడం ఒక సంస్కారం. ఆ సంస్కారాన్ని తన జీవిత ప్రయాణంలో భాగం చేసుకున్న వ్యక్తుల్లో ప్రముఖ సినీ నిర్మాత, పంపిణీదారుడు, దర్శకుడు శ్రీ చదలవాడ శ్రీనివాసరావు ఒకరు.

చిత్రపురి కాలనీకి ఆపద్బాంధవుడు!

ఒక వ్యక్తి చేసిన సహాయం ఎంత విలువైనదో తెలుసుకోవాలంటే, ఆ సహాయం అందకపోతే ఎంతమంది జీవితాలు అంధకారంలోకి వెళ్లేవో ఆలోచించాలి.తెలుగు సినీ పరిశ్రమలో వేలాది మంది కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసిన చిత్రపురి కాలనీ ఒకానొక సమయంలో ఆర్థిక, బ్యాంకింగ్ సమస్యలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంది. పలు కారణాలతో బ్యాంకులు కాలనీ ఆస్తులను స్వాధీనం చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. వేలాది కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఆ క్లిష్ట సమయంలో సమస్య పరిష్కారానికి ముందుకు రావడానికి చాలామంది వెనుకాడినప్పటికీ, చదలవాడ శ్రీనివాసరావు మాత్రం వెనుకడుగు వేయలేదు. కోట్లాది రూపాయల ఆర్థిక సహాయం అందించి చిత్రపురి కాలనీ సంక్షోభం నుంచి బయటపడేందుకు కీలకంగా నిలిచారు.ఆయన ఆ సమయంలో అందించిన సహాయం లేకపోయి ఉంటే చిత్రపురి కాలనీలో నివసిస్తున్న ఐదువేలకు పైగా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చేది.ఒక వ్యక్తికి ఆర్థిక సహాయం చేయడం ఒక ఎత్తు... వేలాది కుటుంబాల గృహాలను, వారి భవిష్యత్తును కాపాడేందుకు ముందుకు రావడం మరో ఎత్తు.అందుకే చిత్రపురి కాలనీ చరిత్రలో ఆయన అందించిన సహాయం ఒక ఆర్థిక లావాదేవీగా మాత్రమే కాకుండా, వేలాది కుటుంబాలకు అందించిన భరోసాగా గుర్తుండిపోతుంది.

చిన్న సినిమాలకు పెద్ద మనసుతో ముప్పై కోట్ల చేయూత! సినీ పరిశ్రమలో పెద్ద సినిమాల హడావుడి మధ్య చిన్న సినిమాల మనుగడ నానాటికీ ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రతిభ ఉన్న దర్శకులు, కొత్త ఆలోచనలు ఉన్న రచయితలు, నటీనటులకు అవకాశాలు కల్పించాలంటే ఆర్థికంగా వెన్నుదన్ను అవసరం.ఈ వాస్తవాన్ని గుర్తించిన చదలవాడ శ్రీనివాసరావు చిన్న సినిమాల మనుగడ కోసం ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.'మాతృదేవోభవ' చిత్ర దర్శకుడు కె. అజయ్ కుమార్ చైర్మన్‌గా ఒక కమిటీని ఏర్పాటు చేసి, తెలుగు దర్శకుల సంఘం ద్వారా పది సినిమాలు నిర్మించేందుకు వీలుగా ఏకంగా రూ.30 కోట్ల నిధిని డిపాజిట్ చేశారు.

త్వరలో ఈ చిత్రాలు సెట్స్ మీదకు వెళ్లనున్నాయి. ఇది కేవలం పది సినిమాల నిర్మాణానికి అందించిన ఆర్థిక సహాయం మాత్రమే కాదు. ప్రతిభ ఉన్న దర్శకులకు అవకాశాలు కల్పించడం, కొత్త నటీనటులకు వెండితెరపై చోటు కల్పించడం, చిన్న సినిమాల ద్వారా కొత్త కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం వంటి విస్తృతమైన లక్ష్యంతో చేపట్టిన ప్రయత్నం.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.